9-4Pg1exHMNWJQE.qxd:9-4Pg1exHMNWJQE.qxd 01/01/01 9:31 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు,

fb.com/vaartha Digital


Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 67 పేజీలు: 12 వెల: 6.50

యుఎస్‌లో వేగంగా కారు నడిపినా వీసా రద్దు

తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం సీరియస్

9లో



## ప్రభుత్వ భాగస్వామ్యంతోనే
# లక్ష్యాల సాధన

- పి4 పటిష్టతకోసం రాష్ట్ర స్థాయిలో కమిటీ
- మిత్ర వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన
- సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమం లక్ష్యాలను అధిగమిస్తుందని సిఎం చంద్రబాబు తెలిపారు.పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన జీరో పావర్టీ, పి4 కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందన్నారు. ఇందుకు సంబంధించి స్టేట్ లెవెల్ సొసైటీని ఏర్పాటు చేస్తోందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సిఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారని వివరించారు. సిఇఒ, డైరెక్టర్, వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయని తెలిపారు. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పి4పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పి4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.
పేదరికం నిర్మూలనే కీలకంగా తీసుకుని వచ్చిన జీరోపావర్టీ, పి4 కార్యక్రమాలను మనం ప్రారంభించగా మంచి స్పందన లభించిందన్నారు. సమాజంలో ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా తయారవడం ప్రమాదకరం. సమాజం మనకు ఎంతో ఇచ్చింది. మనం తిరిగి సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలి. అందుకే సమాజంలో అవకాశాలు అంది పుచ్చుకుని ఆర్థికంగా ఎదిగిన వారు అట్టడుగున ఉన్న పేదలను ఆదుకునే బాధ్యత తీసుకోవాలి. చేతనైనంత సాయం చేసి వారిని అన్ని విధాలా పైకి తేవాలి. పి4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం >>2



మంగళవారం న్యూఢిల్లీలో దుబాయ్ యువరాజు షేక్ హమ్దన్ ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

## రక్షణ, వాణిజ్య రంగాల్లో
# పరస్పర సహకారం
### దుబాయ్ యువరాజుతో భేటీలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారత్‌లో మొట్టమొదటిసారి పర్యటనకు వచ్చిన దుబాయ్ యువరాజు రాకతో రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక సహకారం మరింత పటిష్టం అవుతుందని ప్రధానిమోడీ ఆకాంక్షించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అత్యంతశక్తివంతమైన యువరాజు తొలిసారి భారత్‌కు రావడం రెండుదేశాలమధ్య పరస్పర మైత్రీ బంధానికి నిదర్శనమాన్నరు. దుబాయ్ యువరాజు షేక్ హమ్దన్ బిన్ మహ్మద్ అల్‌మక్తూమ్ భారత్‌లో రెండురోజుల పర్యటన నిమిత్తం >>2

# విద్యాశాఖలో సంస్కరణలు వేగవంతం

### మెగా డిఎస్సీపై నారా లోకేష్ సమీక్ష



మంగళవారం అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలను జూన్ నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డిఎస్సీ, ఎస్ఎస్‌సి, ఇంటర్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పన తదితర అంశాలపై అధికారులతో లోకేష్ సమీక్షి ఒచారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పూర్తిస్థాయి సంస్కరణల తర్వాత రాబోయే నాలుగేళ్ల విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని అన్నారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డిఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఎస్ఎస్‌సి, ఇంటర్ ఫలితాల ప్రకటన విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంప్రదాయ ప్రసార మాధ్యమాలతో పాటు ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన మనమిత్ర యాప్‌లో కూడా ఫలితాలు అందుబాటులోఉంచేలా చర్యలుచేపట్టాలన్నారు. ఆగస్టులో వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌ను రాష్ట్రంలో నిర్వహించేందుకు కేంద్రమంత్రి ఇప్పటికే అంగీకారం తెలిపినందున, అందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లెర్నింగ్ అవుట్ కమ్స్, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అటెండెన్స్ వివరాలు, పెండింగ్ ఫైల్స్ తదితర వివరాలతో పూర్తిస్థాయి డ్యాష్ బోర్డును మే నెలకల్లా సిద్ధం చేయాలని ఆదేశించారు.
విద్యార్థులు లీప్ యాప్‌ను అపార్ ఐడితో లాగిన్ అయి వీక్షి ఒచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు అపార్ ఐడి నమోదు 85శాతం పూర్తయిందని, సాంకేతిక సమస్యలను అధిగమించి పూర్తిస్థాయి అపార్ ఐడి పూర్తిచే యాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లలో ఎట్టి పరిస్థితుల్లో డ్రాపవుట్స్ ఉండకూడ దని, అందుకు తగ్గట్లుగా చర్యలు చేపట్టాలని అన్నారు. సర్వశిక్ష నిర్వహణలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా అడ్మిషన్లు చేపడతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత సెలవుల్లో కెజిబివిల్లో టీచర్ల బదిలీలు పూర్తిచేసేందుకు మంత్రి అంగీకారం తెలిపారు. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ, ట్రైనింగ్ అకాడమీ, ఆర్కైవ్స్ మ్యూజియం నిర్మాణాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యార్థుల మేధ స్సుకు పదును పెట్టే అధునాతన సాంకేతికతతో కూడిన క్లిక్కర్స్‌ను తొలుత 9వతరగతి విద్యా ర్థులకు అందుబాటులోకి తేవాలని, పనితీరును బట్టి రాబోయే రోజుల్లో 6నుంచి 10తరగతులకు అమలు చేయాలని సూచించారు. జిఓ నెం.117కు ప్రత్యామ్నాయ జిఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలని అన్నారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాలలు తెరిచే రోజుకే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 48శాతం పుస్తకాల ముద్రణ పూర్తయినట్లు అధి కారులు తెలిపారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యు కేషన్‌కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. టీచర్ల బదిలీలు, పదో న్నతులకు సంబంధించి ఎటువంటి పైరవీలకు తావులేకుండా నిబంధనలకు లోబడి పూర్తి పారద ర్శక చర్యలు చేపట్టాలనిఅన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్త, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాస రావు, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి దీవెన్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## రూ.80 వేల కోట్లతో
# రిఫైనరీ
### కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్

**విజయవాడ, ఏప్రిల్8, ప్రభాతవార్తప్రతినిధి:** పెట్రోలియం రంగంలో అనేక రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తున్నాయనీ కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. ఆ అవకాశాలను వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు. ఎపిలో రూ.80 వేల కోట్లతో రిఫైనరీ రాబోతోందని తెలిపారు. ఒడిశా పారాదీప్ వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రిఫైనరీ ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా ఒడిశా ప్రభుత్వం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో హర్దీప్ సింగ్ పురి పాల్గొన్నారు. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ మాట్లాడుతూ ఎపిలో భారీ ఆయిల్ రిఫైనరీ అంశాన్ని ప్రస్తావించారు.గతంలో 27 దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకునే వాళ్లం. ఇప్పుడు 40 దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేసి ఎక్కువ నిల్వ చేస్తాం. ప్రస్తుతం ఒక్కో బ్యారల్ ముడి చమురు 60 డాలర్ల వరకుఉంది అని కేంద్రమంత్రి తెలిపారు.

# జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు
### చైర్మన్‌గా సిఎం, వైస్ చైర్మన్‌గా నీటిపారుదల మంత్రి

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** జలహరతి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఎపి ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ పేరిట కీలక ఉత్తర్వులు జారీ చేసింది.పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఈకార్పోరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కార్పోరేషన్ చైర్మన్ సిఎం చంద్రబాబు నాయుడు, వైస్ చైర్మన్‌గా నిమ్మల రామానాయుడు నియమిస్తున్నట్లు ఉత్తర్వులు స్పష్టం చేసాయి.సంస్థ సిఇఒ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,సభ్యులుగా ఇతర అధికారులను నియమించింది.పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాలను తరలించేలా పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 80 లక్షల మందికి తాగునీరు అందించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని వెల్లడించారు. 9.14లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించొచ్చని, కొత్తగా మరో >>2

# వల్లభనేని వంశీకి మరో ఎదురుదెబ్బ
### కిడ్నాప్ కేసులో రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఆయనకు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది. వంశీ కస్టడీ ఇవాళ్టితో ముగియడంతో పోలీసులు విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టిడిపి కార్యాలయంపై దాడి కేసుల్లో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మరోవైపు ఈకేసులో అరెస్టయిన మరో నలుగురు నిందితులకు కూడా కోర్టు రిమాండ్ గడువును పెంచింది. మరోవైపు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో నిందితుడు రంగాపై పటమట పోలీసులు పిటి వారెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కోర్టు పిటి వారెంట్ పిటిషన్‌ను అనుమతించింది.

# బాధ్యతా రాహిత్యం సహించబోను



### అధికారులకు మంత్రి సవిత హెచ్చరిక

**పులివెందుల,ఏప్రిల్ 8, ప్రభాత వార్త:** ప్రభుత్వ అధికారులే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిసి సంక్షేమశాఖ మరియు జౌళి మంత్రి మరియు వైయస్సార్ కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితమ్మ అన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శాఖ అధికారి బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని లేకపోతే సెలవు మీద వెళ్లచ్చు అని బాధ్యతారహితంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం శాఖాపరంగా ప్రస్తుతం అమలు అవుతున్న ప్రభుత్వ పథకాల గురించి ఏ మేరకు ప్రజలకు అందాయి ప్రభుత్వంనుంచి ఇంకా ఏమన్నా అందించాల్సిన అవసరాలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు.
వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖలలో రైతులకు అందుతున్న పథకాలను తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్‌డిఏ, సాంఘిక సంక్షేమ శాఖ, రోడ్డు భవనాల శాఖ, విద్యాశాఖ తదితర శాఖల నందు అమలవుతున్న పథకాల గురించి కావలసిన నిధులు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లతో వాటిపై అవగాహన కల్పించాలని కోరారు. సూర్యఘర్ పథకం గురించి కలిగే లాభాలను ప్రజలకి అన్ని శాఖల అధికారులు తీసుకెళ్లాలని సూచించారు. గుంతలనింపు >>2

## చంద్రబాబుకు వాచ్‌మెన్లుగా
# పనిచేస్తున్న పోలీసులు
### రాష్ట్రం అంతటా బీహార్ పరిస్థితులే: మాజీ సిఎం జగన్



మంగళవారం విలేకరులతో మాట్లాడుతున్న జగన్

**అనంతపురం, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త బ్యూరో) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏకపక్షంగా వ్యవహరించడం పై వైఎస్సార్సీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరోసారి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ ప్రభుత్వంలో కూటమి నాయకులు చెప్పినట్టుగా పోలీసులు నడుచుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తమ తల మీద టోపీలో ఉన్న మూడు సింహాలకు సెల్యూట్ చేయాల్సిన పోలీసులు... చంద్రబాబుకు వాచ్మెన్‌గా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరందరికీ ఇదే నా హెచ్చరిక అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎవరైతే టిడిపికి అనుకూలంగా వ్యవహరిస్తూ వైఎస్సార్సీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారో వారందరూ ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని... కచ్చితంగా వారి యూనిఫామ్ తీయించి ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. చట్టపరంగా వారిని దోషులుగా నిలబెడతామని జగన్ అన్నారు. సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో వైఎస్సార్సీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని వైఎస్సార్సీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి ప్రత్యేక హెలికాప్టర్లో చేరుకొని అక్కడినుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాపిరెడ్డి పల్లెకు >>2

## పగలు ఠారెత్తిస్తున్న ఎండలు.. రాత్రులు
# ఈదురుగాలులతో వానలు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఒక పక్క ఎండలు మండుతున్నారు.మరో వైపు సాయంత్రం అవుతుంటే ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తున్నాయి. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనం ప్రభావంతో ఏపీలో వచ్చే 3 రోజులు వానలు పడనున్నాయి. అలాగే వచ్చే నాలుగు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరో వైపు రాష్ట్రంలో మరో నాలుగు రోజులు కొన్నిచోట్ల వర్షాలు, కొన్నిచోట్ల ఎండలతో విభిన్నమైన వాతావరణంఉంటుంది.. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.
రాష్ట్రంలో గత కొన్ని రోజుల నుంచి భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పగలు ఎండలు దంచికొడుతున్నాయి.. సాయంత్రం వేళ ఈదురుగాలులతో వడగండ్ల వర్షం కురుస్తోంది.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది.. బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు వాతావరణ >>2

# యేడాదిలోగా భోగాపురం విమానాశ్రయం
### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి రామ్మోహన్ నాయుడు

**భోగాపురం (విజయనగరం జిల్లా) , ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** భోగాపురంలో నిర్మితమవుతున్న అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం 2026 జూన్ నాటికి పూర్తి అవుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు వెల్లడించారు. విమానాశ్రయ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. కాంట్రాక్టు ప్రతినిధులతోనూ, ఇంజినీరింగ్ అధికారులతోనూ పనులపై మాట్లాడి సమీక్ష చేశారు. అలాగే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 26శాతంగా ఉన్న విమానాశ్రయం నిర్మాణం పనులు నేడు 71 శాతానికిచేరుకున్నాయని అన్నారు. ఇంత వరకు ఎర్త్ వర్క్ పూర్తి అయిందని వివరించారు. రన్ వే పనులు 97శాతం, టాక్సీవే పనులు 92 శాతం, టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఎటిసి టవర్ 72 శాతం, యాన్సిలర్ బిల్డింగ్ 40 శాతం పనులు పూర్తిఅయినట్లు వివరించారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణంతో దేశం రూపు రేఖలు మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఉన్న అధునాతన ఎయిర్‌పోర్టుల్లో భోగాపురంలో ఒకటని అన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 3.8 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. స్థానికంగానే స్కిల్ డెవలప్ మెంటు సెంటర్ ఏర్పాటుచేస్తామని మంత్రి రామ్మోహన్‌నాయుడు >>2

9-4pg2exHMNWJQE.qxd:9-4pg2exHMNWJQE.qxd 01/01/01 9:34 AM Page 1





పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశ అధ్యక్షుడు జోన్ ఫెడ్రో అక్వైర్ బ్రాన్‌కోను కలిసిన దృశ్యం

# అమలులోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

## నోటిఫికేషన్ జారీచేసిన కేంద్ర న్యాయశాఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** దేశంలో వక్ఫ్‌సవరణ చట్టం నేటినుంచి అమలులోకి వచ్చింది. ఈమేరకు కేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. గత వారంపార్లమెంటు ఉభయ సభలు సవరణ చట్టాన్ని ఆమోదించి రాష్ట్రపతికి పంపింన విషయం తెలిసిందే. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదించగా ఎప్పటినుంచి అమలుకు వస్తుందనేది స్పష్టత రాలేదు. అయితే మంగళవారం నుంచి వక్ఫ్‌చట్టం అమలులోకి వచ్చిందని నోటీఫికేషన్‌లోపేర్కొంది. కేంద్రం పంపిన వక్ఫ్‌చట్టం సవరణ బిల్లును ఏప్రిల్ 8న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని న్యాయమంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఏప్రిల్ 4న రాజ్యసభ బిల్లుకు అనుకూలంగా 128 ఓట్లు, వ్యతిరేకంగా 95 ఓట్లురాగా లోక్‌సభ సుదీర్ఘ చర్చ తర్వాత ఏప్రిల్ 3న బిల్లుకు ఆమోదం తెలిపింది. లోక్‌సభలో 288 మంది ఎంపిలుఅనుకూలంగాను 232 మంది వ్యతిరేకంగాను ఓటువేసారు. అయితే 1995 చట్టంప్రకారం వక్ఫ్ అనేది ముస్లిం చట్టంకింద ఒక వ్యక్తి తన ఆస్తిని మతపరమైన దాతృత్వ ఉద్దేశాలకోసం శాశ్వతంగా అంకితంచేయడం. ఒకటి ప్రకటనద్వారా దీర్ఘకాల వినియోగం ఆధారంగా (వక్ఫ్‌బై యూజర్) వారసత్వం అంతరించినపుడు (వక్ఫ్ అలల్ ఔలాద్) ఏర్పడుతుంది. ఈ చట్టంకింద వక్ఫ్ బోర్డులకు ఆస్తులను నిర్వహించేవాటిని వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉంటుంది. సర్వే కమిషనర్ ఆస్తుల సర్వేచేస్తారు. వివాదాలను వక్ఫ్‌ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయి. వాటినిర్ణయాలు అంతిమంగా పరిగణిస్తారు. చట్టం ప్రకారం వక్ఫ్‌బోర్డు సభ్యులు ముస్లింలు మాత్రమే కావాల్సి ఉంటుంది. ఆస్తులపై బోర్డుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. ఈ విధానంలో పారదర్శకత లేకపోవడం ఆస్తులు దుర్వినియోగం తదితర సమస్యలున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో వక్ఫ్‌బోర్డులు ప్రభుత్వ ఆస్తులనుసైతం వక్ఫ్‌గా ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. కొత్తగా తెచ్చిన చట్టంప్రకారంఎవరైనావక్ఫ్ ఆస్తిగాప్రకటించాలంటే ఆ వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాం ఆచరించి ఉండాలి. ఆస్తి ఆతనికి మాత్రమే సొంతమై ఉండాలి. సవరణ చట్టంలో వక్ఫ్‌బై యూజర్ నిబంధన తొలగించారు. వక్ఫ్ అలల్ ఔలాద్‌లో స్త్రీలతో సహా వారసుల హక్కులు కాపాడబడతాయి. సర్వే బాధ్యత సర్వే కమిషనర్‌నుంచి కలెక్టర్‌కు ఇచ్చారు. వక్ఫ్ ఆస్తుల వివరాలు ఆరునెలల్లో కేంద్రీయ పోర్టల్‌లోనమోదుచేయాల్సి ఉంటుంది. వక్ఫ్‌బోర్డుల్లో ఇద్దరు స్త్రీలతోపాటు ఇద్దరు ముస్లిం కాని సభ్యులను సైతం చేర్చాల్సి ఉంటుంది. ట్రిబ్యునల్‌నిర్ణం మాత్రమే అంతిమం కాదు. 90 రోజుల్లో హైకోర్టులో అప్పీలకు అవకాశం ఉంది. ఇకపై వక్ఫ్‌బోర్డులకు ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించే అధికారాలు ఉండవు.

# కళారంగంలో కందుకూరి పురస్కారాలు

## మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ:ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలుగు నాటక రంగ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కందుకూరి పురస్కారాల ఎంపికకు నాటక, సినీ రచయిత, పరిషత్ నిర్వాహకులు డా.బుర్రా సాయిమాధవ్ అధ్యక్షతన 11 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తూ ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వివరాలు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో 3 కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాలు, ఒక్కో జిల్లాకు 5 చొప్పున మొత్తం 26 జిల్లాల్లో 130 జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలు అందించనున్నామన్నారు. ఈ క్రమంలో ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేసేందుకు కమిటీ పనిచేస్తుందన్నారు. కమిటీలో సభ్యులుగా నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు, రచయిత, దర్శకులు,కళాకారులు డా. పాటిబండ్ల ఆనందరావు,సాంఘిక, నాటక కళాకారులు చిక్కాల బాలాజీ, దర్శకులు, రచయిత, కళాకారులు కెకెఎల్ స్వామి,దర్శకులు, కళాకారులు పి బాలాజీ నాయక్, దర్శకులు, రచయిత, కళాకారులు దాసరి చలపతి రావు(గంగోత్రి సాయి), లలిత కళా సమితి అధ్యక్షురాలు,అడ్వకేట్ జి. పద్మజ, నాటక పరిషత్ నిర్వాహకులు, పరిషత్ సమాఖ్య అధ్యక్షులు బుద్దాల వెంకటరామారావు, మెంబర్ కన్వీనర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, ఐఏఎస్ ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# పరస్పర సహకారం

>> ఢిల్లీకి చేరారు. దుబాయ్ యువరారాజు భారత్‌లో చేస్తున్న మొదటి అధికారిక పర్యటన కావడంతో ఆయన వెంట యుఎఇకి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులు, వ్యాపార వేత్తల బృందం కూడా ఉంది. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, రక్షణ సాంస్కృతిక సహకారంపై ఇరుదేశాధినేతలు చర్చించనున్నారు. బుధవారం షేక్ హమ్దన్ ముంబయికి వెళతారు. ఆయన భారత్ యుఎఇలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతంచేసేందుకు దోహదంచేస్తుందని విదేశాంగశాఖ ప్రకటించింది. వాణిజ్యసంబంధాల విస్తరణ కీలక అజెండాగా ఉంది. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్య 85 బిలియన్ డాలర్లు దాటింది. అలాగే భారత్‌లో మౌలికసదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, స్మార్ట్‌సిటీలు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో యుఎఇనుంచి భారత్ పెట్టుబడులను ఆశిస్తోంది. ఇక దుబాయ్ యువరాజు షేక్ హమ్దన్ యుఎఇ రక్షణమంత్రిగా కూడా వ్యవహరిస్తుండటంతో రెండుదేశాలమధ్య పరస్పర రక్షణ సహకారం బలోపేతంచేయడంపై రాజ్‌నాథ్‌సింగ్‌తో చర్చలుజరుపుతారు. భారతీయ స్టార్టప్‌లు దుబాయిలోని పెట్టుబడిదారులమధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంపై చర్చలుజరపనున్నారు. సాంస్కృతిక సంబంధాలను కూడా రెండుదేశాలమధ్య పెంపొందించుకునేదిశగా చర్చలు జరుగుతున్నాయి. అలాగే రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోకూడా చర్చలుజరిపన యువరాజు రక్షణరంగంలో పరస్పరం కలిసి పనిచేసేందుకు ఒపనపందం జరిగింది.

## హ్యాట్రిక్ ఓటమి రికార్డుతో

# చెన్నై సూపర్‌కింగ్స్



## 18 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ గెలుపు

**ముల్లన్‌పూర్(పంజాబ్), ఏప్రిల్ 8:** ఐపిఎల్ 18వ సీజన్‌లో పంజాబ్‌కింగ్స్ మళ్లీ విజయాలతో దూసుకుపోతోంది. ముల్లన్ పూర్ మైదానంలో ప్రియాన్ష్ ఆర్య 103 పరుగులుచేసి మెరుపు సెంచరీతో భారీ స్కోర్ చేసింది పంజాబ్‌జట్టు. మాజీ ఛాంపియన్ సిఎస్కేను 201కే కట్టడి చేసింది. ఈ మ్యాచ్‌తో సిఎస్కే హ్యాట్రిక్ ఓటమి చెత్తరికార్డు మూటగట్టుకుంది. ఈ సీజన్‌లో 190 ప్లస్ లక్ష్యం ఛేదించని సిఎస్కే మళ్లీ విఫలం అయింది ఓపెనర్ డెవాన్‌కాన్వే 69పరుగులతో రిటైర్ట్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ శివందూబే 42 పరుగులుచేసాడు.చివరిలో ఎంఎస్‌ధోనీ 22 పరుగులుచేసినా ఓటమినుంచి తప్పించలేకపోయాడు. బౌలింగ్‌లో భారీగా పరుగులిచ్చిన చెన్నై బ్యాటింగ్‌లో రాణించలేక మూడో ఓటమి మూటగట్టుకుంది. రాజస్థాన్ చేతిలో ఓటమినుంచి తేరుకున్న పంజాబ్‌ప్రత్యర్థికి భారీ లక్ష్యం నిర్దేశించి మ్యాచ్‌ను సొంతంచేసుకుంది. ప్రియాన్ష్ ఆర్య విధ్వంసక శతకం, శశాంక్‌సింగ్ 54 నాటౌట్‌లతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు 220 పరుగుల టార్గెట్ ఇచ్చింది. ఛేదనలో ఓపెనర్ రచీన్ రవీంద్ర36 పరుగులు చేసాడు. గ్లెన్ మాక్‌నసవెల్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఒకే ఒక్కపరుగుతో ఫెర్గుసన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. 62 పరుగులవద్ద రెండో వికెట్ పడటంతో ఇంపాక్ట్ ప్లేయర్ శివందూబే 42 పరుగులుచేసినాఓఎనర్ డేవాన్ కాన్వే 69 పరుగులుచేసిరిటైర్ట్ హర్ట్‌గా వెనుదిరిగినా మూడో వికెట్‌కు 90 పరుగులు కీలకభాగస్వామ్యం తెచ్చారు. దూబేను బౌల్డ్‌చేసిన ఫెర్గుసన్‌చెన్నైకి షాకిచ్చాడు. ఎంఎస్‌ధోనీ 22, 19వ ఓవర్‌లో బౌండరీ, సిక్స్ ఒకట్టడంతోసిఎస్కే స్కోరు 190 దాటింది. యశ్‌ఠాకూర్‌వేసిన 20వ ఓవర్ తొలిబంతికే ధోనీ ఔట్ అయ్యాడు. చివరి ఓవర్‌లోతొమ్మిది పరుగులు మాత్రమేరావడంతోచెన్నై జట్టు విజయానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది.

## నేడు అమరావతిలో సిఎం చంద్రబాబు

# ఇంటికి శంకుస్థాపన

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో తన సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8.51 గంటలకు సిఎం కుటుంబ సభ్యులు భూమి పూజ చేస్తారు. వెలగపూడి సచివాలయం వెనుక ఇ9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టువస్త్రాలు అందించనున్నారు. రాజధానిలో సొంతింటి నిర్మాణం కోసం చంద్రబాబు కుటుంబం రైతుల నుంచి ఐదెకరాల భూమి కొనుగోలు చేసింది.

### వారం - వర్జ్యం

తేది : 09-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల ద్వాదశి రా.10.57
మఖ ఉ.9.58
వర్జ్యం సా.6.47 - రా.8.33
దు.ఉ.11.45- మ.12.35
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తులాభం.

**వృషభం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహనసౌఖ్యం.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**కన్య :** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**ధనుస్సు:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం.

**మకరం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట కలిగిస్తుంది. జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు తీరుతాయి.

**కుంభం:** ధనవ్యయం. విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వివాదాలకు, తగాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భాగస్వామ్యంతోనే లక్ష్యాల సాధన

>> మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశాం. ఒకప్పుడు నేనిచ్చిన జన్మభూమి పిలుపుకు స్పందించి ప్రపంచంలోని తెలుగువారు కదిలివచ్చారు. సొంతూర్లలో రోడ్లు వేశారు. స్మశానాలు కట్టించారు. ఆ స్ఫూర్తి కొనసాగించాలని మార్గదర్శిలను కోరుతున్నాను. దాతలు ముందుకొచ్చి బంగారు కుటుంబాలను తయారుచేస్తే వారు ఆర్థికంగా ఎదిగి మార్గదర్శిలుగా తయారవుతారు.

**5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం**

ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్లు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పి4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పి4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పి4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఏడాది ఉగాది నాటికల్లా పి4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని చంద్రబాబు వివరించారు. బంగారు కుటుంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని చెప్పారు. తెలివితేటలతో పని చేస్తే కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. సమాజంలో గుర్తింపు, గౌరవం కావాలని ప్రతిఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. సమాజానికి మనం ఉపయోగపడితే గుర్తింపు, గౌరవం దానంతట అదే వస్తుందని అన్నారు. పేదరికంలో ఉన్నవారు బంగారు కుటుంబంలో చేరవచ్చని వారిని మార్గదర్శులు ఆదుకుంటారని పేర్కొన్నారు. బాగా పనిచేసిన మార్గదర్శులను గుర్తించి సన్మానిస్తానని తెలియజేశారు. సమాజానికి ఎంతో కొంత ఇవ్వాల్సిన బాధ్యత సంపన్నులదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

పి4 కార్యక్రమం ఒక చరిత్ర. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది జరగలేదు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి వాటిని తగ్గించాలి. అందరూ పేదరికంలోనే పుట్టాం అవకాశాలను అందుకోవడమే ముఖ్యం. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపురాదు, మంచిపని చేస్తేనే వస్తుంది. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు అని చంద్రబాబు తెలిపారు. ఈ నెల 15 నుంచి ఇంటింటికీ మన మిత్రవాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమంఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. సచివాలయ సిబ్బందిప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నంబరు మన మిత్రపేరిట సేవ్ చేయనున్న సచివాలయ సిబ్బంది తెలిపారు. ఫోనులో మనమిత్ర పేరిట 9552300009 నంబరును సేవ్ చేసుకోవాలన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మన మిత్రపేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవరెన్స్ నంబరు 9552300009 రాష్ట్రంలోని పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లలో మనమిత్ర పేరుతో తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విజప్తి చేసింది.సిఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా ఐటీ మరియు ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుంచి వాట్సాప్ గవర్నెన్స్ అనే వినూత్న సౌలభ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. మన మిత్ర పేరుతో మెటా వారి సహకారంతో తీసుకొచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పటికే ప్రజామన్ననలు చూరగొంటోంది. దీన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి ఇంటింటికీ మన మిత్ర పేరిట స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లల్లోని సచివాలయ సిబ్బంది తమ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లీ ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరి మొబైల్ ఫోనులో మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్ చేయిస్తారు. అలాగే ఈ వాట్సాప్ గవర్నెన్స్‌ను ఎలా ఉపయోగించాలి, దాని ద్వారా ప్రభుత్వ సేవలు ఎలా పొందాలి అనే దానిపైన ఆ కుటుంబంలో ఉన్నవారందరికీ అవగాహన కల్పిస్తారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250 రకాల సేవలను అందిస్తోంది. జూన్ 12వ తేదీకల్లా 500లకుపైగా సేవలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. తరువాత దశల్లో మొత్తం 1000కి పైగా సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వం నుంచి పొందవలసిన సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా జనన, మరణ ధృవీకరణ పత్రాల మొదలు, ప్రభుత్వం జారీ చేసే అన్ని రకాల ధృవీకరణ పత్రాలను తమ వాట్సాప్ ద్వారా ఇట్టే డౌన్‌లోడు చేసుకునే సదుపాయం కల్పిస్తోంది. తమ ఆధార్ అనుసంధాన మొబైల్ నంబరు సాయంతో ఈ సేవలు క్షణాల్లో పొందవచ్చు. ఈ దిశగా ప్రభుత్వం లోని అన్ని శాఖలను ప్రభుత్వ యంత్రాగాన్ని సమాయాత్తం చేస్తున్నారు. కేవలం ఇవే కాకుండా బస్ టికెట్లు రిజర్వు చేసుకోవడం, విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్ను, నీటి పన్ను లాంటి చెల్లింపులు కూడా సులభంగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చేసే సదుపాయం ఇందులో కల్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ఆలయ సేవలతో పాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల సేవలన్నీ కూడా ఇందులో పొందే సుదపాయం కల్పించారు.



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి ముద్ర యోజన లబ్దిదారులతో ముఖాముఖీ నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# గత ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పుతో జగన్ మానసిక పరిస్థితి దెబ్బతింది: మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పుతో జగన్ మానసిక పరిస్థితి దెబ్బతిందని, ఇంగ్లాండ్‌వెళ్లి అక్కడి మందులువాడినా నయం కాలేదని మంత్రి సవిత అన్నారు. మంగళవారం ఆ మేరకు ఆమె తన వ్యక్తిగత కార్యాలయంనుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆరోపించారు. పోలీసుల గుడ్డలు ఊడదీస్తానంటూ మాట్లాడడం ఆయన ఆహంకారానికి నిదర్శనమన్నారు. పాలించమని ప్రజలు అధికారమిస్తే...అయిదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్‌లో పబ్జీలు గేమ్‌లు ఆడుకుంటూ కాలం వెళ్లదీశాడన్నారు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్‌ను 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. అనంతపురంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే, దానికి జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టబద్ధంగా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం రాష్ట్రంలో పాలన సాగుతోందన్నారు. చట్టబద్ధమైన ప్రభుత్వంపైనా, పోలీసులపైనా ఇష్టారాజ్యంగా, అహంకారపూరితంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి సవిత హెచ్చరించారు. జగన్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా తన ఇంటి నుంచే నిరూపించుకోవాలని మంత్రి సవిత సూచించారు. ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు లాగిన దౌర్భాగ్యుడు జగన్ అని మండిపడ్డారు.

# జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు

>> 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు సాకులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే 20 టీఎంసీల మేర నీటిని పరిశ్రమలకు ఇవ్వొచ్చని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టుకు రూ.80,112 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిపారు. గోదావరి బేసిన్‌లో వృథాగా పోతున్న వరదనీటిని సద్వినియోగం చేసుకునేలా ఈ లింకు ప్రాజెక్టు నిర్మించనున్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకూ నీటిని తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సాయిప్రసాద్ తెలిపారు. దీని ద్వారా దాదాపు 150 టీఎంసీల వరకూ నీటిని తరలించేందుకు ఆస్కారం ఉందని, నీటి లోటు ఉన్న జిల్లాలకు ఈ వరద జలాలను తరలించవచ్చని ఆయన చెప్పారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండే రాయలసీమ జిల్లాలకు నీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పోలవరం బనకచర్ల రెగ్యులేటర్‌కు కాలువలు, ఎత్తిపోతల పథకాలు, భూగర్భ పైప్ లైన్లు, సొరంగాల ద్వారా నల్లమల నుంచి నీటిని తరలించాల్సి ఉంటుందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. దీని కోసం ఓ ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా దీన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. ఎస్పీవీగా బహిరంగ మార్కెట్ల నుంచి నిధులు సేకరించేందుకు అవకాశం ఉందని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు.

# భోగాపురం విమానాశ్రయం

>> వివరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయం, కళలు తెలియజేసేలా విమానాశ్రయం లోపల ఇంటీరియల్ డిజేన్ ఉంటుందని అన్నారు. బీచ్ క్యారిడార్‌పై కొత్త డిపిఆర్‌ని తయారు చేసు_న్నట్లు వెల్లడించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన వివరించారు. అ ప్రోచ్ రహదారి సమస్యను సిఎం చంద్రబాబునాయుడుతో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎయిర్‌పోర్టు భూనిర్వాసితుల సమస్యలను ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్,ఆర్‌డిఓ దాట్ల కీర్తి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాత్రులు ఈదురుగాలులతో వానలు

>>శాఖ అధికారులు తెలిపారు ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.. తమిళనాడు, దాని పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది.. నిన్నటి తూర్పు గాలుల ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి నైరుతి మధ్యప్రదేశ్ వరకు మరాఠ్వాడ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి ఈరోజు తక్కువగా గుర్తించబడినది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ఉత్తర ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశాపై సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి, ఈరోజు తక్కువగా గుర్తించబడినది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు గమనిస్తే ఎండలు అధికంగానే ఉంటాయి. రాయలసీమతోపాటు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగాల ఐదు రోజుల్లో క్రమంగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రము సంచాలకులు ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ చెప్పినట్లుగానే ఆయా జిల్లాలో గరిష్టంగా 40 నుంచి 41,2 సగటు ఉష్ణోగ్రతలున్నాయి.

# పనిచేస్తున్న పోలీసులు

>> రోడ్డు మార్గాన చేరుకొని ఎంపిపి ఎన్నికల సమయంలో హత్యకు గురైన వైఎస్సార్సీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి అక్కడే మీడియా పాయింట్లో విలేకరులతో మాట్లాడారు. తర్వాత మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె వద్ద నుంచి రోడ్డు మార్గాన ఎన్ఎస్ గేటుకు చేరుకొని జాతీయ రహదారి మీదుగా బెంగళూరుకు వెళ్లారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో వైఎస్ జగన్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో బీహార్ లో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని.. చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టిన ఎంపిపి ఎన్నికల్లో వైఎస్సార్సీ గెలిచిందని.. 50 చోట్ల ఎన్నికలు జరిగిన 39 చోట్ల వైఎస్సార్సీ గెలిచిందని.. 7చోట్ల టిడిపి వారే వాయిదా వేయించారన్నారు. రామగిరిలో 8మంది మా ఎంపిటిసిలు ఉన్నా.. ఇక్కడ టిడిపి ఎమ్మెల్యే, ఆమె తనయుడు, రామగిరి ఎస్ఐ దౌర్జన్యాలు చేశారన్నారు. పెనుకొండలో మా ఎంపీటీసీలను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేస్తే.. దాన్ని అడ్డుకున్నందుకు ప్రకాష్ రెడ్డి, ఉషాశ్రీపై కేసులు పెట్టారన్నారు. ఎన్నికలో గెలవకపోవడంతో భయం క్రియేట్ చేయాలని చూశారని అందులో భాగంగానే లింగమయ్యను బేస్ బాల్ కట్టెతో కొట్టి చంపారన్నారు. ఈ ఘటనలో 20మంది మీద అటాక్ చేస్తే.. ఇద్దరు మీద కేసు పెట్టారన్నారు. గ్రామంలో రెచ్చగొట్టిన ఎమ్మెల్యే కొడుకు, ఎమ్మెల్యే, ఆమె బంధువులపై ఎందుకు కేసులు పెట్టలేదన్నారు. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర వేయించారని.. టిడిపి వారినే సాక్షులుగా ఇందులో చేర్చారంటే ఇంతకంటే దారుణం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు..

# బాధ్యతా రాహిత్యం సహించబోను

>> పథకంలో మంచి పురోగతి సాధించడం పట్ల సంబంధిత అధికారులను ప్రశంసించారు. మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజలు ట్రాన్స్‌ఫార్మర్లు కండక్టర్ల కావాలని కోరుకుంటున్నారని పులివెందుల నియోజక వర్గాన్ని ప్రత్యేక స్థానంగా గుర్తించి అవసరం మేరకు వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేసేలా కృషి చేయాలని ఇన్ చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. మరొక నెలలో మళ్లీ సమీక్ష సమావేశం జరుగుతుందని ఆ సమావేశానికి అల్లా అన్ని శాఖల అధికారులు వారివారి శాఖల్లో పురోగతిని కచ్చితంగా సాధించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకొని బడునని ఆమె అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, తుంగభద్ర నీటి సంఘచైర్మన్ జోగిరెడ్డి, ఆర్డిఓ,వివిధ శాఖల అధికారులు, తహసిల్దారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

09-04Pg3exHMNWJQERT.qxd:09-04Pg3exHMNWJQERT.qxd 01/01/01 9:37 AM Page 1





# పవన్ చిన్నకుమారుడికి ప్రమాదం

**సింగపూర్‌కు వెళ్లిన డిప్యూటీ సిఎం కుటుంబం - సింగపూర్ బయలుదేరి వెళ్ళిన,డిప్యూటీ సీఎం...ఆయన అన్న మాజీ కేంద్రమంత్రి చిరంజీవి ఇతర కుటుంబసభ్యులు - మార్క్ శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించిన సిఎం చంద్రబాబు, మార్క్‌కు ఎటువంటి ఇబ్బంది లేదని తెలిపిన చిరంజీవి - గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ పరామర్శ**

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లో తాను చదువుకుంటున్న పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డాడు. అగ్నిప్రమాదంలో అతడి చేతులు కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటచేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసుకున్నారు.. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్‌కు బయలుదేరి వెళ్ళారుఆయన అన్న మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి మార్క్ తన స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డారని,కాళ్ళు,చేతుల కాలినట్లు వివరించారు. శ్వాస తీసుకోవడంలో మార్క్‌కు ఇబ్బందిపడుతున్నాడని వివరించారు.ఎవ్వరు ఆందోళన చెందవద్దని,అతను కొలుకుంటాడని సామాజిక మాధ్యమం వేదికగా ప్రకటించారు.చిరంజీవి తన భార్య సురేఖతో సింగపూర్ వెళ్ళారు.చిరంజీవి సతీమణి పవనోవిచ్ సింగపూర్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తూ అక్కడే ఉంటున్నారు.దాంతో పవన్ కుమారుడు మార్క్ శంకర్‌కు అక్కడే చదువుకుంటున్నారు.పవన్ కల్యాణ్ కుమారునికి అగ్ని ప్రమాదంలో గాయాల కావడం పట్ల సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేసారు.మార్క్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పవన్‌ను ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్ ఫోన్ ద్వారా పరామర్శించారు.శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేదు,, కంగారు పడకండి, నాకుమారుడు కొలుకొంటున్నాడు సింగపూర్‌లో తన కుమారుడు కొలుకొంటున్నాడనిపవన్ కల్యాణ్ వెల్లడించారు.ఆయన జెఎస్పీ కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనలోను,"ఎక్స్" వేదికలోను ఈ విషయం స్పష్టం చేసారు.అరకు పర్యటనలో ఉన్నప్పుడు నాకు ఫోన్ వచ్చింది పవన్ నా కుమారుడు చదువుతున్న స్కూల్‌లో ప్రమాదం జరిగింది ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేదుపవన్ తెలిపారు. మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లినట్టు తెలిసింది.పవన్ ఘటనపై ప్రధాని మోదీ ఫోన్ చేసి ఆరా తీశారు సింగపూర్ హైకమిషనర్ కూడా సమాచారం అందించారు చంద్రబాబు సహా స్పందించిన వారందరికీ కృతజ్ఞతలు అకీరా పుట్టినరోజున ప్రమాదం జరగడం దురదృష్టకరం పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు రావడంతో.. వైద్యులు చికిత్స అందిస్తున్నారని పవన్‌కల్యాణ్ తెలిపారు.మార్క్ శంకర్ క్రమంగా కోలుకొంటున్నాడు. ప్రమాద విషయం తెలుసుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోన్ చేసి మార్క్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి ధైర్యం చెప్పారు. సింగపూర్ లో అవసరమైన సహకారం అందించవలసిందిగా అక్కడి హై కమిషనర్ కు దిశానిర్దేశం చేశారు. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి మాట్లాడారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి నా ధన్యవాదాలు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఫోన్ చేసి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామి గారు, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి శ్రీ బండి సంజయ్ ఆంధ్ర ప్రదేశ్ ఉప సభాపతి రఘు రామకృష్ణంరాజు రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్ కె.ఆచ్చెన్నాయుడు గారు, నాదెండ్ల మనోహర్ , దుర్గేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సహచర సినీ నటులు, సినిమా రంగ ప్రముఖులు సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ మాధ్యమాల ద్వారా మార్క్ శంకర్ కోలుకోవాలని ఆకాంక్షించారు.

నాయకులు, కార్యకర్తలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి మార్క్ శంకర్ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్తించారు. ఇంతమంది మంచి మనసుతో ఆకాంక్షించి, ఆశీస్సులు అందించడంతో మార్క్ శంకర్ క్రమంగా కోలుకొంటున్నాడు. ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

**మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలి -చంద్రబాబు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కుమారుడి ప్రమాద సమాచారం అందుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్విట్టర్ ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా సీఎం తన ట్వీట్లో "సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను." అని రాసుకొచ్చారు. కాగా సింగపూర్లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడినట్లు తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనయ్యానని కేటీఆర్ ట్వీట్ చేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలి మాజీ సీఎం జగన్

పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలి మాజీ సీఎం జగన్ఎక్స్ వేధికగా కోరుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిసింగపూర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారని తెలిసి నేను షాక్ అయ్యాను. ఈ క్లిష్ట సమయంలో నా ఆలోచనలు వారి కుటుంబంతో ఉన్నాయి. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నానన్నారు.ఇక వైకాంగ్రెస్‌పార్టీ నేతలు ఆర్కె రోజా,డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ఆరే శ్యామల,పేర్ని నాని,కురసాల కన్నబాబు మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు,.

**మార్క్ శంకర్ త్వరగా కొలుకోవాలి - తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి**

సింగపూర్‌లో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్‌శంకర్ గాయపడిన ఘటన దిగ్భ్రాంతికి లోను చేసిందని

తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.అతను త్వరగా కొలుకోవాలని,పవన్ ధైర్యంగా ఉండాలని "ఎక్స్" వేదికగా రేవంత్ పేర్కొన్నారు.తెలంగాణా శాసనసభలో విపక్షనేత కె,.తారకరామారావు మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు.

# తిరుమల సమాచారం

## రేపటి నుండి మలయప్ప ఉత్సవర్లకు వసంతోత్సవాలు -11న రథోత్సవం



**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని వసంతమండపంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేసవితాపం నుండి ఉపశమనం కోసం శాస్త్రోక్తంగా మూడురోజులు వసంతోత్సవాలు జరగనున్నాయి. ఈ వసంతోత్సవాలకు ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతమండపాన్ని సహజప్రకృతిసిద్ధంగా పలు రకాల వివిధ జాతి పండ్లు, పుష్పాలు, వన్యప్రాణుల చిహ్నాలు, వట్టివేర్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.వసంతోత్సవాల్లో తొలిరోజు మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివార్లకు విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. రెండవరోజు 11వతేదీ శుక్రవారం రథోత్సవం, 12వతేదీ చివరగా శనివారం మలయప్పస్వామికి, కోదండరామస్వామికి, శ్రీకృష్ణస్వామి ఉత్సవర్లకు విశేష స్నపన తిరుమంజనం వేదోక్తంగా నిర్వహించి అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతారు. ఈ వసంతోత్సవాలతో పలు ఆర్జిత సేవలు రద్దయ్యాయి.. ఇప్పటికే ఆన్‌లైన్‌లో విడుదల చేసిన ఆర్జితసేవ టిక్కెట్లు అందుకున్న గృహస్థభక్తులు ఆయా రోజుల్లో సేవలో పాల్గొంటారు.

## శ్రీవారి ఆశీస్సులు కలగాలి : సింఘానియా



**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం రేమాండ్స్ అధినేత గౌతమ్‌సింఘానియా, హోంగార్డ్సు ఫైర్‌సర్వీస్ డిజి వివేక్ శ్రీవాస్తవ, క్రికెటర్ రవిశాస్త్రి, భారతీయ మాస్టర్ హ్యాండ్లూమ్స్ డిజైనర్ గజం అంజయ్య లు వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సకల సదుపాయాలతో త్వరలో పిఎసి - 5 అందుబాటులోకి

**- పనులను పరిశీలించిన అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిది:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపైన నేపథ్యంలో సామాన్యభక్తులకోసం అదనంగా వసతి కల్పించేందుకు నిర్మాణంలో ఉన్న పిఎసి 5 పనులు త్వరగా పూర్తికావాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. పిఎసి 5లో కల్యాణకట్ట,డైనింగ్ హాల్, లాకర్ల ఏర్పాటు, మరుగుదొడ్లు తదితర వాటిని పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. యాత్రికుల వసతి సముదాయం -5ని అధూనాతనంగా సౌకర్యాలు ఉండాలన్నారు. ఈ పనులను ఆయన మంగళవారం సాయంత్రం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాధ్, రాజేంద్ర, వెంకటయ్య, ఇఇలు వేణుగోపాల్, సుధాకర్, డిఇ చంద్రశేఖర్,విఎస్ఒ సురేంద్రతో కలసి తనిఖీ చేశారు.

## సినిమాల్లో మంచి అవకాశం వస్తే ఆలోచన చేస్తా

**-15వ వివాహవార్షికోత్సవాన శ్రీవారి దర్శనం ఆనందం - సినీనటి రంభ**

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంతో చాలా సంతోషంగా ఉన్నానని, మళ్ళీసినిమాలలోనటించే ఆలోచన లేదని,మంచి అవకాశం వస్తే ఆలోచన చేస్తానని సినీనటి రంభ తెలిపారు. 15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం భర్త ఇందిరన్ పద్మనాధన్‌తో కలసి వచ్చానని, స్వామివారి దర్శనం చాలా బోగా జరిగిందన్నారు. దేవుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. కుటుంబంతో కలసి మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల రంభను చూడటానికి అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు.

# ఫిర్యాదుల పరిష్కారాల్లో వేగం పెంచాలి: సిఎం చంద్రబాబు

**- రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల్లోనే అత్యధిక ఫిర్యాదులు**

**విజయవాడ,, ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో మరింత వేగంగా స్పందించాలని, ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుకు గ్రీవెన్స్ స్థితిని తెలిపేలా సమాచారం అందించాలని... ఇందుకు ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పరిష్కరించగలిగే వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని చెప్పారు. అలాగే పరిష్కరించలేని వినతుల విషయంలో ఫిర్యాదుదారుకు... ఎందుకు పరిష్కరించలేక పోతున్నామనే విషయాన్ని సవివరంగా తెలియజేయాలని సూచించారు. గ్రీవెన్స్‌ల పరిష్కారంపై సోమవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమీక్షించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ నెంబర్, ఆధార్‌తో అనుసం ధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే గ్రీవెన్స్ నమోదు చేయాలని, దీని ద్వారా నకిలీ ఫిర్యాదులు అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే, ప్రభుత్వ యంత్రాంగాన్ని పక్కదారి పట్టించేలా, వ్యవస్థను దుర్వినియోగం చేసేలా ఒకే విషయంపై అదే పనిగా ఎవరైనా ఫిర్యాదు చేస్తూ ఉంటే... అటువంటి వారి వివరాలు సేకరించి, ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించా లన్నారు. వినతులు పరిష్కరించిన తర్వాత ఎవరైతే గ్రీవెన్స్ దరఖాస్తు చేశారో వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని చెప్పారు. తనకు నేరుగా వచ్చే గ్రీవెన్స్‌లను ఆయా జిల్లాల కలెక్టర్లు స్వయంగా ఫిర్యాదుదారుతో సంప్రదించి ఫాలోఅప్ చేయడం ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు. 3 శాఖల్లోనే 90 శాతం ఫిర్యాదులు : రెవెన్యూ, పోలీస్, మున్సిపల్... కేవలం ఈ 3 శాఖల నుంచే అత్యధికంగా ఫిర్యాదులు, వినతులు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వం రీ సర్వేలో నిబంధనలు ఉల్లంఘించడంతో భూసంబంధిత ఫిర్యాదులు పెరిగాయి. ఫిర్యాదుల్లో ముఖ్యంగా రెవెన్యూ రికార్డుల్లో భూ యజమాని పేరు మారిపోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాల్లో పేర్లు సవరణ, రీసర్వేలో విస్తీర్ణంలో తేడాలు వంటివి ఎక్కువగా ఉన్నాయి. అలాగే, పోలీస్ శాఖకు సంబంధించి ఆస్తి తగాదాలు, సైబర్ క్రైమ్, వైవాహిక సమస్యలు, భూసంబంధిత తగాదాలు, ఆర్థిక నేరాలతో ముడిపడిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయి. మున్సిపల్ శాఖలో కూడా ఫిర్యాదులు ఎక్కువగానే ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ, నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడం, అనధికార నిర్మాణాలు, ఆస్తి పన్నులు వంటి వాటిపై ఫిర్యాదులు వస్తున్నాయి.

# ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ఎయూకి పూర్వవైభవం తీసుకురావాలి :మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి,ఏప్రిల్8,ప్రభాతవార్త :** ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ సుదీర్ఘంగా సమీక్షి ంచారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026, ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్ ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఏపీఎస్‌సీహెచ్‌ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు యధాతధం

**విజయవాడ.ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవల(ఆరోగ్యశ్రీ)నుయధావిధిగా కొనసాగిస్తున్నారు.ప్రభుత్వంతో ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి.వారికి వెంటనే రూ.500కోట్లు బకాయిలు విడుదల చేస్తున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా చర్చల సందర్భంగా వాగ్దానం చేసారు.దీంతో వైద్యసేలు కొనసాగించాలని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ నిర్ణయించింది.ఇదే విషయం అసోషియేషన్

మంగళవారం వెల్లడించింది.రాష్ట్రంలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవలను సోమవారం నుంచి నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.విజయ్‌కుమార్ వెల్లడించింది.రాష్ట్ర ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని,

దీనివల్ల తాము దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. బకాయిల విడుదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌కు అనేకసార్లు విన్నవించామని, లిఖితపూర్వకంగానూ కోరామని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే కానీ మందులు, సర్జికల్ ఐటమ్స్ సరఫరా చేయలేమని ఆయా కంపెనీలు చేతులెత్తేస్తున్నాయని చెప్పారు.

వైద్యులు, సిబ్బందికి 2 నెలలుగా జీతాలు నిలిపివేశామని చెప్పారు. దీనిపై గతనెల 7నే ట్రస్ట్‌కు లేఖ రాశామని, ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని తెలిపారు. బకాయిలు విడుదల చేయాలంటూ గతేడాది జూలై నుంచి ప్రభుత్వానికి 26 సార్లు లేఖలు రాశామని డాక్టర్ కె.విజయ్‌కుమార్ అన్నారు. 2025-26 బడ్జెట్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి రూ.4వేల కోట్లు కేటాయించగా,

బకాయిలే రూ.3,500 కోట్లు ఉన్నాయన్నారు. కనీసం రూ.1,500 కోట్లు చెల్లిస్తే తప్ప సేవలు కొనసాగించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆశా కార్యదర్శి డాక్టర్ అవినాశ్ మాట్లాడుతూ బీమా విధానంలోకి మారే క్రమంలో ఆయుష్మాన్ భారత్‌తో పథకాన్ని ఇంటిగ్రేట్ చేస్తామని అంటున్నారని,

ఆయుష్మాన్ భారత్‌లోని 1,500 ప్రొసీజర్లు ఎన్టీఆర్ వైద్యసేవ కంటే తక్కువ ప్యాకేజీల్లో ఉన్నాయని తెలిపారు.

దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల సంఘంతో చర్చలు జరిపి వైద్య సేవలు పునఃప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.

# దేశంలోనే ఎపిని సిఎం చంద్రబాబు నెంబర్‌వన్ చేస్తారు : ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్



కుప్పంలో పాత్రికేయుల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఆయన ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని తొమ్మిది నెలల పాలనలోనే సిఎం చంద్రబాబునాయుడు తలసరి ఆదాయం వృద్ధిరేటులో రాష్ట్రాన్ని దేశంలోనే రెండోస్థానంలో నిలి పారని పేర్కొ న్నారు. సేవ, వ్యవసాయ, ఉద్యానవన రంగాల్లో 15.14శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారన్నారు. రాజధాని అమరావతి నగరాన్ని వైఎస్సార్సీ నేతలు శ్మశానంతో పోల్చారని అదే నేడు ప్రజారాజధానిగా రూపుదిద్దుకుంటోందన్నారు. అమరావతిలో 15వేల కోట్లతో పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. మరో పక్క రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును సైతం త్వరగా పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. తెలుగువారు ఎక్కడున్నా అగ్రస్థానంలో ఉండాలనేది సిఎం చంద్రబాబు తపన అన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమంకు పిలుపునిచ్చిన సిఎం చంద్రబాబు నేడు మార్గదర్శి - బంగారు కుటు ంబం (పి4) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20లక్షల పేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తేవడమే లక్ష్యమన్నారు. ఉన్నతవర్గాల వారు పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి కృషి చేసేలా సిఎం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. సమాజానికి మంచి చేయాలనే దిశగా సిఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు. కుప్పంలో సైతం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో సుస్థిర పాలన ఉంటే రాష్ట్రం ఎంతో తొందరగా అభివృద్ధి చెందుతుందన్నారు. సుస్థిర పాలన లేకుంటే గత వైఎస్సార్సీ పాలనలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందేనన్నారు. సిఎం చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని రాజధాని అమరావతి నగరాన్ని అంధకారంలో నెట్టేయడంతో పాటు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారన్నారు. సమావేశంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, నాయకులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఆనందరెడ్డి, రాజగోపాల్, కాణిపాకం వెంకటేష్, బగ్గిడి వెంకటేష్, సుగుణమ్మ పాల్గొన్నారు.

# ఎస్పీఎఫ్ ఏపీ సెక్రటేరియట్ అధికారులు, సిబ్బందికి రక్త పరీక్షలు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్పీఎఫ్ డీజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ, ఐజి బీవీ .రామిరెడ్డి వారి ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బంది అందరికి రక్త పరీక్ష నిర్వహణ చేపట్టారు.ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కమాండెంట్ ఎం.శంకర్రావు ఆధ్వర్యంలో ఏపీఎస్ఎఫ్ అధికారులకు, సిబ్బందికి మంగళవారం రక్తపకీక్షలె నిర్వహించారు. సిబ్బంది యొక్క ఆరోగ్య దృష్ట్యాఏపీఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్స్ సహకారంతో రక్త పరీక్షలు ఉచితముగా నిర్వహించినట్లు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఏపీ సెక్రటేరియట్ పి. వి. ఎస్. న్. మల్లికార్జున రావు తెలిపారు. సిబ్బందిని ఉద్దేసించి మాట్లాడుతూ ఈ రక్త పరీక్షలు నిర్వహించడం వలన సిబ్బంది యొక్క ఆరోగ్య సమస్యలను ముందుగానే తెలుసుకొని తగిన వైద్యం చేయించుకొనుటకు వీలుగా ఉంటుందని మరియు పాటించవలిసిన ఆహార నియమాలు గురుంచి వివరించినారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 217 మంది సిబ్బందితో పాటు ఇన్‌స్పెక్టర్లు ఎం. వెంకటేశ్వకర్లు, ఎస్. రమణ, ఎస్సైలు మరియు ఏఎస్ఐలు పాల్గొన్నారు.

# ఎపి లాసెట్, పిజిఎల్‌సెట్ 2025 దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిది:** రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఏపి లాసెట్, ఏపి పిజిఎల్‌సెట్-2025 కోర్సుల్లో చేరడానికి దరఖాస్తులు తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం స్వీకరిస్తోంది. రెగ్యులర్‌గా ఎల్ఎల్‌బి 3సంవత్సరాలు, 5 సంవత్సరాలు, ఎల్ఎల్ఎం 2 సంవత్సరాలు కోర్సుల్లో చేరడానికి దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని కన్వీనర్ తెలిపారు. దరఖాస్తుకు ఈనెల 27వతేదీ చివరితేదీగా తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్‌టిటిపిఎస్://సిఇటిఎస్.ఎపిఎస్‌హెచ్‌ఇ.ఎపి.జివోవి.ఇన్"ను సంప్రదించాలని కన్వీనర్ కోరారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE
NIT No. 6/MAU61-ADMN0IS(INSS)/1/2025-IS Dt: 07/04/2025
Name of Work: APCRDA- "Supply & Installation of CCTV Cameras @ Block-1, AP Secretariat, Amaravati" - Estimate Contract Value: Rs.75,10,064/- (Excl. of all taxes).
The bid can be downloaded on AP e-procurement portal from 09.04.2025 to 15.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 15.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 15.04.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada

వార్త

ఇద్దరి మధ్య వైరం సంభవించిందంటే అందుకు వారిలో ఒక్కటే కారణం కావచ్చు. కాని అది దీర్ఘకాలం సాగిందంటే ఇద్దరూ బాధ్యులే.

-థామస్ ఫుల్లర్

# ఆకాశమే హద్దుగా.. ఏవియేషన్ హబ్

**శంషాబాద్‌లోని జీఎంఆర్ ఎయిరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటైన ఈ స్కూల్ నాలుగేళ్ల ఎయిర్ క్రాఫ్ట్ మెయింటనెన్స్ ఇంజినీరింగ్ కోర్సును అందజేస్తుంది. ఈ కొత్త ఎయిర్‌పోర్టుల రాకతో వేలమంది యువతకు ఉద్యోగఅవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. భవిష్యత్తులో తెలంగాణ ఏవియేషన్‌హబ్‌గా మారే అవకాశం ఉంది. దీనితో ఎయిరోస్పేస్ తయారీ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు లభించే అవకాశాలు లభిస్తాయి. జిల్లాల్లో ఉన్న ప్రజలు విదేశాలకు వెళ్లాలంటే హైదరాబాద్‌దాకా రావాల్సిన అవసరం లేకుండా జిల్లాలనుంచే తేలికగా విమానాలలో ప్రయాణించటానికి అవకాశం కలుగుతుంది. అభివృద్ధి మొత్తం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు సైతం విస్తరించే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్టు చుట్టుపక్కల ప్రాంతాలలో విపరీతంగా అభివృద్ధి జరుగుతుంది. ఆయాప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కూడా కొత్తగా అవకాశాలు కలుగుతాయి.**



బోరెడ్డి అయోధ్యరెడ్డి

నిన్నటివరకు విమాన ప్రయాణం అంటే ధనవంతులకే పరిమితమై ఉండేది. ఇక రోజులు మారాయి, మధ్యతరగతి వారికి విమాన ప్రయాణం అంటే బస్సులలో ప్రయాణించినంత అవలీలగా పరిమాణం చెందింది. విదేశాలకు వెళ్లాలంటే తప్పనిసరై విమానాలు ఎక్కేవారు. అభివృద్ధి చెందిన నేటి పరిస్థితుల్లో పక్కరాష్ట్రానికి వెళ్లాలన్నా,సమయం ఆదా కోసం విమానాల్లో ప్రయాణం చేస్తున్నారు. గతంలో పారిశ్రామికవేత్తలే ఎక్కువగా విమానాలలో ప్రయాణించేవారు. కానీ నేడు విదేశాలకు విద్యను అభ్యసించడానికి వెళ్లే విద్యార్థులు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లే వారు విమానాల్లో ప్రయాణించటం ఎక్కువైపోయింది. హైదరాబాద్లో శంషాబాద్ విమానాశ్రయం ప్రారంభించినప్పుడు నష్టాలలో నడిచింది. ఈరోజు అక్కడ విమానాల రాకపోకలకు రన్వేలు సరిపోక, వాటిని విస్తరించాల్సి వస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని విమానాశ్రయాలు ప్రయాణికులతో బస్టాండ్ల మాదిరిగా కిటకిటలాడుతున్నాయి. ఎంతగా అంటే ప్రయాణికులకు వీడ్కోలు చెప్పడానికి నాలుగురైదురికిమించి విమానాశ్రయానికి రావొద్దని ఎయిర్‌పోర్టు సిబ్బంది వేడుకోవాల్సి వస్తోంది. అమెరికాలో కళాశాలలు ప్రారంభమయ్యే ఆగస్టు నెలలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. మెట్రో నగరాల విషయంలో ప్రయాణికుల సంఖ్యలో శంషాబాద్ విమానాశ్రయం దూసుకెళ్తుంది. విమాన సర్వీసుల పెరుగుదల అంశంలో హైదరాబాద్ 16.2శాతంతో ప్రథమస్థానంలో ఉండగా, చెన్నై 13.8 శాతం, బెంగళూరు 10.4శాతం, ఢిల్లీ 7.9శాతంతో పురోగతి కనిపించింది. శంషాబాద్ విమానాశ్రయంలో రోజువారీ ప్రయాణీకుల సంఖ్య లక్ష దాటే రోజు మరెంతో దూరంలో లేదు. గత ఫిబ్రవరి 21న రికార్డు స్థాయిలో ఇక్కడి నుంచి 96వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారంటే విమాన ప్రయాణాలకు మన రాష్ట్రంలో ఎంత డిమాండ్ ఉన్నదో చూడవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో సైతం ఎయిర్‌పోర్టు నిర్మాణాలకు కేంద్రంపై ఒత్తిడి పెంచింది. దీనితో రాష్ట్రంలో కొత్తగా కేంద్రం రెండు కొత్త ఎయిర్‌పోర్టులను మంజూరు చేసింది. ఇంకో రెండు ఎయిర్‌పోర్టులు పరిశీలనలో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామికంగా, పర్యాటకంగా రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడపడం కోసం అనేక ప్రణాళికలు రూపొందించింది. పర్యాటకులు రాష్ట్రానికి మరింతమంది రావాలన్నా, పారిశ్రామికవేత్తలు రాకపోకలకు ప్రయాణ సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. మన రాష్ట్రంలో ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఒక్కటే ప్రయాణికులకు అందుబాటులో ఉన్నది. బేగంపేటలో ఉన్న పాత విమానాశ్రయం నుంచి ప్రైవేట్ విమానాలు మాత్రమే నడుస్తున్నాయి. దుండిగల్లో ఉన్న ఎయిర్‌పోర్టు ఎయిర్‌ఫోర్స్‌కు సేవలందిస్తోంది. దీనినిదృష్టిలో పెట్టుకొని జిల్లాలకు సైతం విమానాశ్రయాలు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడితెచ్చి కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు అనుమతులు సాధించారు. దీనిలో భాగంగా వరంగల్ జిల్లా మామునూరు వద్ద కొత్త బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌర విమానయానశాఖ పచ్చజెండా ఊపింది. 1930లో నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ మామునూరు వద్ద ఎయిర్పోర్టును ప్రారంభించగా, అది 1981 వరకు సేవలందించింది. కాగజ్నగర్లో ఉన్న పేపర్ పరిశ్రమ, వరంగల్‌లోని ఆజాం జాహిమిల్స్




ప్రయోజనాల కోసం అప్పట్లో దీన్ని నిర్మించారు. ఈ పరిశ్రమలు మూత పడటంతో ఈ ఎయిర్‌పోర్టు కూడా మూతపడిపోయింది. గత పదేళ్లలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై శ్రద్ధ చూపించలేదు. తూతూ మంత్రంగా కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించటంతో ఈ ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నవిధంగా తయారయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను, బేషజాలను పక్కనపెట్టి రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా కేంద్రంతో సత్సంబంధాలు నెల కొల్పుకొని ఏడాది కాలంలో రాష్ట్రానికి అనేక ప్రాజెక్టులు సాధించారు. ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులను పదేపదే కలిసి రాష్ట్రానికి రావాల్సిన జాతీయ రహదారులను సాధించారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న రోడ్ల వెడల్పుకు కంటోన్మెంట్ భూములు అవసరం కాగా, వాటిని సాధించారు.ఇప్పుడు కొత్తగా నాలుగు ఎయిర్ పోర్టులను సాధించటం కోసం తీవ్ర ప్రయత్నంచేశారు. దీనితో వరంగల్లోని మామునూర్ ఎయిర్‌పోర్టు,ఆదిలాబాద్లో ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతించింది. ఆదిలాబాద్లో ఏర్పాటు చేయనున్న ఎయిర్‌పోర్టుకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక్కడ రానున్న రోజుల్లో శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తామని ఐఎఎఫ్ వెల్లడించింది. వీటితో పాటు భద్రాద్రి కొత్త గూడెంలో ఎయిర్‌పోర్టును నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని పౌర విమానయాన మంత్రి తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కూడా రామగుండం ఎయిర్‌పోర్టును నిర్మించా లని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. పౌరవిమానయాన రంగంపై చేసే ఖర్చువలన ఆర్థిక కార్యకలాపాలు పుంజుకుంటాయి. వేలసంఖ్యలో ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా పౌర విమానయానం ప్రత్యక్షంగా1.13కోట్ల ఉద్యోగాలను, పరోక్షంగా మరో8.3కోట్ల ఉద్యోగాలను సృష్టి స్తున్నది. 58శాతం అంతర్జాతీయ టూరిస్టులు విమానాల్లోనే పర్యటిస్తున్నారు. మనదేశంలో విమానాల తయారీ, నిర్వహణ, మరమ్మత్తులు చేసేవిభాగాలలో 2.5లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా. వచ్చేమూడేళ్లలో వైమానిక రంగంలో ఉపాధి అవకాశాలు 40శాతం పెరుగుతాయని భావిస్తున్నారు. ప్రతి విమానానికి 100నుంచి 150మందిసిబ్బంది కావాలి.కాబట్టి ఈ విమానయానరంగంలో ఉపాధి అవకాశాలు ఎంతఎక్కువగా వుంటాయో తెలుసుకోవచ్చు. మనదేశంలో 17 అంతర్జాతీయవిమానాశ్రయాలు మొత్తం159. వీటిసంఖ్య 2030కల్లా 200 దాటే అవకాశం ఉంది. మన దేశంలో 2023లో 15.3కోట్ల మంది విమానాల్లో ప్రయాణించగా, 2030నాటికి ఈసంఖ్య 30కోట్లకు పెరిగే అవకాశముంది. ప్రతిఏటా హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయంలో వైమానిక ప్రదర్శన నిర్వహిస్తారు.ఇక్కడ నిర్వహించే ఎయిర్‌పోర్టుకు ప్రపంచవ్యాప్తంగా అనేక విమానయాన సంస్థలు తరలివస్తాయి. ఎయిర్ అంబులెన్స్లు, హెలికాప్టర్లు, విభిన్నమైన డ్రోన్లు ఈ ప్రదర్శనల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఈ ప్రదర్శనకు వందల మంది వివిధ దేశాలకు చెందిన ఎయిరోస్పేస్ ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలు,పైలట్లు, ట్రైనీ పైలట్లు హాజరవుతారు. కొన్నేళ్ల నుంచి మనదేశ విమానయాన రంగంఏటా10నుంచి 15శాతంవృద్ధిని సాధిస్తోంది. ఈ దశాబ్దంలో దేశీయ ప్రయాణికుల సంఖ్య ఏటా 15 శాతం,అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య 6.1శాతం చొప్పున పెరిగింది. గత 15ఏళ్లలో విమానాల ద్వారా సరుకురవాణా దేశీయంగా 60శాతం, అంతర్జాతీయంగా 53శాతం వృద్ధిసాధించింది. ఇదేవిధంగా ఆధునిక వైద్య సేవలకు,ఎయిర్ మెడికల్ సౌలభ్యాలకు మనం చొరవ చూపుతున్నాం. ఇదేగాక, హైదరాబాద్లో జీఎంఆర్ గ్రూప్ ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఏవియేషన్ స్కూల్ను గత ఏడాది జనవరిలో ప్రారంభించారు. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఎయిరోస్పేస్ అండ్ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటైన ఈ స్కూల్ నాలుగేళ్ల ఎయిర్ క్రాఫ్ట్ మెయింటనెన్స్ ఇంజినీరింగ్ కోర్సును అందజేస్తుంది. ఈకొత్త ఎయిర్‌పోర్టులరాకతో వేలమంది యువతకు ఉద్యోగఅవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి పర్యాటకుల సంఖ్యమరింత పెరిగే అవకాశం ఉంది. భవిష్యత్తులో తెలంగాణ ఏవియేషన్ హబ్‌గామారే అవకాశం ఉంది. దీనితో ఎయిరోస్పేస్ తయారీ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు లభించే అవకాశాలు లభిస్తాయి. జిల్లాల్లో ఉన్న ప్రజలు విదేశాలకు వెళ్లాలంటే హైదరాబాద్ దాకా రావాల్సిన అవసరం లేకుండా జిల్లాల నుంచే తేలికగా విమానాలలో ప్రయాణించటానికి అవకాశం కలుగుతుంది.అభివృద్ధిమొత్తం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు సైతం విస్తరించే అవకాశం ఉంది.ఎయిర్‌పోర్టు చుట్టుపక్కల ప్రాంతాల లో విపరీతంగా అభివృద్ధి జరుగుతుంది. ఆయాప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కూడా కొత్తగా అవకాశాలు కలుగుతాయి. ●

## ఆక్వా కుదేలు!


అమెరికా తీరుతో ఆక్వారంగం కుదేలైంది. రైతులు,వ్యాపారులు ఈ నాలుగైదు రోజుల్లోనే వందల కోట్లరూపాయల మేరకు నష్టపోయారు. 2023-24ఆర్థిక సంవత్సరంలో భారత దేశంనుంచి అమెరికాకు రూ.2.55బిలియన్ల డాలర్లవిలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలోరొయ్యలే 92శాతం వాటాను కలిగిఉన్నాయి. అమెరికా దేశానికి సముద్రఆహార ఎగుమతులపై రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారతదేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతోంది. ఈక్వెడార్ వంటి దేశాలకు ఎగుమతిదారులపై కేవలం10శాతం పన్నుమాత్రమే అమెరికా విధిస్తోంది. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్‌కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది. దీనివల్ల మన దేశానికి పరోక్షంగా భారీనష్టం కలిగిస్తోంది. ఈసుంకాలవిధింపులో వ్యత్యాసం వలన మత్స్యవాణిజ్య ఎగుమతులలో వారికి అనుకూలంగా మారుతోంది. ఈ ఉపద్రవం నుంచిబయటపడే మార్గాలను ప్రభుత్వం అన్వేషించాల్సి ఉంది. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే5.77శాతం కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (సివిడి) భారాన్ని అదనంగా మోస్తున్నారు. అమెరికా విధించిన కొత్తసుంకం ఏప్రిల్ 5, 2025నుండి అమల్లోకి వచ్చింది.దీని కారణంగా అమెరికా దేశానికివెళ్లే అన్ని ఎగుమతులపైనా ఈభారం పడుతోంది. గతంలో వచ్చిన ఆర్డర్‌లకు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి, కోల్డ్ స్టోరేజ్‌లు, పోర్టులలో ఉన్నాయి. కొత్త నిబంధనలవల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారంపడుతోంది. యూరోపియన్ యూనియన్‌లో భారతీయ ఎగుమతిదారులు 50 శాతం తనిఖీ రేట్లు, 47శాతం దిగుమతి సుంకంతో సహా నాన్‌టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్‌తో వారి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ఎఫ్‌టిఏ) కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను సమర్థవంతంగా ఆక్రమిస్తున్నాయి. వియత్నాం, థాయి లాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారతదేశం నుండి సీఫుడ్‌ను కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. కాగా తాజాగా తుది ఉత్పత్తులపై విధించిన అధికట్యాక్సుల కారణంగా ఆ దేశాలు కూడా మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దుచేస్తున్నాయి. ఇలా ఆక్వారంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఈ పరిణామాలతో ఆక్వారైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులకుఇలా సుంకాల బరువు నెత్తినపడింది. అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆంధ్రప్రదేశ్ ఆక్వారంగాన్ని ఆదుకొని అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ని కోరారు. ఇలాంటి సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వారైతులు ఎగుమతి దారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెబుతున్నా,అదంతా మేకపోతు గాంభీర్యమే. ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకోగలమని భరోసా ఇచ్చారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో మత్స్య రంగం కీలకభూమిక పోషిస్తోంది. ఎపిలో శీతల గిడ్డంగులు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో కూడా తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగంఉంది. మరోవైపు ఇంకా పంట సిద్ధంగా ఉంది. అధిక సుంకాల కారణంగా రైతుల నుండి పంట సేకరిచడం ఎగుమతిదారులు నిలిపివేశారు. ఈపరిణామాలు రాష్ట్ర ఆక్వారంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఈ పరిణామాలతో ఆక్వా రైతులు,హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులకు సమస్యలు వచ్చాయి. ఈ కారణంగా అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపి సుంకాల నుంచి రొయ్యలను మినహాయింపు జాబితాలో చేర్చడానికి అవసరమైన చర్చలుజరపాలి. సకాలంలో దీనిపై జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించడంవల్లఆక్వాపై ఆధారపడి బతుకుతున్న లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చు. అమెరికా సుంకాల కారణంగా తీవ్రభయాందోళన లు చెందుతున్న ఆక్వా రైతులు,ఎగుమతిదారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతర మార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఆక్వా రంగంపై ఆధారపడ్డ ఏఒక్కరూ అధైర్యపడకుండా ప్రభు త్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అమెరికా అధినేత ట్రంప్ సుంకాలపై నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై పరిస్థితులను నిశితంగా సమీక్షిస్తోంది. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు ప్రతిఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమతులపై ఆధారపడాల్సిన అవసరం ఉంది. వైరస్ వంటి ఇబ్బందులు మరింత పెరగకుండా రొయ్యలు కొనుగోలు జరిగేలా చూడాలి. ఏ మాత్రం అశ్రద్ధ చేసినా ఆక్వారైతులు మళ్లీ కోలుకోలేరు. అమెరికా విధించిన సుంకం ఒక్క ఆక్వారంగంపైనే కాదని,అన్ని ఎగుమతులకు వర్తిస్తుంది. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం కల్పించాలని పలువురు రైతులు కోరారు.ఆక్వాసాగులో 3 లక్షల మంది రైతులు నేరుగా,పరోక్షంగా మరో 50లక్షల మంది రైతులు ఆధారపడి ఉన్నారు. ఈ ఆకస్మికంగా ఆక్వారంగానికి వచ్చిన సమస్య అనూహ్యమైనది. దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలలో ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోగలిగితే గట్టెక్కే పరిసితి ఉంది.

ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.



సోక్రటీస్

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణకువతో మెలగాలి.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### చిన్న చిన్న కారణాలతో తిరస్కరణ

దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వ రంగసంస్థల్లో పనిచేస్తున్న పదవీ విరమణ పొందిన వేల మంది ఉద్యోగులు అధిక పింఛనుకోసం దరఖాస్తు చేసినతర్వాత ఒక ఏడాదిన్నర పాటు పరిశీలనపేరిట ప్రాసెస్ పెట్టిన ఈ.పి.యఫ్.వో గత కొద్దిరోజుల నుండికారణమేమి తెలియ చేయకుండానే దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లుగా సమాచారమిస్తుంది.ఇది ఒక్కరి సమస్య కాదు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు పింఛనుదారులకి అధిక పింఛను ఇవ్వబోమని, కట్టిన సొమ్మును వెనక్కిఇస్తామని ఈ పి.యఫ్.వో అధికారులు తెలుపగా వెంటనే విషయం తెలుసుకున్న సి.యం. చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి వారందరికీ న్యాయం జరిగేలా చేసారు. ఇదే తరహాలో చంద్రబాబు కేంద్రకార్మిక శాఖా మంత్రితో మాట్లాడి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ రంగసంస్థల్లోని ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా చూడాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

ఈ సేవ స్పెషల్ ఎంట్రీ టికెట్ల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అనేకరకాల సౌకర్యాలను అందిస్తుంది. దర్శనం,వసతిలాంటి వసతులు భక్తులకు ఎంతో ఉపయోగకరం.ఈస్పెషల్ ఎంట్రీదర్శనంటిక్కెట్లు కొన్ని నెలల ముందుగా స్లాట్ పద్ధతిలో తిరుమల తిరుపతి దేవస్థానం కేటాయిస్తుంది.సమస్యఇక్కడే మొదలవుతుంది. భక్తులకు ఈ దర్శనం టిక్కెట్లు లభ్యమైనప్పటికీ వసతి సౌకర్యం టిక్కెట్లు మాత్రం లభించవు. ఈ దర్శనం టిక్కెట్లు ఉన్న వారికి,తిరుమలలోవసతి ఎంతోఅవసరం.వసతి సౌకర్యం కల్పించలేనప్పుడు భక్తులు కోరితే వారి వారి ఈ-దర్శనం టిక్కెట్లు రద్దు చేసుకొనే అవకాశం కల్పించాలి.

-గోమఠం నరసింహాచార్యులు, ప్రకాశం జిల్లా

### సౌర పార్కులు ఏర్పాటు చేయాలి

దేశ అవసరాలనుతీర్చేరీతిలో సౌరవిద్యుత్ ఉత్పత్తి చేయాలనిలక్ష్యంగా పెట్టుకున్న భారత ప్రభుత్వం అటు వైపుగా పంచామృత్ సూత్రంతో ముందుకు వెళుతోంది. సౌర పవనవిద్యుత్ ఉత్పత్తిద్వారా జార్ఖండ్ తెలంగాణ మధ్యప్రదేశ్ చత్తీస్‌గఢ్‌లాంటి బొగ్గుఉత్పత్తి చేసే రాష్ట్రాలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆ రాష్ట్రాలలో పీపీపీ మోడ్‌లో సౌరపార్కులు,సౌరవిద్యుత్ ఉత్పత్తిక్లస్టర్లుఫామ్ చేయాలి.

-భారత అవినాష్, జనగాం

### సుంకాల బాధలు భరించక తప్పదా?

అధికసుంకాలు, వీసాల గొడవలు, ఉద్యోగుల భయాందోళనలు ఇంకా యితర సమస్యల మీద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలకు విసుగు చెంది లక్షలాది ప్రజలు ఆందోళనలకుదిగారు.ఎన్నికలకు ముందు కూడా ట్రంప్ చేపట్టబోయే విధానాలమీద ప్రజలకు అనుమానం రాకపోలేదు. ఈయన మీద పోటీ చేసిన కమలా హారిస్ గెలుపు వాకిట వరకు వెళ్లి అపజయం పాలయింది. ఎనిమిది సంవత్సరాల క్రితం ట్రంప్ మొదటిసారి ఎన్నికయినప్పుడు కూడా ప్రజలు శ్వేతసౌధం ముందు ఈయన ఒద్దు బాబోయ్ అని కేకలు వేసారు. కానీ ఏమీ కాలేదు కదా! ఇప్పుడు రెండవసారి ఆయన్నే ఎన్నుకున్నప్పుడు ఈ నాలుగు సంవత్సరాలు ఆయన్ని భరించవలసిందే. యూరోపియన్ దేశాలతోసహా బీద దేశాలు తమ వ్యతిరేకతను వ్యక్తం చేసినా మొండి వానికి ఏమవుతుంది? పెరిగిన సుంకాల వల్ల భారత్‌కు దిగుమతి అయ్యే వస్తువులధరలు పెరుగుతాయంటున్నారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### మరమ్మతులు చేపట్టాలి

ఏపిలోని కొన్ని ప్రముఖ జిల్లాల్లో బడుల్లో పిల్లలకు మంచి నీరు అందించే వాటర్ ప్లాంట్లు పనిచేయడం లేదు. కొన్ని చోట్ల వాటి వినియోగానికి పనులు పెండింగ్ ఉన్నవి. రోజు రోజుకు పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలు తెచ్చిన బాటిల్స్ లో నీరు నింపుకునే సదుపాయం,బోరు మరమ్మతులు చేయిస్తే నీటికోసం పిల్లల ఎదురుచూపు ఉండదు. బడులు ప్రారంభానికి ముందుగానే వీటిని పరిష్కరిస్తే , తల్లితండ్రులు కూడా సంతోషించి ప్రభుత్వ ఉచిత పంపిణీలను ఉపయోగించి ప్రభుత్వ బడుల్లో కచ్చితంగా చేర్పించగలరు.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### డిప్యూటేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉద్యోగ వికలాంగుల ప్రస్తుతం పని చేస్తున్న ప్రాంతంలో సౌకర్యంగా ఉంటే అదే ప్రాంతంలో ఉంచాలి. ట్రాన్స్‌ఫర్, డిప్యూటేషన్ నుండి ఉద్యోగ వికలాంగులకు మినాయింపు ఇవ్వాలి. ప్రస్తుతం పని చేస్తున్న ప్రాంతంలో గదులు అద్దెకు తీసుకుని పిల్లల సంరక్షణలో స్కూల్‌లో జాయిన్‌అయిన తర్వాతవారిని ఇతర ప్రాంతాలకు మార్చడం చాలా ఇబ్బంది అవుతుంది. ప్రయాణానికి అనుకూలంగా ఉండే ప్రాంతంలో ఉంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

# కలిసికట్టుగా పోరాడితేనే ప్రయోజనం!


ఫిరోజ్ ఖాన్

సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు 2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జెడియూ, తెలుగుదేశం పార్టీ వంటి మిత్రపక్షాల సహకారంతో భారతీయ జనతాపార్టీ రెండు సభల్లోనూ బిల్ పాస్‌అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నది.ఆతర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితేవక్ఫ్‌బిల్లు విషయంలో దూకుడుగావెళ్లిన బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశముంది. ఎన్డీఏ, ఇండియా ఏ కూటమిలో ఉన్నా సౌత్ స్టేట్స్ కలిసికట్టుగా పోరాడకపోతే దక్షిణాది రాష్ట్రాలకు, అక్కడి ప్రజలకు తీరనినష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే ఎంపీ స్థానాలసంఖ్య 800నుంచి 1000 వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది. దీంతో భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువలేకుండాపోతుంది. 1951-52లో దేశ జనాభా 36కోట్లు. అప్పుడు లోక్‌సభ సీట్లు489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశజనాభా 54 కోట్లు. అప్పుడు సీట్లసంఖ్యను 545కు పెంచారు.1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25ఏళ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్‌పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు.లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా పునర్ వ్యవస్థీకరణ చేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించి వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్యపెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలనుపునర్విభజించాలని భావిస్తున్నది. ప్రస్తుతం 2011సెన్సెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. కేంద్ర ప్రభుత్వం 2025లో జనగణన చేస్తుందనే ప్రచారం సైతం జరుగుతున్నది. జనగణనకు ఇంకా ఏడాది సమయం ఉన్నందున, 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తిచేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రస్తుతం సీట్లసంఖ్య 80. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 160కిపైగా పెరిగే అవకాశముంది.ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7శాతం నుంచి 16శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్‌లో ప్రస్తుతం 25ఎంపీ సీట్లుండగా, అవికూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడ కూడా సీట్లురెట్టింపు అవుతున్నాయి. అలాగే బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు కూడా గణనీయస్థాయిలో పెరిగే అవకాశాలున్నాయి. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 కాగా, ఇందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్లసంఖ్య 522కి కాగా, దక్షిణాది వాదా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్లసంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణ లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. అంటే పెరుగుదల 48 శాతం మాత్రమే. దీని ద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1 శాతం నుంచి 3.3శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్‌ను తీసుకుంటే సీట్ల సంఖ్య 25నుంచి 52కు పెరుగుతుండగా, ఏపీవాటా మాత్రం 4.6శాతం నుంచి 4.3శాతానికి పడిపోతుంది. తమిళనాడులో 28శాతం సీట్లు పెరగనుండగా కేరళలో కేవలం ఒక్కశాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4శాతానికి, కేరళ ప్రాతినిధ్యం 3.7 శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువ. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులు కోల్పోయే ప్రమాదముంది. ●

# అంతర్జాతీయ వాణిజ్యంపై ట్రంప్ సుంకం!

తోట యోగేందర్

గత కొంతకాలంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇతర దేశాల నుండి అమెరికా దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై పన్నులను ఎడాపెడా పెంచారు. భారత్‌పై 26 శాతం,చైనాపై 34 శాతం వరకు దిగుమతి సుంకాన్ని పెంచారు. ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో చేసిన ప్రసంగంలో, చైనా, భారతదేశం,యూరోపియన్ యూనియన్ వంటి కొన్ని వాణిజ్య భాగస్వాములకు అమెరికా నుంచి దిగుమతి రేట్లు 50 శాతం వరకు చేరుకోవడంతో, తమ దేశంలోకి జరిగే అన్ని దిగుమతులపై యునైటెడ్ స్టేట్స్10శాతం సుంకాన్ని విధిస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఈ విధానం ట్రంప్'పరస్పర' వాణిజ్య వ్యూహానికి ప్రతిబింబంగా పరిగణించబడుతుంది. దీనిలో ఇతరదేశాలు వస్తువులపై విధించిన సుంకాలు వాణిజ్య అడ్డంకులకు ప్రతీకారంగా యునైటెడ్ స్టేట్స్ సుంకాలను వర్తింపజేస్తుంది. ఈ చర్య వాణిజ్య సంబంధాలను తిరిగి సమతుల్యం చేయడం, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, దాని అమలు దేశీయంగా ప్రపంచవ్యాప్తంగా అనేకసమస్యలు సృష్టించే అవకాశంఉంది. ముఖ్యంగా, అమెరికా వస్తువులపై సుంకాలు విధించే లేదా అమెరికాకు వ్యతిరేకంగా వాణిజ్యపద్ధతుల్లో పాల్గొనే దేశాలపై యునైటెడ్ స్టేట్స్ ప్రతీకారం తీర్చుకుంటుంది.చైనా లేదా యూరోపియన్ యూనియన్ వంటి దేశం అమెరికన్ వస్తువులపై 20శాతం సుంకాన్ని వసూలు చేస్తే, ఆ దేశం నుండి వచ్చే వస్తువులపై ప్రతిఫలంగా 20శాతం సుంకాన్ని వర్తింపజేస్తుంది. ఈవిధానం వాణిజ్య అసమతుల్యతలను సరిచేస్తుందని, అమెరికా అధ్యక్షుడి భావన. కరెన్సీ మానిప్యులేషన్, కోటాలు, రాయితీలు వంటి నాన్‌టారిఫ్ అడ్డంకులు వంటి హానికరమైన వాణిజ్య పద్ధతులుగా తాను భావించే వాటికి ఈసుంకాలు ప్రతిస్పందన అనిట్రంప్ తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. ఇతర దేశాల 'అన్యాయమైన' పద్ధతుల కారణంగా అమెరికన్ పరిశ్రమలు తయారీదారులు చాలా కాలంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. దానికి ప్రతిగా ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ టారిఫ్‌ల అమలు ఈ నెల మొదటివారిలో ప్రారంభమైంది. ఇది అనేక తక్షణ ఆర్థిక ప్రభావాలను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. ఈ సుంకాలు తప్పనిసరిగా దిగుమతి చేసుకున్న వస్తువుల ధరకు జోడించబడే పన్నులు. ఈ అదనపు ఖర్చులు తరచుగా వినియోగదారులకు బదిలీ చేయబడతాయి. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు, ఎలక్ట్రానిక్



వస్తువుల నుంచి దుస్తులు, ఆహార ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. అయితే ఇటువంటి సుంకాల చర్యలు ద్రవ్యోల్బణానికి దారితీస్తాయని, అమెరికన్ల జీవన వ్యయం పెరుగుతుందని పలువురు ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. విదేశీ పోటీని తగ్గించడం వల్ల దేశీయ ఉత్పత్తి పెరగవచ్చు. కాబట్టి తయారీ రంగం స్వల్పకాలిక ప్రయోజనాలను అనుభవించవచ్చు.అయితే, దీర్ఘకాలంలో మొత్తం ఆర్థిక ప్రభావం అంత అనుకూలంగా ఉండకపోవచ్చునని ఆర్థికవేత్తలభావన. వినియోగదారులు ధరల పెంపుదల భారాన్ని అనుభవించే అవకాశం ఉంది. తక్కువ ఆదాయ కుటుంబాలు,ముఖ్యంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోవడంతో చాలా కష్టపడవచ్చు అని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ టారిఫ్‌లు వినియోగదారుల వ్యయం తగ్గడానికి దారితీస్తాయని మరి కొందరి అభిప్రాయం. ఎందుకంటే పెరుగుతున్న ధరల కారణంగా కుటుంబాలు తక్కువ ఖర్చు చేసే ఆదాయాన్ని కలిగి ఉంటాయి. ఇది ఆర్థిక వృద్ధికి ఉపాధి అవకాశాలకు హాని కలిగించవచ్చు. ఇంకా ఇతర దేశాలు అమెరికా ఎగుమతులపై తమ సొంత సుంకాలను విధించడం ద్వారాపై ప్రతీకారం తీర్చుకోవడంతో వాణిజ్య యుద్ధం తీవ్రమవుతుంది. ఇది వ్యవసాయం, ఆటోమొబైల్స్ సాంకేతికత వంటి పరిశ్రమలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందనీ ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. టారిఫ్ విధానంతో ముడిపడి ఉన్న అతిపెద్ద ప్రమాదాలలో ఒకటి ప్రపంచ వాణిజ్య సంబంధాలలో ఉద్రిక్తతలను పెంచేఅవకాశం. ఈ టారిఫ్‌లను విధించడం వాణిజ్యానికి న్యాయాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విశ్వసిస్తుండగా, ఇతర దేశాలు, ముఖ్యంగా యూరోపియన్ యూనియన్, చైనా, భారతదేశం ఈ చర్యను ప్రతికూలంగా భావించి తదనుగుణంగా ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉంది. ఆధునిక ప్రపంచం ఆర్థిక పరస్పర అనుసంధానం అంటే సుంకాల వంటి వాణిజ్య అడ్డంకులు అలల ప్రభావాలను కలిగి ఉంటాయి. యూరోపియన్ యూనియన్ నుండి దిగుమతి చేసుకున్న వస్తువులపై 20శాతం సుంకం కేవలం వినియోగదారులపైనే కాకుండా, అమెరికన్ ఎగుమతులపై ఆధారపడే యూరోపియన్ వ్యాపారాలపై కూడా ప్రభావం చూపుతుంది. అదేవిధంగా, ప్రపంచంలోని అతిపెద్ద ఎగుమతిదారులలో ఒకటైన చైనా, వస్తువులపై దాని స్వంత సుంకాలను వర్తింపజేయడం ద్వారా ప్రతీకారం తీర్చుకోవచ్చు, ఈ విధంగా ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తుంది.రెండు ఆర్థిక వ్యవస్థలకు హానికలిగించే వాణిజ్య యుద్ధానికి దారితీయవచ్చు. ఈ విధానాల వల్ల ప్రపంచ మార్కెట్లు అనేక ప్రతి కూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉందని ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. ●

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## మంత్రి లోకేష్‌తో ఎంపి మాగుంట భేటీ

### - కనిగిరి ప్రాంతంలో నవోదయ విద్యాలయ ఏర్పాటు చేయాలని వినతి

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఉండవల్లిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరి ప్రాంతంలో పేద కుటుంబాల్లోని విద్యార్థుల కోసం నవోదయ విద్యాలయ ఏర్పాటు చేయాలని, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో వసతుల కల్పనకు సహకరించాలని కోరారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ నవోదయ ఏర్పాటుపై కేంద్రంతో చర్చిస్తామని, యూనివర్శిటీకి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.



## క్విస్ ఫ్యాకల్టీ దాయనేని ప్రవీణకు డాక్టరేట్

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



క్విస్ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఇ విభాగం అధ్యాపకురాలు దాయనేని ప్రవీణ డేటా సైన్స్‌లో చేసిన పరిశోధనకు గాను చెన్నైలోని భారత్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్ శివరామన్ పర్యవేక్షణలో డేటా సైన్స్ ఎనాలసిస్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ఇన్ మైనింగ్ బయాలాజికల్ డేటా అంశంలో ఆమె పరిశోధన చేశారు. డాక్టరేట్ అందుకున్న ఆమెను క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సూర్యకళ్యాణ్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు, హెచ్‌ఓడిలు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ బుజ్జిబాబు అభినందించారు.

## నేడు గుజ్జుల వెంకటసుబ్బమ్మ సమస్మరణ కార్యక్రమం

**అద్దంకి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



అద్దంకి మండల వైసిపి కన్వీనర్ చిన్నకొత్తపల్లి గ్రామ సర్పంచ్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి మాతృమూర్తి గుజ్జుల వెంకట సుబ్బమ్మ దశదిన కార్యక్రమం శనివారం చిన్నకొత్తపల్లి గ్రామంలో జరగనున్నది. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆమె కుమారులు గుజ్జుల వెంకటరెడ్డి, గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులు పూర్తిచేశారు. ఈ దశదిన కార్యక్రమం బుధవారం ఉదయం 11గంటలకు చిన్నకొత్తపల్లి గ్రామంలోని జగన్‌మోహన్‌రెడ్డి స్వగృహంలో జరగనున్నది. గుజ్జుల వెంకటసుబ్బమ్మ వారి కుటుంబ ఉన్నతికి ఎంతో కృషిచేసింది. గుజ్జుల కోటిరెడ్డి సతీమణి అయిన వెంకటసుబ్బమ్మ ఆ కుటుంబ రాజకీయ నేపద్యంలో వారికి సహకరిస్తూ కుమారులు అభివృద్ధికి కూడ ఎంతో దోహదపడింది. ఇది ఇలా వుండగా కోటిరెడ్డి ఆ గ్రామంలో రాజకీయంగా ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు. ఆ గ్రామ సర్పంచ్‌గా, సింగరకొండ ఆలయ ట్రస్టీ చైర్మన్‌గా, గోవాడ సహకార సంఘ అధ్యక్షులుగా, పనిచేసి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నారు. ఈ నేపద్యంలోనే వారి చిన్న కుమారులు జగన్‌మోహన్‌రెడ్డి, ఒక పర్యాయం సర్పంచ్‌గాను, ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా వారి చినకోడలు పనిచేయుచున్నారు. వెంకట సుబ్బమ్మ గ్రామంలో ఆకలి కొన్నవారికి ఆకలి తీర్చడంలో తనచేతికి అడ్డులేకుండా, చూసేదని, ఆ గ్రామస్థులు పెర్కొన్నారు. ఏది ఏమైనా కుటుంబసభ్యులకు అటు రాజకీయంగా, ఇటు కుటుంబపరంగా వారి ఎదుగుదలకు చేదోడువాదోడుగా అన్నీ వెళలా అడ్డగా వుండి తీర్చి దిద్దింది అనడంలో సందేహం లేదు. అదే విధంగా గ్రామస్థుల విషయంలో కూడ అందరినీ అప్యాయంగా పలకరిస్తూ వారి అవసరతలో చేదోడు వాదోడుగా వుండి వెంకటసుబ్బమ్మ అన్నపూర్ణమ్మగా పేరుపొందింది.

## పాస్టర్ల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

**కొత్తపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**




కొత్తపట్నం మండల కేంద్రంలోని పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పాస్టర్ ప్రగడాల ప్రవీణ్ కుమార్ మృతికి నిరసనగా ఐక్యత క్రైస్తవ శాంతియుత ర్యాలీ కొత్తపట్నం బస్టాండ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రగడాల ప్రవీణ్ కుమార్ మరణాన్ని మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఇది ముమ్మాటికి హత్యగానే ఉందని తెలిపారు.క్రైస్తవులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని వాటిని రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలు ఏ మతాన్ని అయినా ఆరాధించవచ్చని తెలియజేశారు, కానీ భారతదేశంలో క్రైస్తవులపై నిరంతర దాడులు జరుగుతున్నాయని వారు తెలియజేశారు. ప్రవీణ్ కుమార్ మరణాన్ని ప్రభుత్వం నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ మరణంతో క్రైస్తవులు భయాందోళనకు గురి చేస్తుందని తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ రమణారావుకు సమస్యలతో కూడిన అర్జీని ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కే సురేష్, బి. విజయేంద్ర బాబు, ఎస్.సమ్యూయల్ ,శేఖర్ బాబు, శైలేష్, ప్రభుదాసు, హోసన్న, స్టీఫెన్సన్, రాజేంద్ర, జార్జ్, సుభాని, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల నిఘాలో తిరునాళ్ల

- నేడు గుమ్మలంపాడు ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల
- బందోబస్తు ఏర్పాట్లును పరిశీలించిన పోలీసు బృందం
- ఎస్సై అజయ్‌బాబు

**సంతనూతలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు సమీపంలోని నిధి వద్ద ఈనెల 9న బుధవారం జరిగే శ్రీ ప్రసన్నాంజనేయస్వామి 60వ వార్షికోత్సవ తిరునాళ్ల ఏర్పాట్లు, బందోబస్తు చర్యలను మంగళవారం సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబుతో కూడిన పోలీసు బృందం పరిశీలించారు. తిరునాళ్లకు వెళ్లే రహదారిని ఎస్సై అజయ్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా తిరునాళ్ల కు వెళ్లే ప్రాంతంలో వన్‌వే ను ఏర్పాటు చేశారు. వాహనాలకు సంబంధించి తిరునాళ్లకు వెళ్లేందుకు ఎనికపాడు రహదారి మీదుగా తిరిగి వచ్చేందుకు గుమ్మలంపాడు డొంక నుండి గ్రామంలోకి వచ్చేందుకు సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు ప్రమాదాలు జరగకుండా రాకపోకలను



ఏర్పాటు చేశారు. విద్యుత్ ప్రభలకు సంబంధించి టీడీపీ, వైసీపీ పార్టీల నేతలకు సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు ఎటువంటి గొడవలు, వివాదాలు లేకుండా ప్రశాంతంగా తిరునాళ్ళ జరిగేందుకు హెచ్చరికలు జారీ చేశారు. తిరునాళ్లను పురష్కరిం చుకుని ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించు కోవాలన్నారు. ఈ సందర్భంగా టీడీపీ, వైసీపీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు. ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో సంతనూతల పాడు ఎస్సై అజయ్‌బాబుతో కూడిన పోలీసు బృందం బందోబస్తు చర్యలు పర్యవేక్షించారు.

**సీసీకెమెరాలు, డ్రోన్ నిఘాలో తిరునాళ్లః**

సంతనూతలపాడు ఎస్సై అజయ్‌బాబు పర్యవేక్షణలో సీసీ కెమెరాలు, డ్రోన్ నిఘాలో తిరునాళ్ల ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా విద్యుత్ ప్రభల వద్ద శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద ఈ సీసీ కెమెరాలు, డ్రోన్ నిఘాలను ఏర్పాటు చేశారు. తిరునాళ్లలో అసాంఘిక, డాన్సులు వేస్తే పోలీసు శాఖ వారిపై కఠిన చర్యలు చేపడుతుందని హెచ్చరించారు.

## ఎన్‌టిఆర్ వైద్యసేవ యధాతధం

### - పుకార్లు నమ్మకండి - జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్‌కుమార్

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

జిల్లాలో ఎన్‌టిఆర్ వైద్యసేవ పథకం నెట్‌వర్క్ హాస్పి టల్స్‌లో అమలవుతున్నదని, సామాజిక మాధ్యమాలలో పుకార్లు నమ్మవద్దని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆశా భేటీలో పెండింగ్ బిల్లుల విషయమై ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, నిరంతరంగా వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఏదైనా హాస్పిటల్‌లో ఇబ్బందులు తలెత్తితే వైద్య మిత్ర, టీమ్ లీడర్‌లకు తెలిపిన స్పందిస్తారన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి





### - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో ఈనెల8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు(పోషణ్ పక్వాడా) విజయవంతంగా నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో జరిగిన 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు రోజుకు ఒక కార్యక్రమంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మొదటి 1000 రోజుల(గర్భస్త దశ నుండి 2సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట, లబ్దిదారులు స్వయంగా తమంతట తామే పోషణ్ ట్రాక్టర్‌లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట,కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం(సీఎంఏఎం) అమలు చేయడం ద్వారా పిల్లలో పోషకాహార లోపం నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా రక్తహీనత కలిగిన కిషోర బాలికలపై, హై రిస్క్ ప్రెగ్నెట్స్, ఊబకాయ పిల్లలు, బరువు తక్కువ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయడంతో పాటు పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్ర స్థాయిలో ఐసీడీఎస్, హెల్త్, ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమన్వయంతో పని చేసి ప్రజలను భాగస్వాములను చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఐసీడీఎస్ పీడీ హేన సుజన మాట్లాడుతూ 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ముఖ్య ఉద్దేశ్యంను వివరించారు. తొలుత 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు భాగంగా రోజువారీగా నిర్వహించు కార్యక్రమం వివరాలను ఐసీడీఎస్ సీడీపీఓ మాధవి వివరించారు. ఈ సందర్భంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలకు సంబంధించి ప్రచురించిన గోడ స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, మెప్మా పీడీ శ్రీహరి, ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పీ-4 పథకం ప్రజల్లో స్పందన కరువు

**ఒంగోలు, ప్రభాతవార్త**

నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పీ-4( పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్) పేదరిక నిర్మూలన లక్ష్యంగా చెప్తూ ఉగాది సందర్భంగా మార్చి 30న అమరావతిలో ప్రారంభమైంది. ఈ పథకం ద్వారా సమాజంలో ఆర్థికంగా బలమైన పదిశాతం మంది అట్టడుగున ఉన్న 20శాతం పేదలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ విధానాన్ని ఆయన సమాజంలో విప్లవాత్మక మార్పు అని పేర్కొన్నారు. అయితే ఈ పథకం నిజంగా పేదలకు లాభం చేకూరుస్తుందా, లేక ప్రజలను మభ్యపెట్టే ఒక రాజకీయ ఎత్తుగడగా మిగిలిపోతుందా అనే అనుమానాలు ప్రజల్లో, విపక్షాల్లో తలెత్తుతున్నాయి. పీ-4 పథకం ఆలోచన ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ప్రభుత్వం ప్రైవేటు సంస్థలు ప్రజలు కలిసి పని చేస్తే పేదరికం తగ్గుతుందని చెప్పడం సానుకూలంగా అనిపిస్తుంది. చంద్రబాబు ఈ పథకాన్ని స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా చూపిస్తూ 2029నాటికి రాష్ట్రాన్ని పేదరిక రహితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బంగారు కుటుంబాలను మార్గదర్శకులు (ధనవంతులు) ఆదుకునే విధానం ద్వారా ఈ లక్ష్యం సాధ్యమని ఆయన వాదన. కానీ ఈ పథకం అమలు విషయంలో ఆచరణాత్మక సవాల్ స్పస్పష్టంగా కనిపిస్తుంది. ధనవంతులు స్వచ్ఛంగా పేదలను ఆదుకోవడం ఎంత వరకు జరుగుతుంది. ఎంత వరకు జరుగుతుంది. ప్రభుత్వం దీనికి సరైన ప్లాట్‌ఫాం ఇస్తుందని చెప్పినా దీనిని పర్యవేక్షించే విధానం దీర్ఘకాలిక ఫలితాలపై సందేహాలు ఉన్నాయి. విపక్ష వైసీపీ నేతలు ఈ పథకాన్ని ప్రజలకు టోపి పెట్టే కొత్త నాటకం అని విమర్శిస్తున్నారు. ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ వాగ్ధానాలు చేసిన చంద్రబాబు వాటిని నెరవేర్చలేక పీ-4 అనే కొత్త జిమిక్ తెచ్చారని ఆరోపిస్తున్నారు. పేదరిక నిర్మూలన అనేది ప్రభుత్వ బాధ్యత




అని, దానిని ప్రైవేటు వ్యక్తులపై వదిలేయడం బాధ్యత నుంచి తప్పించుకోవడమే అని వారి వాదన. నిజానికి విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాధమిక అవసరాలను ప్రభుత్వం నేరుగా అందిస్తేనే పేదరికం తగ్గుతుందని చరిత్ర చెప్తుంది. పీ-4లో ఈ విషయాలపై స్పష్టమైన దిశనిర్దేశం కనిపించడం లేదు. ప్రజల్లో కూడా ఈ పథకంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. గతంలో చంద్రబాబు హైదరాబాద్‌లో అమలు చేసిన పీపీపీ మోడల్ ఆర్థిక వృద్ధికి దోహదపడిన అది పేదలకు నేరుగా ఎంత లాభం చేకూర్చిందనేది ప్రశ్నార్థకం. పీ-4 కూడా ఇలాంటి పరిమిత ఫలితాలతో ముగిస్తే ఇవి రాజకీయ ప్రచారంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. చంద్రబాబు ఈ పథకాన్ని విజయవంతం చేయాలంటే దాని అమల్లో పారదర్శకత, ప్రభుత్వం నుంచి నేరుగా సహకారం ఫలితాలపై దృష్టి అవసరం లేకపోతే జనానికి టోపి అనే విమర్శలు నిజమయ్యే అవకాశాలు లేకపోలేదు.

## పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ విశ్వశ్రీ





**టంగుటూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ విశ్వశ్రీ, పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య, సెక్రటరీ ఇన్‌ఛార్జీ దివి వేణుగోపాల్, రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావు, టంగుటూరు వేలం కేంద్రాన్ని సందర్శించి పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ విశ్వశ్రీ మాట్లాడుతూ రైతులు అందరూ మార్కెట్‌కు అనుగుణంగా పొగాకునె తెచ్చుకొని అమ్మకాలు చేసుకోవాలన్నారు. మండెలలో మగ్గిన పొగాకునే బేళ్లు కట్టుకుని అమ్మకానికి తీసుకురావాలని తెలిపారు. రైతులు అందరూ ఇప్పుడు ఉన్న మార్కెట్‌ను చూసి ఖర్చులు పెంచుకోకుండా పొగాకు సాగు ఖర్చును తగ్గించుకోవాలని, అలాగే వచ్చే సంవత్సరానికి రైతులు అందరూ పొగాకు బోర్డు వారు సూచించిన ఆథరైజ్డ్ ఏరియాకి కట్టుబడి ఉండాలని బోర్డు అనుమతి మేరకు పొగాకు సాగు చేయాలని, బేళ్ళ అన్నింటిని నో బిడ్స్ లేకుండా కొనుగోలు చేయాలని కంపెనీ వాళ్ళకి సూచించారు. అలాగే కంపెనీ వాళ్ళతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రైతులు పండించిన పొగాకు అంతటిని మంచి సరాసరి ధరతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రోజు కట్టుబడి పాలెం, కమ్మవారిపాలెం గ్రామాల రైతులు వేలం కేంద్రానికి 435 బేళ్లు తీసుకుని రాగా అందులో 337 బేళ్లు కొనుగోలు చేశారు. రూ.263.30 సరాసరి ధర నమోదైంది. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య, సెక్రటరీ ఇన్‌ఛార్జీ దివి వేణుగోపాల్, రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావు, వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు, బోర్డు సిబ్బంది, టంగుటూరు పొగాకు బోర్డు రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభిస్తున్న తహసిల్దార్

**కొత్తపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



కొత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని జంగిల్ క్లియరెన్స్ కు మంగళవారం పనులను తాసిల్దార్ మధుసూదన్ రావు ప్రారంభించారు .ఈ సందర్భంగా గ్రామంలోని జంగిల్ క్లియరెన్స్ కు పంచాయితీ నుండి రెండు లక్షల రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలియజేశారు. గ్రామంలోని జంగిల్ ఉన్నచోట్ల శుభ్రపరచడానికి అలాగే తాసిల్దార్ కార్యాలయం ఎదురు ఉన్న అన్న ట్యాంక్ చెరువు చుట్టూ జంగిల్ క్లియరెన్స్ చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి సంపత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రావు ,గ్రామ సర్పంచ్ మాకాని శ్రావణి, డిప్యూటీ తాసిల్దార్, గ్రామ టిడిపి నాయకులు సింగిరి శ్రీను, లక్ష్మణారెడ్డి, నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

## గుదిబండ వంటింటిపై రూ.4కోట్లు వడ్డన

### - సిలిండర్‌పై రూ.50లు పెంపు

**ఒంగోలు, ప్రభాతవార్త**



కొన్ని నెలల పాటు స్తబ్ధతగా ఉన్న చమురు సంస్థలు ఒక్కసారిగా జులూం విధించాయి. ధరల మోత మోగించాయి. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల సిలిండర్‌పై రూ.50లు పెంచుతూ సోమవారం చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. ఫలితంగా జిల్లాలో లక్షలాది మంది వినియోగాదారులపై భారం పడనుంది. ఉజ్వల పథకానికి పెరిగిన ధరను వర్తింపచేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.848 ఉండగా తాజా పెంపుతో ధర రూ.898కి చేరనుంది. సరాసరిన నెలకు ఒక గ్యాస్ బండ చొప్పున వినియోగిస్తే తద్వారా వంటింటి బడ్జెట్‌పై అదనంగా రూ.50లు చొప్పున అదనపు భారం పడనుంది. తద్వారా జిల్లాలోని వినియోగదారులపై మొత్తం రూ.4కోట్ల మేర అదనపు వడ్డన పడనుంది. దీపం-2 పథకం కింద సుమారు నాలుగు లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందించనుంది. సదరు కుటుంబాలకు ఈ భారం నుంచి కొంత మేర ఉప శమనం కలిగనుంది. జిల్లాలో 8లక్షల కనెక్షన్లు ఉన్నాయి. జిల్లాలో మొత్తం గ్యాస్ ఏజెన్సీలు 49 ఉండగా ఐఓసీ 26, హెచ్‌పీ 10, బీపీసీ 13 వీటి ద్వారా 8 లక్షల కనెక్షన్లు జిల్లాలో ఉన్నాయి. జిల్లాలో రోజుకు 2వేల వరకు వంటగ్యాస్ సిలిండర్లు డెలివరి చేస్తున్నట్లు ఆయా ఏజెన్సీలు చెప్తున్నాయి. సిలిండర్ రూ.50లు పెంపుతో రూ.6లక్షల వరకు అదనపు భారం పడనుంది. ఒక్కసారిగా గ్యాస్ ధర రూ.50లు పెంపుపై వినియోగ దారులలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఐఐఐటిలో ఏమి జరుగుతోంది..?

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం 2008లో మూడు చోట్ల ఐఐఐటి విద్యా సంస్థలను ప్రారంభించింది. జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు ఒంగోలులో ఏర్పాటు అయినా తొలి నుంచి సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. పర్మినెంట్ భవనం కోసం, వసతుల కోసం విద్యార్థి సంఘాలు ఉద్యమించాయి కూడా. కోవిడ్ రోజుల్లో క్వారంటైన్ సెంటర్‌గా మార్చాక తిరిగి కళాశాల స్థితికి తెచ్చేందుకు ప్రయాస పడటం చూశాం. ఎలాగోలా కళాశాల నడుస్తున్నా మెరుగైన వసతుల కోసం విద్యార్థులు ఎదురు చూపులే. కొద్దిరోజులుగా ఫ్యాన్‌లు తిరగక ఉక్కపోత, మోటారు దెబ్బతిని నీటి కరువుతో విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే అధికారులు చోద్యం చూశారని తెలుస్తోంది. ఇదే విషయమై పౌరసమాజం కన్వీనర్ జి.నరసింహారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకుంటున్న వైనాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు గుర్తెరగాలని, తల్లిదండ్రుల ఆందోళన అర్థం చేసుకుని కళాశాలలో సమస్యల పట్ల స్పందించాలని, నిర్లక్ష్యం వహిస్తే జిల్లా ప్రతిష్ట మసకబారుతుందని, జనాగ్రహానికి గురికాక తప్పదన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

**సంతనూతలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో మంగళవారం సీపీఎం ఆధ్వ



ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బంకా సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలపై మరింత భారాలు మోపుతూ సిలిండర్‌పై రూ.50లు పెంచుతూ పెట్రోల్, డీజిల్ పై రెండు రూపాయలు పెంచుతో అర్ధరాత్రి నిర్ణయం తీసుకుని ఈ రోజు నుంచి అమలు చేయడం జరిగిందని, అయితే పేద ప్రజలు కొనుగోలు శక్తి తగ్గిపోయి మరింత క్షీణించి పోతున్న రోజురోజుకి ఈ విధంగా భారాలు మోపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అన్న వెంకట సుబ్బారావు, దాసరి చిన్న బాబు, యు.రామకృష్ణ, ఏ.కోటేశ్వరరావు, జే.వీరనారాయణ, పి.శేషయ్య, ఎం.నరసింహా, కే.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మోదుగుల కుటుంబసభ్యులకు వైవి పరామర్శ



**అద్దంకి ,ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
సోషలిస్టు నాయకులు మోదుగుల బాపిరెడ్డి సోమవారం మృతి చెందారు.అయితే ఆయన కుటుంబసభ్యులైన మాజీ ఎంపి వైసిపి రాష్ట్ర నాయకులు మోదుగుల వేణుగోపాలరెడ్డితోపాటు వారి కుటుంబసభ్యులను రాజ్యసభ సభ్యులు వైసిపి రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులతోపాటు ఈదా శ్రీనివాసరెడ్డి, తదితరులు వున్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన మండపానికి లక్ష విరాళం



**అద్దంకి ,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన సింగరకొండ లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన ముఖమండప నిర్మాణం కొరకు అద్దంకికి చెందిన నర్రా వెంకటరావు, రంగరాయకమ్మలు జ్ఞాపార్ధం ఆయన కుమారులు నర్రా గోపాలరావు, ఆయన ధర్మపత్ని భవనమ్మలు రూ.1,01,116లు విరాళంగా ఎసి తిమ్మానాయుడుకు అందజేశారు. అదే విధంగా తిమ్మసముద్రానికి చెందిన నాయుడు వీరయ్య చౌదరి, ఆయన ధర్మపత్ని రాజ్యలక్ష్మిలు ముఖమండపానికి రూ. 1,01,116లు అందించారు.

## ధ్వజస్తంభ తొలగింపు ప్రారంభం



**అద్దంకి ,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన ముఖమండప నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఆలయం ముందు వున్న ధ్వజస్తంభ తొలగింపు కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 11గంటలకు ప్రారంభించారు. ముందుగా రెవిన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్ని పంచనామ కార్యక్రమాన్ని ఎసి తిమ్మానాయుడు సమక్షంలో నిర్వహించారు.

## మే 19న ప్రసన్నాంజనేయస్వామి మహా కుంభాభిషేకం

- శృంగేరి పీఠాధిపతి, ప్రతినిధులు సింగరకొండకు రాక ఏర్పాట్ల పరిశీలన
- శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**అద్దంకి ,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన ముఖమండప ప్రారంభ సందర్భంగా మే నెల 19న శృంగేరి పీఠాధిపతి ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం జరగనున్నది. ఈ నేపద్యంలో శృంగేరి పీఠాధిపతి ప్రతినిధులు మంగళవారం ఆయా ఏర్పాట్లను సింగరకొండలో పరిశీలించారు .ఈ సందర్భంగా ఆలయ ఎసి తిమ్మానాయుడు, ఆలయ వేదపండితులు, పూజారులు శృంగేరి పీఠాధిపతి ప్రతినిధులకు మహాకుంభాభిషేక ఏర్పాట్లను వివరించారు. ఆనంతరం వీరిని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహింప చేశారు. ప్రతినిధులకు ఆలయంలో పూజలు అనంతరం తీర్ద ప్రసాదాలను, ఆశీర్వచనాలను అందజేశారు.

## నేడు పానెం పర్యటన వివరాలు

**అద్దంకి ,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి బుధవారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు.ఉదయం 10గంటలకు అద్దంకిలోని పార్టీ కార్యాలయంలో నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో వుండనున్నారు. ఉదయం 11గంటలకు అద్దంకి మండల వైసిపి కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి మాతృమూర్తి గుజ్జుల వెంకటసుబ్బమ్మ దశదిన కార్యక్రమ సందర్భంగా చిన్న కొత్తపల్లి వెళ్ళి ఆ కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఘనంగా గార్లపాటి జన్మదిన వేడుకలు

- సింగరకొండలో ప్రత్యేక పూజలు - ఆయన సతీమణిచే చాంబర్ గది ప్రారంభం
- కేక్ కటింగ్, గార్లపాటికి పలువురు శుభాకాంక్షలు





**అద్దంకి ,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
భాస్కర్ సప్లైయిర్ అధినేతి గార్లపాటి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం సింగరకొండ లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం అన్నాక్యాటిన్ సమీపంలోని భాస్కర్ సప్లైయిర్స్ వ్యాపార సంస్థ భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చాంబర్‌ను శ్రీనివాసరావు సతీమణి శివ కుమారి ప్రారంభించారు. అనంతరం ఆసంస్థలో పనిచేస్తున్న సిబ్బందితోపాటు గార్లపాటి మిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య శ్రీనివాసరావు జన్మదిన కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోకూరి శ్రీనివాసరావుతోపాటు గుప్తా, జాన్, శ్రీనివాసరావుతోపాటు పలువురు శ్రేయోభిలాషులు, మిత్రులు వున్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో గోశాలకు తవుడు బస్తాలు వితరణ



**అద్దంకి ,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో అమృతాహారం క్యాంటిన్ యజమాని మంగారావు మరియు రోటరీ మిత్రుల సౌజన్యంతో మంగళవారం విశ్వభారతి రోడ్డులోని హరి హర గోశాలకు 7తవుడు బస్తాలు వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు,. ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాస రావు, మంగారావు, కురిచేటి చిన్ని గోశాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు మహిళల జీవనోపాధి పెంపునకు ప్రణాళిక



**తాళ్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
పొదుపు సంఘాలలోని సభ్యుల జీవనోపాధి పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ టి.నారాయణ అన్నారు. మండలంలోని శివరాంపు రంలో జరుగుతున్న ఎస్‌హెచ్‌జీ యాక్షన్ ప్లాన్ 2025-26 సంవత్సరానికి సంఘ సభ్యుల అవసరాలు ఏమున్నాయి, ఎంత అవసరమో అనేదానిపై సర్వే చేయడం జరుగుతుంది. ఈ సర్వేను గ్రామంలోని వీఓఏ, ఎన్యూమరేటర్స్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి పీడీ డీఆర్డీఏ టి.నారాయణ మండలంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీడీ నారాయణ మాట్లాడుతూ సర్వే చేసే ముందు గ్రూపు మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సర్వేపట్ల మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వారి కుటుంబాలకు అవసరమైన జీవనోపాధులను కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సర్వే సమయంలోనే సంఘాల సమావేశాలు నిర్వహణ నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించాలని తెలిపారు. గ్రూపులోని పది మంది మహిళలకు సంబంధించిన ముఖచిత్రాలు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం దేవరాజ్, సీసీ మోహన్‌రావు, గ్రామ సంఘ సహాయకురాలు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# పేలుళ్లతో ప్రజలకు తప్పని ఇక్కట్లు



**బల్లికురవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
నామమాత్రపు అనుమతులు కూడా లేకుండా కంకర క్వారీలలో ఇష్టానికి పేలుళ్లు జరుపుతున్న కారణంగా అన్నదాతలు తీవ్ర ఇక్కట్లు పడుతన్నారు. మహాకూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ది పనులకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రహదారుల అభివృద్ది పనులకు కంకరకు గిరాకీ ఏర్పడింది. అయితే మార్టూరు పరిదిలోనిజంగమమహేశ్వరపురం, బొల్లాపల్లి, బల్లికురవ సమీపంలోని సనగొండ, రామాంజనేయపురం, సంతమాగులూరు పరిధిలోని ఏల్చూరు, గురుజేపల్లి ప్రాంతాల్లో అద్దంకి పరిధిలోని ధర్మవరం ప్రాంతాల్లో అత్యధికంగా కంకర క్వారీలు ఉన్నాయి. వీటిలో అనుమతులు ఉన్న క్వారీలు వేళ్ళమద లెక్కపెట్టవచ్చు. ప్రభుత్వ అనుమతులతో పని లేకుండా, ఇష్టరీతిన క్వారీల నిర్వహణ కొనసాగుతుంది. పేలుళ్లకు ఉపయోగించే జిల్లెటైన్ స్టిక్స్, ఇతర పేలుడు పదార్థాలు విక్రయం కూడా యధేచ్ఛగా కొనసాగుతుండటంతో ఇబ్బుముబ్బడిగా కంకర క్వారీలు పుట్టుకొస్తున్నాయి. వీరు నిబంధనలకు పాతర వేస్తూ పేలుళ్లు జరుపుతున్నారు. ఫలితంగా వ్యవసాయ పనుల కోసం పనులకు పొలం వెళ్లే రైతులు, పశువుల కాపరులు, ఎప్పుడు ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందంటూ భయపడుతున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం ఈ అక్రమ పేలుడు పదార్థాల అమ్మకాలను, ప్రభుత్వ అనుమతి లేని కంకర క్వారీలను నిలువరించాలని ప్రజానీకం కోరుతున్నారు.

## బెట్టింగ్ జూదానికి అలవాటు పడి..

- తండ్రి తిట్టాడని కొడుకు ఆత్మహత్య



**మార్కాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
బెట్టింగ్ వ్యసనానికి అలవాటు పడి యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మార్కాపురం పట్టణంలోని సాయిబాలాజీ థియేటర్ రోడ్డులో సోమవారం రాత్రి జరిగింది. కే.ఫణీంద్ర(24) అనే యువకుడు తరచూ బెట్టింగ్‌లకు పాల్పడేవాడు. బెట్టింగ్‌లో 15 లక్షలు వరకు పోగొట్టుకున్నాడని, కుమారుడని మందలించిన తల్లిదండ్రులు 15 లక్షల రూపాయల అప్పులు తీర్చారు. తిరిగి ఇటీవల బెట్టింగ్‌లకు మరికొంత అప్పు చేసి లక్ష రూపాయలు నగదు ఇవ్వాలని ఇంట్లో తల్లిదండ్రులను వేధిస్తున్నట్లు తెలిసింది. తండ్రి కుమారుడిని గట్టిగా మందలించడంతో కుమారుడు ఫణీంద్ర, క్షణికావేశంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాపుసంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**మద్దిపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
మద్దిపాడు మండలం గాజులపాలెం గ్రామంలో జర్నలిస్టు తెనాలి శేషగిరిరావు తల్లి తెనాలి లక్ష్మి లన్ క్యాన్సర్‌తో బాధపడుతూ నాలుగో స్టేజిలో ఉండి ఆరోగ్యం క్షీణించడంతో కుమారుడు ఇంటి దగ్గర ఉండి తల్లి ఆరోగ్యం చూసుకుంటున్నందున ఆదాయ వనరులు లేక ఇబ్బంది పడుతున్నానని ప్రకాశం జిల్లా కాపు సంఘం కార్యాలయానికి తెలియజేగా ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం గాజులపాలెంలో జర్నలిస్టు శేషగిరిరావుకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని కుమారుడు తెనాలి శేషగిరిరావు ని అడిగి తెలుసుకుని, దగ్గరుండి జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేసి, వారికి కాపు సంఘం ఉపాధ్యక్షుడు మరియు దాత నరహరి సాంబయ్య చేతుల మీదుగా అనారోగ్యంతో ఉన్న తెనాలి లక్ష్మికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తంజాపూరి శ్రీనివాసమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యుడు లింగిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డ్వామా పీడీ



**కొనకనమిట్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
మండల కేంద్రం కొనకనమిట్లలో ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న ఫారంపాండ్ పనులను మంగళవారం డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ జోసఫ్ కుమార్ తనిఖీ చేశారు. పనులు చేస్తున్న తీరు తెన్నులపై ఆరా తీశారు. పనులు దగ్గర సౌకర్యాలు గురించి అడిగి తెలుసు కున్నారు. పనులు అడిగిన వారందరికి పనులు కల్పించాలని సూచించారు. వీరితో పాటు ఏపీవో బులెన్‌రావు, టీఏ, ఎఫ్‌ఏలు ఉన్నారు.

## జాతీయ స్థాయి చిత్రలేఖనం, పోటీల్లో వెలుగొండ

### గురుకుల చిత్రకళ ఉపాధ్యాయునికి ఉత్తమ అవార్డు





**కొనకనమిట్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
జాతీయ స్థాయిలో విజయవాడలో వికసిత్ భారత్ లో డ్రీమ్ ఆర్ట్ వర్క్స్, అటవీ శాఖ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ వారు సంయుక్తంగా ఈ నెల 5 న మన ప్రకృతిని మనం కాపాడుకుందాం అనే అంశంపై జాతీయ స్థాయి చిత్ర కళాకారులకు వన్డే స్పాట్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో 130 సీనియర్లు, యువ చిత్రకారులు పాల్గొన్నారు. ఆ పోటీలలో వెలుగొండ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం చిత్రకళ ఉపాధ్యాయులు కొమ్ము ప్రసాదరావు వేసిన చిత్రలేఖనం, పెయింటింగ్‌కు ఉత్తరం అవార్డు, ప్రశంస పత్రం లభించింది. స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ డైరక్టర్ డాక్టర్ రమేష్ కొండ చేతుల మీదుగా అవార్డును, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జాతీయ స్థాయిలో చిత్రలేఖనం పెయింటింగ్లో అవార్డు పొందిన చిత్రకళ ఉపాధ్యాయులు ప్రసాదరావుకు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, అభినందనలు తెలిపారు.

## స్టార్టప్ ఇంక్యుబేటర్ టీ హబ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
దేశంలోనే అతి పెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టీ హబ్‌ను ఎమ్మెల్యేఏలూరి సాంబశివరావు మంగళవారం సందర్శించారు. మాదాపూర్‌లో అత్యున్నత ప్రమాణాలతో అధునాతన సౌకర్యాలతో దీని నిర్మించారు.

## గుంతలమయం అడుగుకో గుంత.. ఆదమరిస్తే అంతే



**మద్దిపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
అడుగుకో గుంత ఆదమరిస్తే అంతే సంగతులు వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. మద్దిపాడు మండలం తెల్లబాడులో అడుక్కోగుంత మలుపులు వద్ద సుమారు అర కిలోమీటర్ రోడ్డు పాడైపోయింది. పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి వాహనాలు నడపలేని పరిస్థితిగా తయారైంది. ఒక గుంటను తప్పించబోయి మరో కుంటలో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని రోజుల క్రితం గుంత తప్పించబోయి ప్రమాదాలకు గురై గాయాలపాలయ్యారు. ఇటీవల గుంతలో పడి ఇలపావులూరుకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. రాత్రి సమయాల్లో వాహనదారులకు వీధిలైట్లు వెలగకపోవడం తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఆ గుంటలో ఎదురొచ్చే వాహనాలు లైటింగ్‌కు కనపడక ప్రమాదాలకు గురై వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు ప్రాణాలు పోతున్న అధికారులు పట్టించుకోరా అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. తెల్లబాడు రోడ్డులో 3గంటలు ఉండటం ప్రమాదాలకు నెలవుగా మారాయి. తెల్లబాడులో రోడ్డు మలుపు ప్రమాదాలకు పిలుపుగా మారింది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పట్టించుకుని రోడ్డు గుంటలను మరమ్మత్తులు చేయించాలని ప్రజలు అంటున్నారు. వెల్లంపల్లి నుంచి తాళ్లూరు వరకు వెళ్లే వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఎన్ని సార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## 11న యోగప్రసన్నాంజనేయస్వామి వార్షిక తిరునాళ్ల



**బల్లికురవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
ఈనెల 11వ తేదీన మండలంలోని కూకట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వేంచేసి ఉన్న బొగ్గులకొండ యోగ ప్రసన్నాంజనేయస్వామి 48వ తిరునాళ్ల మహోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ తాళ్ల శివ శంకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక విద్యుత్ ప్రబలు ఏర్పాటు చేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ కళాకారులతో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్ధప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా సీతారాముల రథోత్సవం




**కొనకనమిట్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
మండలంలోని గొట్లగట్టు, చినమనగుండం గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతారాముల వారి రథోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి మంత్రోచ్ఛరణతో పూజలు నిర్వహించారు. రథచక్రాల కింద గుమ్మడికాయలు ఉంచి, కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఆ గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. జైశ్రీరామ్ అంటూ రథాలను లాగేందుకు పోటీపడ్డారు. తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ బృందం



**సంతనూతలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండల పేర్నమిట్ట పరిధిలోని 86,89,95,96,97 పోలింగ్ కేంద్రాలలో 1200 ఓట్లు కంటే అధికంగా ఉండటంతో అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు నిమిత్తం మంగళవారం సంతనూతలపాడు తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మీతో కూడిన బృందం పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో 1200 ఓట్లు కంటే అధికంగా ఉండటంతో వీటిని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు వతసలుపై బీఎల్‌ఓలతో తహశీల్దార్ ఆదిలక్ష్మి ప్రత్యేకంగా చర్చించారు. ఈసందర్బంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలను తహశీల్దార్ ఆదిలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి చిన్నారులతో ఆమె మాట్లాడారు. అదనపు ఓట్లకు సంబంధించి త్రేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుపై తహశీల్దార్ చర్చించారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అదనపు పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల సమస్యలపై స్థానికులతో కలిసి తహశీల్దార్ ఆదిలక్ష్మితో మాట్లాడారు.

## అన్నా క్యాంటీన్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన టీడీపీ బృందం



**సంతనూతలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సూచనల మేరకు ఒంగోలులోని ఓల్డ్ రిమ్స్, పవర్ ఆఫీసు ప్రాంతాల్లో కొనసాగుతున్న అన్నా క్యాంటీన్లను ఒంగోలుమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ, త్రోవగుంట హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ చిరంజీవి తదితరులు మంగళవారం పరిశృలించి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. భోజన సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రతపై వారు సమీక్షించారు. టీడీపీ బృందం ఆయా అన్నా క్యాంటీన్లో భోజనాన్ని రుచి చూపి సంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం ఐదు రూపాయలకి క్వాలిటీ భోజనాన్ని అందిస్తున్నట్లు టీడీపీ నేతలు శ్రీనివాసరావు, మురళికృష్ణలు పేర్కొన్నారు.

## జెపిచెరువులో నీటి సమస్య తక్షణమే పరిష్కరించాలి

- ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తాం
- సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసి ప్రశ్నకు ఎంపిడిఓ సమాధానం




**రాచర్ల, ఏప్రిల్ 8 ,ప్రభాతవార్త**
మండలంలోని జెపిచెరువు గ్రామంలో త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని జెపి చెరువు ఎంపిటిసి సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు కోరగా స్పందించిన ఎంపిడిఓ ఎస్.వెంకటరామిరెడ్డి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని అతనికి హామీ ఇవ్వడం జరిగింది. మండల ఎంపిడిఓ కార్యాలయ సమావేశం హాలులో ఎంపిపి షేక్ ఖాశింబి అధ్యక్షతన మంగళవారం మండలసర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే సమావేశం దృష్టికి తీసుకురావాలని కోరగా స్పందించిన ఎంపిటిసి జెట్టి తమ గ్రామంలో ఏర్పడ్డ నీటి సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యపై ఎంపిడిఓ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్రీనివాసులును వివరణ కోరగా నీటి సమస్య వాస్తవమేనని, కొన్ని బోర్లు పనిచేస్తున్నాయని భూగర్భజలాలు అడుగంటడంతో ఆశించిన స్థాయిలో ఆ బోర్లలో నీళ్ల రావడం లేదని మరికొన్ని బోర్లు మరమ్మతులకు గురయ్యాయని వాటిని మరమ్మత్తులు చేయిస్తున్నామని మరికొద్ది రోజుల్లోనే నీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపిడిఓ మాట్లాడుతూ జేపిచెరువులో నీటి సమస్య కొద్దిరోజుల నుండి తన దృష్టికి కూడా వచ్చిందని ఆ సమస్య వెంటనే పరిష్కరించాలని పరిష్కారం కాని పక్షంలో ట్యాంకర్ల ద్వారా నీరు అందించడం లేదా కొత్తబోర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం ఏదో ఒకటి చేయాలనినీటిసమస్య అనేమాట రాకుండా చూసుకోవాలని ఆయన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారిని ఆదేశించారు.

### రంగారెడ్డిపల్లెలో విద్యుత్ సమస్య పరిష్కరించాలి : వైస్ ఎంపిపి ఈదుల సుజాతమ్మ

రంగారెడ్డిపల్లెలో విద్యుత్ సమస్య ఉందని వైస్ ఎంపిపి ఈదుల సుజాతమ్మ సభ దృష్టికి తీసుకురాగా స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ కె బాలగురవయ్య సమాధానం ఇస్తూ అక్కడ మైనర్ విద్యుత్ సమసనయ ఉందని దానిని వెంటనే పరిష్కరిస్తామని కొన్ని అనివార్య కారణాల వలన సమస్య పరిష్కారం కొద్దిగా ఆలస్యమైందని అన్నారు. పాలకవీడు సర్పంచ్ షేక్ లతీఫ్ మాట్లాడుతూ అనుములవీడు ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్య ఉందని ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారం కావాలంటే కాలనీలో పైప్‌లైన్ నిర్మాణం చేపడితే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలుపగా స్పందించిన ఎంపిడిఓ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషిచేస్తామని, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి కూడా ఈ సమస్యను విన్నవించి ఆయన సహకారంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే గ్రామాల్లోని సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,సంబంధిత అధికారులతో కలిసి చర్చించుకొని సమన్వయంతో వాటి పరిష్కారానికి కృషి చేసుకోవాలని ఇంకా పెద్ద సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు తెలియజేసి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మిగిలిన సభ్యులు ఎవరు కూడా ఎలాంటి సమస్యలు లేవనెత్తకపోవడంతో ఈ సమావేశాన్ని ఇంతటితో ముగిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి చిట్టెంఎలిశమ్మ, అనుముల పల్లి ఎంపిటిసి సభ్యురాలు యేలెం వెంకట రాజేశ్వరి, కాల్వపల్లి సర్పంచ్ మీనిగె వెంకట నారాయణమ్మ, సత్యవోలు సర్పంచ్ చెరుకుపల్లి బాలీశ్వరమ్మ, అధికారులు విద్యాశాఖ అధికారి ఏ.కోటేశ్వరరావు, వ్యవసాయశాఖ ఏఓ షేక్ అబ్దుల్ రఫిక్, విద్యుత్‌శాఖ ఏఈ కె బాలగురవయ్య, వైద్యాధికారులు డాక్టర్ కె కమలాదేవి, డాక్టర్ షేక్ ఖాదర్ బాష,వెలుగు కార్యాలయ ఏపిఎం పి రమేష్ బాబు,ఉపాధిహామీ ఏపిఓ ఆర్.మహాలక్ష్మి, గృహనిర్మాణ శాఖ ఏఈ బి.పోలయ్య, ఉద్యానవన శాఖ అధికారిని విష్ణుప్రియ, పశువైద్యాధికారి డాక్టర్ డి.హరిబాబు,పంచాయితీరాజ్ ఏఈ ఈ రంగస్వామిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం వసంతకుమారి, పంచాయితీ కార్యదర్శులు వి అనీల్ కుమార్, ఏవి సురేష్,కె.శివరామకృష్ణ, బి.బాలస్వామి, జి.ప్రతాపరెడ్డి,ఎం.శిరీషాదేవీ, జె.వీరగురుడు, ఎం.వి.నాయక్, టి.గణేష్, వైఎస్‌జిరంగనాయకులు,జి.సరస్వతిదేవీ,టి.గురునాధ్ రెడ్డి,కె.నారాయణస్వామి,విష్ణువర్ధనాచారి, కార్యాలయ సిబ్బంది ఓవిఎస్ కుమార్,రాజ్‌కుమార్, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశానికి అండదండగా ఉన్న దొనకొండను మర్చిపోను

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



**దొనకొండ,ఏఫ్రిల్ 8,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దొనకొండలో మంగళవారం జరిగిన తెలుగుదేశం పార్టీ మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశంలో దరిశి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ కార్యకర్తల బలమే నా బలగం, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు. కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటాను నీ యొక్క త్యాగాన్ని నేను మర్చిపోను. ముఖ్యంగా దొనకొండ మండల ప్రజలు నాకెంతో అండగా నిలిచారు. గడిచిన ఎన్నికల్లో నేను ఎన్నికలకు ముందు వచ్చిన మీ కుటుంబ బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ తోబుట్టువుగా ఎప్పుడూ లేని విధంగా అత్యంత మెజారిటీని ఇచ్చి నాకు బలాన్ని చేకూర్చారు.మీ ఆదరాభిమానాన్ని నేను మర్చిపోను.. మీకు నేను ఎప్పుడూ అండగా ఉంటాను.నాకు లోకేష్ అన్న స్ఫూర్తి ఓడిన చోటే గెలిచి చూపించాలని ప్రజల హృదయాలను గెలిచిన చోటే గెలుపు గెలుచుకోవాలని పట్టుదలతో ముందుకు వెళుతున్నాను. మీరు చూస్తున్నారు నేను దర్శికి వచ్చి ఏడాది అయింది మన కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అయింది నిరంతరం ప్రజల మధ్య ఉంటున్నాను.మీరు పిలిస్తే వస్తున్నాను మీకు ఆపద వస్తే పలుకుతున్నాను అందుకే దొనకొండ అభివృద్ధి బాధ్యత నేను తీసుకున్నాను. దొనకొండను అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు కట్టుబడి పని చేస్తాను. వలసలను నివారిస్తాను, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తాను. అందులో భాగంగానే సోలార్ పార్కు ఈ ప్రాంతానికి త్యాగలిగాం.ఈ సందర్భంగా మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, విద్యుత్‌శాఖమాత్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు ఈ సమావేశం ద్వారా తెలియజేస్తున్నాను.అదేవిధంగా రోడ్ల అభివృద్ధికి 15కోట్లు నిధులు కేటాయించు కోగలిగాం ఎస్సీ,ఎస్టీ పల్లెల రోడ్లకు మరో ఐదు కోట్లు కేటాయించుకోగలిగాం అదేవిధంగా ప్రధాన రహదారులు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి ఇలా దర్శిని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతానని మీ అందరి సహకారాన్ని కోరుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియజేస్తున్నాను. అందరికీ ఒక్కరోజులో అవకాశాలు లేకపోయినా పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గారు మాట్లాడుతూ మన ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరి చేర్చే వారదులుగా పార్టీ కార్యకర్తలు నిలబడాలని కోరారు.కె.ఎస్.ఎస్. సభ్యులుగా ప్రతి ఒక్కరు నాతోసహా భాగస్వామిలైనప్పుడే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరూ పార్టీ ప్రతిష్టతకు పాటుపడాలని కోరారు. మన ప్రభుత్వం చేపట్టే పథకాలను ప్రజలకు వివరించాలని లలిత్‌సాగర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు పిల్లి ఓబుల్‌రెడ్డి నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, రమణ యాదవ్, నూనె విజయ కుమారి, మండల వైస్ చైర్మన్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, కందుల నారపురెడ్డి, చంచయ్య, మండల ఐ.టిడిపి కన్వీనర్ చౌదరి మరియు వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దొనకొండలో ప్రజాదర్బార్ కార్యక్రమం



**దొనకొండ,ఏఫ్రిల్ 8,ప్రభాతవార్త**

ప్రజల సమస్యపై క్షేత్రస్థాయిలో తక్షణమే పరిష్కరించేందుకు దొనకొండ మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రజా దర్బార్లో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, దొనకొండ మండల తాహసిల్దార్ బి.రమాదేవి, దొనకొండ మండల అభివృద్ధి అధికారి ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు, ప్రకాశం జిల్లా దొనకొండ లో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి మరియు మండల అధికారులతో సమావేశమై ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ముందుగా శ్రీ విద్యానికేతన్ స్కూల్‌ను సందర్శించి కరస్పాండెంట్ సురేష్‌బాబుతో మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు . కరస్పాండెంట్ సురేష్‌బాబు దంపతులు వారిని సన్మానించారు. తదుపరి స్కూల్ యానివర్సరీ డే లో భాగంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసలు చెబుతూ మెమొంటో బహుకరించడమైనది అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమానికి పాల్గొన్నారు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు తరలివచ్చి వారి వారి సమస్యలను విన్నవించుకోనడమైనది వేసవికాలం నీటిఎద్దడిపై పలుసమస్యలనుఆర్డబ్ల్యూఎస్ సిబ్బందికి తెలియజేశారు .అనంతరం విద్యుత్‌శాఖ మరికొన్ని అర్జీలు రాగా రెవెన్యూ శాఖ సంబంధించి మరి కొన్ని అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు మరి ముఖ్యంగా ముస్లిం మైనార్టీ షాదీ ఖానా బిల్డింగ్ నిర్మాణం కొరకు ఏర్పాటు చేసి నిధులు లేక ఆపిన తరుణంలో మళ్లీ పునర్నిర్మాణం కొరకు అర్జీలు షేక్ మక్బుల్ అహ్మద్ ఇవ్వటమైనది ప్రతి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ ద్వారా ప్రజాదర్బార్లో ప్రజా వేదికగా జరిగిన ఈ సమస్యలను ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ గత ప్రభుత్వం టైంలో సంక్షేమములు అందరికీ అందలేదంటూ ఎన్డీఏ కూటం ప్రభుత్వంలో ప్రజలందరికీ అందే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఇందులో భాగంగానే ప్రజాల సమస్యలను తీర్చేందుకై ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలియజేశారుఈ కార్యక్రమంలో మండలంలోని అన్నిశాఖల అధికారులు హౌసింగ్‌శాఖ,విద్యుత్‌శాఖ,రెవెన్యూశాఖ ఆర్‌డబ్ల్యూఎస్,సర్పంచులు,ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులునాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## పెద్దదోర్నాలలో క్షుద్రపూజలు కలకలం

**- భయాందోళనలో ప్రజలు**



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దదోర్నాల శ్రీశైలం రోడ్డులో పెద్ద బ్రిడ్జి సమీప పొలంలో క్షుద్ర పూజలు చేసిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. అక్కడ నీలం రంగు బొమ్మ, బొట్టు సామాగ్రి, నిమ్మకాయలు దర్శనమిచ్చాయి. దీంతో పెద్దదోర్నాల పట్టణంలో ఈ సంఘటన కలకలం రేపింది. వాస్తవానికి క్షుద్ర పూజలు హానికరమైన లేదా ఇతరులకు నష్టం కలిగించే ఉద్దేశంతో చేసే పూజలను మంత్ర తంత్రాలకు సంబంధించిన పద్ధతులకు ఉపయోగించబడేవి. పెద్దదోర్నాలలో ఇటీవల సాధువులు సన్యాసులు మంత్రగాళ్లు తతుక్కున మెరుస్తున్నారు. రాత్రులు ఏదో ఒక లాడ్జిలో లేదా వారికి వసతి ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో తల దాచుకొని అర్ధరాత్రి క్షుద్రపూజలు చేస్తూ వెళ్తున్నట్లు విమర్శలున్నాయి. భక్తి పేరుతో కొందరు వారినిఆశ్రయించి గుప్త నిధులు వెలికి తీసే ఉద్దేశంతో పాడుబడిన దేవాలయాలు, లేదా నల్లమల అరణ్యంలో కొన్ని ప్రాంతాలలో, దేవత విగ్రహాలు ఉన్న ప్రాంతంలో పరిశోధించి గుప్త నిధులను తవ్వుతూరనేది ఇక్కడ చర్చించుకుంటున్నారు. మరి కొందరు ఇక్కడ పీడ పిశాచాలు ఒంట్లో ఆవహించాయని, అమ్మవారు పూనకం వచ్చిందని తాయత్తు కట్టి నిమ్మకాయలు పిండితే దెయ్యాలు పోతాయని నమ్మబలుకుతున్నారు. మరొకరు బొట్టు పెడితే నీకు పట్టిన దరిద్రం పోతుందని మనుషుల బలహీనతను ఆసరాగా చేసుకుని అంత్రాలు(తాయత్తులు) కడుతున్నారు. ఇది ఇలా ఉంటే మంగళవారం క్షుద్ర పూజలు చేసిన దాఖలాలు వెలుగు చూడడంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు.ఏదీ ఏమైనప్పటికి భక్తి పేరుతో ఇక్కడ రకరకాల పూజలు నిర్వహిస్తున్నారనేది బహిరంగ రహస్యమే.

## గ్రామాల్లో వ్యాధులపై అవగాహన



**వెలిగండ్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

నాగిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హుస్సేన్‌పురం, మొగుళ్ళూరు విలేజ్ హెల్త్ సెంటర్ను ఎన్‌సీడీసీడీ ప్రకాశం జిల్లాటీమ్ వారు దర్శించారు. డాక్టర్ అనిల్ కుమార్ తమ బృందంతో కలిసి సందర్శించి క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. అలాగే బీపీ, షుగర్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైమావతి, డాక్టర్ రంగావారి, ఎంపీహెచ్ఈఓ జి.కృపావరం, హెచ్‌వీ కోటేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ వై.వాణి,సీహెచ్ శాంతి,ఆశాలు, పి.జ్యోతి, ఏఎన్ఎంకుమారి, కరుణాదేవి, బాలకుమారిలు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ స్థితిగతులపై ప్రత్యేక సమావేశం



**గిద్దలూరు, ఏప్రిల్ 8 ,ప్రభాతవార్త :**

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంకట శివరామిరెడ్డి, గిద్దలూరు తహశీల్దార్ ఆంజనేయరెడ్డి అధ్యక్షతన మంగళవారం పోలింగ్ స్టేషన్ల స్థితిగతులపై పలు పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధుల నుండి వచ్చే వినతులు మరియు పోలింగ్ స్టేషన్ స్థితిగతులపై మీ దృష్టికి వచ్చినట్లయితే వాటిని తమకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, అధికారులు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాటు చేయండి

**- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



**రాచర్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండలంలోని జెపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో ఈ నెల 12వ తేదీ నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగస్వామి దేవస్థానంలో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి బ్రహ్మోత్సవాల నిర్వహణ, వాటి విజయవంతానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నందున ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతోపాటు పోలీస్, రెవెన్యూ, అటవీశాఖ, విద్యుత్ శాఖ, వైద్యశాఖ, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ తదితర శాఖల అధికారులు వారివారి శాఖలకు సంబంధించి ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకొని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక కృషి చేద్దామని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారం అందించుకొని ప్రజల సహకారంతో బ్రహ్మోత్సవాల విజయవంతమే ధ్యేయంగా కలిసి పనిచేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వామివారిని దర్శించుకునేందుకు బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించే విషయంలో భక్తులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం నఉండి పూర్తయ్యేంతవరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా తమ విధులు నిర్వహించి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని తెలిపారు. భక్తులు, ప్రజలు బ్రహ్మోత్సవాల విజయవంతానికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య, గిద్దలూరు డిఎఫ్ఓ వెంకటరామిరెడ్డి, రేంజ్ అధికారి వంశీకృష్ణకుమారి, ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్రశేఖర్, గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య, రాచర్ల మండల తహశిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, ఎస్సై పి కోటేశ్వరరావు, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కటిక యోగానంద్, టిడిపి నాయకులు జెట్టి వెంకటేశ్వర్లు, కన్నసాని గోపాల్ రావు, బొల్లవరం ఆదినారాయణ, టి రవికుమార్, జనసేనా మండల అధ్యక్షులు పుట్ట బాలకృష్ణ, ఆలయ అర్చక స్వాములు ఏవి రంగాచార్యులు, సత్యనారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది సంద్రా రాజేశ్వరరావు, దండు రాంబాబు, సంకుల లక్ష్మయ్య, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్త్రీలు గర్భంతో ఉన్నప్పుడు ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలి

**- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వసంతకుమారి**



**రాచర్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

స్త్రీలు గర్భంతో ఉన్నప్పుడు ఆరోగ్య సూత్రాలు తప్పకుండా పాటించాలని క్లస్టర్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.వసంతకుమారి అన్నారు. రాచర్ల-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ పక్షోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంక్షేమం కోసం పోషణ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా మన మండలంలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. ముందుగా అంగన్ వాడీ కార్యకర్తలతో గర్భిణీ స్త్రీలతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు పోషణ పక్వాడ్ కార్యక్రమాలు జరుగుతాయని అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు గర్భిణీ స్త్రీలను గుర్తించి ఈ కార్యక్రమంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. గర్భవతులలో రక్తహీనత కలిగిన వారిని గుర్తించి వారికి ఐరన్ టాబ్లెట్లు అందించాల్సిన అవసరం ఉందని గర్భిణీ స్త్రీలు 10కేజీల నుండి 12కేజీల వరకు బరువు పెంచుకోవలసిన ఆవశ్యకతను వారికి తెలపాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ద్వారా మంచి ఆరోగ్యం పెరుగుదల కలుగుతుందని పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం పోషక విలువలను పెంచుతుందని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన గర్భవతులకు ఆరోగ్యానికి సంబంధించి ఆమె పలుసూచనలు సలహాలు ఇవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాలు,గర్భవతులు,స్థానికమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య



**కొండపి, ఏప్రిల్ 8 ,ప్రభాతవార్త**

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన, మెరుగైన విద్య అందుతుందని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రవీంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండలం లోనికె.ఉప్పలపాడు మహిళాజూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థినీలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను అందజేశారు.ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థినీలకు భద్రత, భరోసాతో విద్యనంది స్తున్నామన్నారు. విద్యార్థినీలకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని అన్నారు. కళాశాలలో మొదటి సంవత్సరానికి ఎంపిసి, బైపిసి, ఇంగ్లీష్ మీడియం అడ్మిషన్లు జరుగుతున్నవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌కు అనుగుణంగా రైతులు వేలానికి బేళ్లను తెచ్చుకోవాలి



**కొండపి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మార్కెట్‌కు అనుగుణంగా రైతులు వేలానికి బేళ్లను తెచ్చుకోవాలని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక వేలం కేంద్రాన్ని ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ రైతులు మార్కెట్‌కు అనుగుణంగా పొగాకును తెచ్చుకొని అమ్మకాలు చేసుకోవాలన్నారు. మండేలలో మగ్గిన పొగాకు బేళ్లు కట్టుకొని అమ్మకానికి తీసుకొని రావాలని సూచించారు. రైతులు ఇప్పుడున్న మార్కెట్ ధరలను పరిశీలించి ఖర్చులు పెంచుకోకుండా పొగాకు సాగు ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. వచ్చే సంవత్సరానికి రైతులు పొగాకు బోర్డు వారు సూచించిన ఆథరైజ్డ్ ఏరియాకు కట్టుబడి ఉండాలని బోర్డు అనుమతించిన మేర వరకే పొగాకును సగా చేయాలని అన్నారు. రైతులు వేలానికి తీసుకొని వచ్చిన బేళ్ల అన్నింటిని నో బిట్స్ లేకుండా కొనుగోలు చేయాలని వ్యాపారులకు సూచించారు. వ్యాపారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రైతులు పండించిన పొగాకు అంతటినీ మంచి సరాసరి ధరతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇన్చార్జి దివి వేణుగోపాల్, రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు, ఐటిసి లీఫ్ మేనేజర్ శివకుమార్, ప్రవీణ్, వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్, బోర్డు సిబ్బంది, రైతులు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రామాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ప్రారంభం



**తాళ్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండలంలోని విఠలాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల 9వ తేదీన ప్రారంభమై 13న ఆదివారం ఉదయం 8.34గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరగనుంది. దీనికి సంబందించి ఆలయ ప్రాంగణంలో 9వ తేదీ నుంచి కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. 9వ తేదీన పుణ్యహవచనం, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్ఠ కుంభ స్థాపనము, మండపారాధన, ప్రతిష్టమూర్తుల గ్రామోత్సవం నిర్వహించ బడుతుందని, 10న హోమం, విష్ణు సహస్రనామ పారాయణం ఉందని 11న నూతనమూర్తుల షోడశ కలశ అలంకారం జరగనుందని 12న ధ్యాన్యాదివాస శయ్యదివాసములు నిర్వహించబడతాయని తెలిపారు. 13న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. భారీగా అన్నదానం జరుగుతుందని తెలిపారు.

## తిరునాళ్ల గోడపత్రికను ఆవిష్కరించిన గొట్టిపాటి లక్ష్మీ



**తాళ్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పుగంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీగుంటి గంగ భవాని అమ్మవారి తిరునాళ్ల ఈ నెల 14వ తేదీన జరగనుంది. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గుంటి గంగ భవాని అమ్మవారి 100వ వార్షికోత్సవ తిరునాళ్ల జాతరఆహ్వాన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుంటుపల్లి వాసుబాబు, చైర్మన్ కొసనా గురుబ్రహ్మ, నాయకులు సానే సురేష్; దారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నామికేవాస్తిగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**- ఉపాధి అవినీతిలో అధికారులు, సిబ్బంది మిలాఖత్**

**- అంతా డొల్లతనంగా సాగిన అధికారుల తనిఖీ సభ**

**- అడుగడుగునా అసహనం వ్యక్తం చేసిన పిడి జోసఫ్ కుమార్**



**యర్రగొండపాలెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదికలో తప్పుల తడకగా మస్టర్ల నిర్వహణ, అదేవిధంగా ఫీల్‌అసిస్టెంట్‌లు మరియు సిబ్బంది నిర్లక్ష్య ధోరణి బయటపడిన వైనంపై పిడి జోసఫ్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. యర్రగొండపాలెం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం జిల్లా పిడి జోసఫ్ కుమార్, అడిషనల్ ఎస్‌ఆర్‌పి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ బండారు శ్రీనివాసరావు, ఇతర అధికారులతో కలిసి ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. 1 మార్చి 2023 నుండి 31 మార్చి 2024వరకు మండలంలోని 18గ్రామ పంచాయితీలలో జరిగిన ఉపాధిహామీ పనులపై అధికారుల బృందం సామాజిక తనిఖీ నిర్వహించిన విషయం విధితమే. యర్రగొండపాలెం మండలంలోని పలు పంచాయితీలలో చాలావరకు మస్టర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడం, కొట్టివేతలు, వైట్నర్ ఉపయోగించడం, సంతకాలు లేకపోవడం, పేమెంట్ జరిగినట్లు ఉండటంపై పిడి జోసఫ్ కుమార్ మండిపడ్డారు. కొందరు సిబ్బంది నివేదికలలో రాసిన రాత అర్థం కాకపోవడంతో కోపోద్రిక్తులైన పిడి అర్థమై అర్థం కాకుండా కోడ్ లాంగ్వేజ్ రాసుకుంటే అధికారిగా నాకు అర్థం కావాలి కదా అంటూ నిలదీశారు. సామాజిక తనిఖీలో మొక్కల బొక్కలు, మస్టర్ల తప్పులు, అడుగడుగునా జరిగిన అవినీతి లేవదీస్తూ పద్ధతి మార్చుకోకపోతే ఇంటికేనంటూ హెచ్చరించారు. చాలాచోట్ల పాస్ ఆర్డర్‌లో అధికారి సంతకం లేకుండానే పేమెంట్‌లు చేసినట్లు ఉండటం, పేస్లిప్ పంపిణీ చేయకపోవడం, నో డిమాండ్ రాయకపోవడం, చనిపోయిన వారి పేర్లకు మస్టర్లు వేయడం లాంటి ఎన్నో తప్పులను నిలదీశారు. ఫోటోలలో మొక్కల తోటలు చూస్తుంటే ఎకరాకు ఒక మొక్క మాత్రమే కనిపిస్తుందని, మిగతా మొక్కలు చనిపోయినట్లు గుర్తించామని అలాంటి లావాదేవీలను నిలిపివేయాలని సూచించారు. అవకతవకలు జరిగిన చోట సరిచేయాలని ఆయన ఆదేశించారు. ఇక్కడి ఈ రికార్డుల గందరగోళం చూస్తుంటే వాస్తవంగా పనులు జరగలేదని తెలుస్తుందని, అందరినీ ఇంటికి పంపించాలి అయితే వాస్తవ రూపంలో అందరినీ పంపిస్తే పనులు జరగవు కాబట్టి వదిలి వేస్తున్నానంటూ నిట్టూర్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ బండారు శ్రీనివాసరావు, భార్యభర్తలైన యర్రగొండపాలెం మండల గిరిజన ఏపిఓ నాగేశ్వరరావు, మండల ఏపిఓ శైలజా, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టిఏలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యా వనరుల కేంద్రం నందు ప్రధానోపాధ్యాయుల సమావేశం



**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

రాష్ట్ర పథక సంచాలకులు సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా డైట్ కళాశాల నుంచి సామ సుబ్బారావు మంగళవారం మండల విద్యావనరుల కేంద్రం మార్కాపురం నందు ప్రాథమిక,ప్రాథమికోన్నత ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు.ఒంగోలు నందు నిర్వహించిన ఎస్ఎల్‌డిపి శిక్షణ కార్యక్రమంనకు సంబంధించి శిక్షణ పూర్తి చేసినటువంటి ప్రధానోపాధ్యాయుల నుండి శిక్షణకు సంబంధించిన ఫీడ్ బ్యాక్‌ను ప్రశ్నావళి ద్వారా సేకరించడమైనది. ఈ సమావేశానికి ఎంఈఓలు బి రామదాసు నాయక్, కె శర్వాణి, మార్కాపురం మండల ప్రధానోపాధ్యాయులు అందరు హాజరైనారు.

## విత్తనాల కొనుగోలు సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

**- ఏవో వై విజయభాస్కర్ రెడ్డి**



**గిద్దలూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ప్రస్తుతం చిక్కుడుపంట సాగు చేయడానికి రైతులందరూ సన్నద్ధమవుతున్నారు కాబట్టి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని గిద్దలూరు మండల వ్యవసాయాధికారి యేరువా విజయభాస్కర్ రెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు. లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో రైతులు విక్రయదారుని వద్ద బిల్లులు తప్పనిసరిగా పొందాలని తెలియజేశారు. ఒకవేళ మొలక శాతం తక్కువగా వచ్చినప్పుడుకానీ, పూత దశలో పూత రాకపోయినా, కాయలు సరిగ్గా రాకపోయినా సంబంధిత డీలర్ (విక్రయదారుడు) మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని కావునా రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రశీదు పొందాలని, ఎక్కడైనా రశీదు ఇవ్వని యెడల తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి


**- మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**



**సీఎస్‌పురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుడ్యానికి ఎంతో దోహదపడతాయని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా 22వ ఆర్‌సీసీ క్రికెట్ పోటీలను మంగళవారం తిలకించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. పోటీలలో ప్రథమ బహుమతి రూ.50,116లు, కదిరి ప్రకాష్‌రావు అండ్ బ్రదర్స్, ద్వితీయ బహుమతి రూ.30,116లు మునగల ప్రవీణ్ కుమార్‌రెడ్డి, తృతీయ బహుమతి రూ.20,116లు కదిరి రత్నం, చతుర్ధ బహుమతి రూ.10,116ఇరగని చలపతిరావు సమకూర్చారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని సీఎస్‌పురంకు చెందిన లక్కీ లెవెన్, ద్వితీయ బహుమతిని సీఎస్‌పురంకు చెందిన చింటూ పాంథర్స్ టీం, తృతీయ బహుమతి శీలంవారిపల్లి కు చెందిన ఎస్ఎస్ఎంబీ లెవన్స్, చతుర్ధ బహుమతి యుఎస్‌కే ఉదయగిరి టీమ్‌లు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కదిరిబాబురావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆర్‌సీసీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీరామనవమి పండుగకు క్రికెట్ పోటీలు నిర్వహించడం వల్ల యువత చెడు వ్యసనాల భారిన పడకుండా ఎంతో దోహదం చేస్తాయన్నారు. క్రికెట్ పోటీలు యువకుల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎంతో చక్కగా క్రికెట్ పోటీలు నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాష్‌రావు, కదిరి పార్థసారధి, ఉప సర్పంచ్ టి.బాబురావు, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, ఇరగని చలపతిరావు, మూరం కాశిరెడ్డి, కదిరి రత్నం, కదిరి నరసింహం, శీలం మాధవరెడ్డి, మునగల వెంకటేశ్వరరెడ్డి, పిడుగు హరినారాయణ, షేక్ నాయబ్ రసూల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన




**మద్దిపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

సీపీఎం మద్దిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని మద్దిపాడు బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంచి ప్రజలపై భారాలు వేస్తుందని అన్నారు. అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతున్నప్పటికి పెట్రోల్ డీజిల్‌పై రూ.2 పన్ను పెంచారని అన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పిన అమ్మకు వందనం, మహిళలకు ఫ్రీ బస్సు, నెల నెల రూ.1500లు లాంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఉచిత సిలిండర్ పథకం ద్వారా ఇస్తున్న డబ్బులు సగం మంది లబ్దిదారులకు అందలేదని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మతోన్మాదాన్ని పెద్ద ఎత్తున పెంచటానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారని మంపడ్డారు. బీజేపీ తన మతతత్వ విధానాలను కింద వరకు తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తుందని పార్లమెంట్‌లో వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు తెచ్చి ముస్లిం ఆస్తులపై భవిష్యత్తులో పెత్తనం ప్రభుత్వానికి ఉంటుందనే విధంగా చెప్పున్నారని అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగన్‌మోహన్‌రెడ్డి ముగ్గురు బీజేపీకి అనుకూలంగా వ్యవహారిస్తున్నారని పార్లమెంట్‌లో బీజేపీ ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రంలో మేము క్రిస్టియన్ మైనార్టీల కోసం పని చేస్తామని చెబుతున్నారని మండిపడ్డారు. బీజేపీ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసే విధంగా వ్యవహారిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తానన్న సంక్షేమ పథకాలను అమలు చేయాలని, పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ఉబ్బా వెంకటేశ్వర్లు, కాశీం వెంకటరామిరెడ్డి, అనంతలక్ష్మి, కాకుమాను సుబ్బారావు, రామాంజనేయులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- ఎస్సై మల్లిఖార్జునరావు**



**తాళ్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

గ్రామాల్లో నేరాల నియంత్రణపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావు సూచించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వేసవి రావడంతో దొంగతనం జరిగే అవకాశాలు ఉన్నాయని, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడి డబ్బులు పోగొట్టుకునే వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు సహకారంతో గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్సై మోహన్‌రావు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్త, వ్యవసాయాధికారులు

**ముండ్లమూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని తూర్పుకంభంపాడు గ్రామంలో మొక్కజొన్న పంటలో కల్తీ విత్తనాల ఫిర్యాదు మేరకు కేవీకే హెడ్ అండ్ ప్రిన్సిపల్ సైంటిస్టు రమేష్, ఏఆర్ఎస్ హెడ్, ప్రధాన శాస్త్రవేత్త సంధ్యారాణి, దర్శి ఏడీఏ బాలాజీనాయక్, మండల వ్యవసాయాధికారి ఫారుక్‌లు రైతులను కలిసి మాట్లాడారు. మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. రైతులను ప్రస్తుత పంట దశ వాటిలో సరిగ్గా కండెలు రాని మొక్కల వివరాలను, రైతు సాగు విధానాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి నివేదికను పరిశీలించి వివరాలను ప్రభుత్వానికి వెల్లడించి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆనంద్, గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కుమారుడు త్వరగా కోలుకోవాలి

### - గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



సింగపూర్‌లోని స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్ధిస్తున్నట్లు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ తెలియజేశారు.

## తిరునాళ్ల ఆనందంగా జరుపుకోవడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**దర్శి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**





దర్శి మండలం, రాజంపల్లి గ్రామంలో సోమవారంరాత్రి ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్లమహోత్సవంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ- డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పాల్గొని రాజంపల్లి గ్రామటీడీపీ నాయకులు, కుంచేపల్లి గ్రామ టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలపై ప్రసంగించారు. ఈ సందర్భగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ప్రజలు మన కూటమి ప్రభుత్వ పది నెలల పాలనలో ఆనందంగా స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఎలాంటి కక్షలు, కార్పణ్యాలు లేకుండా గ్రామాలలో మంచి వాతావరణం నెలకొందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విధులు వినాశకర చర్యలు వర్గవైశమ్యాలు కులమతాల విద్వేషాలతో రాష్ట్రం రగిలిపోతుందన్నారు. అందుకు భిన్నంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణన, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతంలో అభివృద్ధి వైపు మన నడక ప్రారంభమైందని, ఐదేళ్ల నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తూ పల్లెల్లో ప్రగతి కోసం నిరంతరం కృషి జరుగుతుందని అన్నారు. దర్శి నియోజకవర్గం అంటే ఆషామాషి నియోజకవర్గం కాదు, అన్ని తెలుసుకొని, అన్నిటికి సిద్దపడి రాబోయే 25 సంవత్సరాలు దర్శి నియోజకవర్గ ప్రజలతో ప్రయాణం కొనసాగించాలని నిర్ణయించుకుని రావడం జరిగింది. కావున మీ అందరి సహకారంతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో కుంచేపలిలన గ్రామ టీడీపీ నాయకులు, రాజంపల్లి గ్రామ టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకటరామయ్య, దామ కృష్ణ, దారం సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

**దర్శి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



దర్శి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మంగళవారం పర్యటించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలుఅడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల సైడు కాలువలు ఏర్పాటు చేసే విధంగా అధికారులకు ఆదేశించారు. వేసవికి ఇబ్బంది లేకుండా మంచినీటి పైపులైన్‌లు ఏర్పాటు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో వార్డు కౌన్సిలర్ దత్తు, దినకర్, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, వర్క్ఇన్‌స్పెక్టర్ దేవ, టీడీపీ నాయకులు ఉన్నారు.

## సానికొమ్ము తిరుపతిరెడ్డి మాతృమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

**దర్శి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**





దర్శిలోని పొదిలి రోడ్డులోగల బాలాజీ వెంచర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త, ఎస్‌టీఆర్ మేనేజింగ్ డైరక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మరణించారు. మంగళవారం వారి నివాసంలో ఎస్‌టీఆర్ తల్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దర్శి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చింతలపూడి శ్రీనివాసులురెడ్డి, కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఉడుముల వెంకటరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, బండి గోపాల్ రెడ్డి, మిల్లర్ బుజ్జి, యోగిరెడ్డి, బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, పాలెపోగు డగ్లస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షుడు బంగారు బాబుకి సన్మానం

**ముండ్లమూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కొండమూడి బంగారుబాబుని మంగళవారం ముండ్లమూరు నాయకులు ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు బాబు కష్టపడే వ్యక్తి అని, కష్టపడే వ్యక్తికి అధ్యక్ష పదవి రావడం మంచి పరిణామం అని ఇలాంటి పదవులు భవిష్యత్తులో మరెన్నో అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘనంగా పూలమాలతో సన్మానించారు. సన్మానించిన వారిలో వేముల మాజీ ఎంపీటీసీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లగట్ల ఈశ్వరచారి, పుచ్చ అచ్చిరెడ్డి, షేక్ పుష్పం, పట్టాన్ రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## చీరాల హోమియో ఫిజిషియన్స్ అసోసియేషన్

**చీరాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



హోమియో ఫిజిషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటరీ కమ్యూనిటీ హాల్ నందు హోమియో పితామహుడు, శాస్త్రవేత్త డాక్టర్ శామ్యూల్ హానిమాన్ జన్మదిన వేడుక రెండు రోజులు ముందుగా రిటైర్డ్ హాస్పిటల్ సూపరింటెండెంట్, ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ సారధ్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ హోమియో మందు చిన్న పిల్లల దగ్గర నుండి, ముసలి వారు వరకు పని చేస్తుంది. వైరల్ వ్యాధులకు, చికెన్ గున్యా, మెదడు వాపు, మలేరియా వ్యాధులకు, చర్మ వ్యాధులకు, మైగ్రేన్ తల నొప్పులు, జ్వరం, విరేచనాలు, మొలలు, ఫిషర్, సమస్యలకు, స్త్రీల పీసీఓడీ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులకు, సయాటికా, స్పాండిలోసిస్,కీళ్ళ నొప్పులకు, మెడ నొప్పులు, మడమ నొప్పులకు అన్ని రోగములకు హోమియోలో చికిత్స కలదు. రోగి శరీర తత్వాన్ని బట్టి మందులు ఇవ్వడం జరుగుతుంది. మందు వేసుకొనే ముందు అరగంట, మందు వేసుకున్న తరువాత అరగంట ఏమి తినకూడదని నియమం ఉంది అన్నారు. అనేక మంది డాక్టర్లు హోమియో వైద్యం ఉపయోగాలు, అపోహలు గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ దేగల శ్రీనివాస్, చందలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్‌బాబు, పోలుదాసు రామకృష్ణ, డాక్టర్ గవీష్, డాక్టర్ మురళీకృష్ణ, ప్రదీప్, డాక్టర్ అశోక్ కిరణ్, వలివేటి మురళీకృష్ణ, శ్రీనివాసబాబు, శ్రీరాం రమేష్, డీవీ సురేష్, జివై ప్రసాద్, ప్రతాప్, నారాయణమూర్తి, డాక్టర్లు, రోటరీ వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ పై సమావేశం

**చీరాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ విషయమై ఆర్డీఓ టి.చంద్ర శేఖర్ నాయుడు ఆద్వర్యంలో రాజకీయ నాయకుల తోటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ 218 బూతుల్లో సౌకర్యాలు, అసౌకర్యాలుబూత్‌లో ఓటర్ల సంఖ్య, కొత్తగా ఓటర్ చేర్పులు,మరణించిన వారిని తొలగించుట, ఇప్పటి వరకు చీరాల నియోజకవర్గంలో 98860 పురుషులు, 104094 మహిళలు, 87 థర్డ్ జెండర్, మొత్తం 202977 ఓటర్లు ఉన్నారని రానున్న కాలంలో ఈ ఓటర్లఉ ఇంకా పెరుగుతారని తదనుగుణంగా పోలింగ్ బూత్‌లు పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలకు ఏదైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ కీర్తి ప్రసాద్, గజవల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ గూడూరు శివరాం ప్రసాద్, సీపీఎం పార్టీ ఎం.బాబురావు, బీజేపీ పార్టీ పింజెల భరణిరావు, తడవత్తి చంద్ర, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ శీలం రవి, బీఎస్పీ పార్టీ భగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మల్లెల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు ఆర్థిక సాయం

**చీరాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



చీరాల మండలం ఓడరేవు పంచాయతీ సమామీ కాలనీ లో నివాసం ఉంటున్న చోడిపల్లి సీత అనే నిరుపేద మహిళ రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉంది. మహిళకు ఇటీవల కాంలో అనారోగ్యంగా ఉందని హాస్పిటల్‌కి వెళ్లి డాక్టర్ చూయించగా డాక్టర్ గుండెకు రక్తప్రసరణ జరగడం లేదు. గుండె ఆగిపోయే పరిస్థితిలాగా ఉంది త్వరగా మీరు డబ్బులు తీసుకొచ్చుకుంటే ఆపరేషన్ చేస్తామని చెప్పగా ఎక్కువ మొత్తంలో డబ్బులు అవసరం అవుతాయని తెలుసుకున్న బాధితురాలు సీత. ఉన్నంతటిలోనే మందులు తీసుకొచ్చుకుని తర్వాత ఆపరేషన్ చేయించుకుంటానని చెప్పి వచ్చేసింది. గత నెలలో మందులు తెచ్చుకోవటానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడినటువంటి బాధితురాలి సమస్యను అరుణాలేశ్వర ఆర్గనైజేషన్ వారి దృష్టికి తీసుకువచ్చిన గోగుశివ అరుణాలేశ్వర ఆర్గనైజేషన్ వారి స్పందించి సభ్యులందరూ సహకారంతో వీఆర్ కనస్ట్రక్షన్ ప్రొప్రైటర్ గోపాలం రామస్వామి, శశికళ దంపతులు చేతుల మీదుగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపాటూరి అనిల్ కుమార్ కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, ఉప్పాల మురళి, చందనం రాజేష్, ఎస్‌కే నజరుల, ఎస్‌కే జిలాని, పాల్గొన్నారు.

## యానాది నాయకులపై చేస్తున్న ప్రచారాలు అవాస్తవం

**వేటపాలెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



వేటపాలెంలోని కొత్తకాలువ ప్రవాహానికి అడ్డుకుని కట్లు కట్టిన అగ్రవర్ణాల వారు చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసిన కట్లు పికివేసిన అధికారులు. అధికారుల మాటలు బేఖాతరు చేస్తూ మరలా యానాదులు సహజ సిద్ధ ఇసురువల వేట చేస్తున్న యానాదుల మత్స్యకారుల పొట్టకొడుతున్న అగ్రవర్ణాల మత్స్యకారులు, కాలువకి అడ్డం ఏర్పాటు చేసిన కట్లు తిసివేసి యానాది మత్స్యకారులకి న్యాయం చేయాలని ఆదివాసి మత్స్యఉత్పత్తిదారులు పరస్పర సహకార సంగం లిమిటెడ్ చీఫ్ కొమరగిరి వెంకటప్రసాద్, ప్రమోటర్స్ చేవూరి నాగబాబు, రాపూరి సుబ్బారావు, చేవూరి ఆనంద్, యానాది సంఘాల మహాకూటమి ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు, యూత్ ఆర్గనైజేర్ గంధళ్ళ నరేష్ కోరటం జరిగింది. చట్టవిరుద్దంగా ఏర్పాటు చేసిన కట్లు పోగొట్టుకున్న అగ్రవర్ణాలు మత్స్యకారులు యానాది నాయకులతో బేరసారాలు సాగించి అది కుదరక లైసెన్సుల కోసం అధిక డబ్బులు వసూళ్లు చేస్తున్నారని యానాది నాయకులపై చేస్తున్న ప్రచారాలు అవాస్తవం అని మీడియా ముఖంగా తెలపడం జరిగింది.

## పోషణ పక్వాడ పక్షోత్సవం కార్యక్రమం

**చిన్నగంజాం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



పోషణ పక్వాడా పక్షోత్సవం కార్యక్రమం మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు కార్యక్రమం చిన్నగంజాం జడ్పీహైస్కూల్ ఆవరణలో ప్రారంభించడమైంది. దీని పోషణ పక్వాడ పక్షోత్సవ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు టీమ్స్‌గా విభజించారు. 1000 రోజుల సంరక్షణ, లబ్దిదారులు స్వయంగా తమంతట తామే పోషణ ట్రాక్టర్లు నమోదు చేసుకునే విధంగా, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించటానికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఈ నాలుగు టీమ్స్‌లను 15 రోజులు పాటు లబ్దిదారులతో అవగాహన కలిగించుట. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కే.వాణిశ్రీ, ఎన్.సుమలత, కే.ఉషాకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## మోడల్ ఇఎపి సెట్

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 21న పేస్ ఇంజినీరింగ్ కళాశాల నందు ఇఎపి మాక్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్రఉపాధ్యక్షులు సిహెచ్ వినోద్, జిల్లా కార్యదర్శి బి.వీరాస్వామి తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవనంలో వారు మీడియాతో మాట్లాడుతూ మోడల్ టెస్ట్ విద్యార్ధులకు ఉపకరిస్తుందని భావిస్తున్నామని, పేస్ ఇంజనీరింగ్ కళాశాల వరకు బస్ ఏర్పాటు చేశామని, ఆసక్తి గల వారు 8328310943, 9490300412 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## నాయిబ్రాహ్మణుల ఉచిత వివాహ వేడుక పక్రియ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పామూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



మే5వ తేదీన ఒంగోలులోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించు నాయిబ్రాహ్మణుల ఉచిత వివాహ పరిచయ కార్యక్రమాన్ని రెండు తెలుగు రాష్ట్రాల నాయిబ్రాహ్మణ సోదరులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని పాటపాటి మధుబాబు, నాదెండ్ల రాఘవ, పొతకమూరి రవిబాబు, పసుపులేటి రఘురామ్‌లు కోరారు. మంగళవారం నాడు ఉచిత వివాహ వేడుక పరిచయ కరపత్రాన్ని పామూరులోని తూర్పువీధి రామాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లి కాని యువతీ, యువకులకు ఈ వేదిక సువర్ణావకాశంగా నిలుస్తుందని అన్నారు. వేలాది మంది వచ్చే ఈ కార్యక్రమానికి వివాహం కావాల్సిన యువతీ, యువకులు వారి తల్లిదండ్రులను తీసుకువచ్చి ఈ వేదిక ద్వారా జంటలు కావాలని వారు కోరారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోదలచిన వారు 8019875140, 9866716394ను సంప్రదించాలని వారు కోరారు.

## ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు

**పామూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



కనిగిరిక నూతనంగా విచ్చేసిన ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్‌ను స్థానిక కార్యాలయంలో మంగళవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని పలు విద్యుత్ సమస్యలపై ఏఈఈ దృష్టికి తీసుకువచ్చారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమస్యల పరిష్కారంలో ముందుంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి విద్యుత్ కష్టాలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించేలా అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మాలు అందించాలని కోరారు. ఎఈ స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఏడీఈ కృష్ణారెడ్డి, రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతు అధ్యక్షులు అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, జిల్లా టీడీపీ నాయకులు సయ్యద్ అమీర్‌బాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, విద్యుత్ కాంట్రాక్టర్ ఒంగోలు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కూలర్‌ను ఏర్పాటు చేసిన మానవత సంస్థ

**పామూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ప్రజా సమస్యలు తీర్చేందుకు మానవత సంస్థ అన్ని విధాల ముందు ఉంటుంది. ఎంతో మంది పేదవారికి వివిధ సహాయ సహకారాలు అందించడమే కాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు మనోధైర్యం కల్పిస్తూ తామున్నామంటూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అనతికాలంలోనే సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారు. రాష్ట్రంలో దాతలు తమ దాతృత్వాన్ని చాటుకుంటూ విస్తృతంగా విరాళాలు అందిస్తున్నారు. మంగళవారం నాడు పోలీసు స్టేషన్ ఎదురుగా రూ.15వేలతో వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకు కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూలింగ్ వాటర్ టీడీపీ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, సీఎస్‌పురం మాజీ అధ్యక్షులు బోయళ్ళ నారాయణరెడ్డి, ప్రముఖ ఆయుర్వేదం వైద్యులు డాక్టర్ గద్దే ఏడుకొండలు, గౌరవ అధ్యక్షులు ఒమేగా విద్యాసంస్థల అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి, మానవత అధ్యక్షులు మెడబలిమి ములసయ్య, వెండిదండి వెంకటేశ్వరరెడ్డి, ఎస్.రంగారెడ్డి, రవి, మాల్యాద్రి, చిన్న, తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కోట వెంకటకృష్ణారెడ్డి, ఎస్.రంగారెడ్డి, సామాజిక కార్యకర్త ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ కుమారునికి గౌరవ డాక్టరేట్ పట్టా

**పామూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



పామూరు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, మండల ఎంపీపీ అయిన గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డిల ప్రథమ కుమారుడు డాక్టర్ నితీష్‌రెడ్డి బెంగుళూరు వైదేహి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ మెడికల్ సెంటర్ నందు ఎంబీబీఎస్ పూర్తి అయి మంగళవారం నాడు గ్రాడ్యుయేషన్ పట్టా పొందిన సందర్భంగా వారి అభిమానులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు అయిన లక్ష్మీహుస్సేన్‌రెడ్డిలు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని పలువురు నాయకులు గంగసాని లక్ష్మీకి, హుస్సేన్‌రెడ్డికి ఫోన్ ద్వారా అభినందించి, కుమారుడు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్యం అందించేలా కృషి చేయాలని కోరారు.

## యారవ శ్రీనుకు అభినందనలు వెల్లువ

**పామూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ఇటీవల ప్రకటించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అభ్యర్థుల్లో యువపారి శ్రామిక వేత్త, టీడీపీ నేత యారవ శ్రీను సతీమణి రామాదేవి పేరును ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభీష్టం మేరకు ప్రకటించడంతో వివిధ కుల సంఘాలు అభినందనల వెల్లువ కురిపిస్తున్నారు. అప్యాయతకు, అనురాగానికి మారుపేరుగా నిలిచే మిత్రుడు, సహోదరుడు, అభిమానుడు అయిన యారవ శ్రీను ఇంటికి మంచి పదవి లభించడం ఎంతో ఆనందదాయకమని శ్రీనును అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఈ సందర్భంగా యారవ శ్రీను మాట్లాడుతూ తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చామని, రైతుల కష్టాలు తమకు తెలుసు కాబట్టి పామూరులో వ్యవసాయ మార్కెట్ గోడౌన్ కట్టిస్తానని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు కల్పించేందుకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంన్నాయుడు దృష్టికి సమస్యలను తీసుకెళ్లి అవసరమైన నిధులు రాబట్టగలనని అన్నారు. రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, నీరుకట్టు నాయబ్ రసూల్, నరసింహులు, శ్రీను, తిరుపతయ్య, మండ్లా రమణయ్య, మండ్లా మల్లిఖార్జున, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, గద్దిరాల నరసింహ, మీనిగ శ్రీను తదితరులు దుశ్శాలువాతో సత్కరించి ఆయనను ఘనంగా సన్మానించారు.



## దుకాణాలకు, సీసీ కెమెరాలకు అడ్డంగా ప్లెక్సీలు

**టంగుటూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



షాపు యజమానులకు రోడ్లపై నిర్మించిన ప్లెక్సీలు ఆటంకంగా మారాయి. సీసీ కెమెరాలకు అడ్డంకుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అనుమానిత, అపరిచిత వ్యక్తులను గుర్తించేందుకు అవకాశాలు లేకుండా పోతుంది. ప్లెక్సీలు ఎలాపడితే అలా ఏర్పాటు చేస్తున్నా పంచాయతీ సిబ్బంది చోద్యం చూస్తున్నారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఆలకించని పోలీసుల నిఘా నేత్రాలకు అడ్డంగా భారిగా ప్లెక్సీలు పోలీసులు అదికారులు స్పందించి ప్లెక్సీలను తొలగించాల్సిందిగా షాపు యజమానులు, వ్యాపారస్తులు, పాదచారులుకి వెళ్లే వారికి తలలు పొడుచుకుంటూ గాయాలు పాలవుతున్నారు.

9-4Pg5.qxd:9-4Pg5.qxd 01/01/01 7:15 AM Page 1



# వేగంగా వాహనం నడిపినా వీసా రద్దు..

## అమెరికాలో విద్యార్థులకు కొత్త ఆందోళన?




**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో అర్థంకాని పరిస్థితుల్లో అమెరికాలోని విదేశీ విద్యార్థులు వణికిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఓ కథనం ఆందోళనకు గురిచేస్తోంది. చిన్నపాటి ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడి నోటీసులు అందుకున్నా సరే వీసా రద్దు వంటి కఠిన శిక్ష ఎదురవుతున్నట్లు ఈ కథనం పేర్కొంది. భారత్ సహా విదేశీ విద్యార్థుల వీసాలు రద్దు అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని పలు అమెరికా కళాశాలలు పేర్కొన్నారు. వారిలో చాలామందికి క్యాంపస్‌లలో జరుగుతోన్న అనుకూల ఆందోళనలతో ఎలాంటి సంబంధం లేదు. అయినప్పటికీ గతంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణం చూపించి వీసాలను రద్దు చేసినట్లు ఆ మీడియా కథనం వెల్లడించింది. హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్ సహా పలు ప్రముఖ విశ్వవిద్యాలయ అధికారులు ఈ ఆకస్మిక వీసా రద్దుపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఫెడరల్ ఇమిగ్రేషన్ డేటాబేస్‌ను చూసిన తర్వాత ఆ విషయం తమకు తెలిసిందన్నారు. వీసా రద్దుకు సంబంధించిన కారణాలు కూడా ప్రభుత్వం పేర్కొనడం లేదని చెప్పారు. ప్రభావిత విద్యార్థుల్లో భారతీయులు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆన్‌లైన్‌లో గాజా సంబంధిత అంశాలపై మద్దతు తెలిపినందుకు మరికొందరికి స్టూడెంట్ వీసాలు రద్దయ్యాయి. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై అమెరికా నిఘా పెట్టినట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన నాటి నుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు పోస్టులు చేశారు. ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి ఎఐతో స్కాన్ చేస్తున్నట్లు యాక్సియోస్ అనే నివేదిక వెల్లడించింది. విద్యార్థులు వారు చేసిన పోస్టులను తొలగించినప్పటికీ ప్రభుత్వ విభాగాల వద్ద వాటి స్క్రీన్‌షాట్‌లు ఉంటాయని ఆ నివేదిక పేర్కొంది. క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఈ మెయిల్స్ పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే యాక్సియోస్ నివేదిక, తాజా కథనం వెలువడటం చర్చనీయాంశంగా మారింది.



## బంగ్లాదేశ్‌కు తిరిగొస్తా.. అందుకే దేవుడు బతికించాడు

### మాజీ ప్రధాని షేక్ హసీనా

**ఢాకా, ఏప్రిల్ 8:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా మళ్లీ దేశానికి తిరిగి రానున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో జరిగిన సంభాషణ సందర్భంగా హసీనా హామీ ఇచ్చారు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ తీవ్ర విమర్శలు చేశారు. 'ఏదో ఒకకారణం వల్లే ఆ దేవుడు నన్ను ఇంకాబతికించాడు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుంది. తప్ప కుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉం చండి. నేను త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తాను' అని షేక్ హసీనా భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మహమ్మద్ యూనస్‌పై మండి పడ్డారు. 'యూనస్‌కు ప్రజలంటే ప్రేమ లేదు. అధిక వడ్డీకి రుణాలుఇచ్చి ఆయన విదేశాల్లో విలాసవంతమైన జీవితం గడిపి వచ్చారు. ఆ సమయంలో ఆయన తీరును అర్థం చేసుకోలేక పోయాం. అతడికి దేశం ఎంతో సహాయం చేసింది' అని అన్నారు.

**బంగ్లాలో ఎన్నో నేరాలు:** 'యూనస్ వల్ల దేశ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. అతడికి అధికారంపై వ్యామోహం మాత్రమే ఉంది. వారి సారథ్యంలో బంగ్లా ప్రస్తుతం ఉగ్రవాద దేశంగా మారింది. మన నాయకులు, కార్యకర్తలను దారుణంగా హత్య చేశారు. పోలీసులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కళాకారులు ఇలా ఎంతోమందిని లక్ష్యంగా చేసుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు జరుగుతున్నాయి. కానీ, మీడియాకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటారనే భయంతో ఈ నేరాలు బయటకు రావడం లేదు' అని తాత్కాలిక ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు.

**వారికి శిక్ష తప్పదు:** తన తండ్రి బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు షేక్ ముజిబర్ రెహమాన్ సహా తన కుటుంబం మొత్తం హత్యలకు గురైన సంఘటనలను షేక్ హసీనా గుర్తు చేసుకున్నారు. 'ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుం టున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలు చేస్తా' అని హసీనా ప్రతిన బూనారు.

# అమెరికాతో వాణిజ్య యుద్ధానికి చైనా మార్కెట్లు రెడీ?



**బీజింగ్, ఏప్రిల్ 8:** నానాటికీ వాణిజ్య యుద్ధం ముదురుతుండడంతో అమెరికాతో అమీతుమీ తేల్చుకొనేందుకు చైనా మార్కెట్లు, నియంత్రణ సంస్థలు సన్నాహాలు మొదలుపెట్టాయి. తాజాగా ఆ దేశానికి చెందిన ఎన్ఎఫ్ఆర్ఎ (నేషనల్ ఫైనాన్షియల్ రెగ్యులేటరీ అడ్మినిస్ట్రేషన్), పీపుల్ బ్యాంక్ ఆఫ్ చైనా (పిబిసి), ప్రభుత్వ రంగంలోని ప్రధాన పెట్టుబడి సంస్థలు మంగళవారం ఉదయం కీలక నిర్ణయం తీసుకొన్నట్లు గ్లోబల్ టైమ్స్ పత్రిక పేర్కొంది. దేశంలోని క్యాపిటల్ మార్కెట్‌కు బలమైన మద్దతు ఇవ్వనున్నాయి. మంగళవారం ఉదయం నుంచి ఎన్ఎఫ్ఆర్ఎ బీమా ఫండ్స్ ఈక్విటీ పెట్టుబడులపై ఓ నోటీసు జారీ చేసింది. దీని ప్రకారం ఆ ఫండ్స్ మరింత మొత్తాలను స్టాక్‌మార్కెట్లలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశం లభించింది. దీంతో వాస్తవిక ఆర్థిక వ్యవస్థకు మరిన్ని నిధులు అందుబాటులోకి వస్తాయి. దేశంలోకి ఇటీవల అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక సంస్థల్లో పెట్టుబడులను ఇవి ప్రోత్సహిస్తాయని భావిస్తున్నారు.

మరోవైపు పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా కూడా స్టాక్ మార్కెట్ స్థిరీకరణ నిధి ఏర్పాటుకు అవసరమైన సొమ్మును ది సెంట్రల్ హుయ్‌జిన్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్‌కు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఈ సంస్థ చైనా ప్రధాన భూభాగంలోని కంపెనీల షేర్లను కొనుగోలు చేయనుంది. ఈ విషయాన్ని మంగళవారం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా ప్రకటించింది.

**ట్రంప్..తప్పు మీద తప్పు చేస్తున్నావ్ : బీజింగ్ హెచ్చరిక:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పు మీద తప్పు చేస్తున్నారని చైనా విమర్శించింది. ఆయన ప్రపంచ వాణిజ్య యుద్ధంలో అవకాశాలు వెతుక్కొంటున్నారని అభిప్రాయపడింది. చైనా ప్రభుత్వం అమెరికా వస్తువులపై విధించిన సుంకాల ఉపసంహరణకు ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్ విధించిన నేపథ్యం లో చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. 'మాపై టారిఫ్‌లు పెంచుతామని అమెరికా బెదిరించడం తప్పు మీద తప్పు. ఇది అమెరికా బ్లాక్‌మెయిల్ విధానాలను మరోసారి బహిర్గతం చేసింది. చైనా వీటిని ఏమాత్రం పట్టించుకోదు. తన దారికి రావాలని అమెరికా పట్టుబడితే చివరి వరకు పోరాడుతుంది. అమెరికా ఏకపక్షంగా విధించిన అన్ని పన్నులను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. చైనా సార్వభౌమత్వం, అభివృద్ధి ప్రయోజనాలు, భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతిఘటన చర్యలు తీసుకుంటాం. ఇందుకు మాకు పూర్తి హక్కుంది' అని ఆ ప్రకటనలో పేర్కొంది.

అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధిం చాలని చైనా ఇటీవల నిర్ణయించిన విషయం తెలిసిందే. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భగ్గుమన్నారు. ఏప్రిల్ 9 నుంచే 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. ఆ దేశంతో చర్చలు కూడా నిలిపివేస్తామని తేల్చి చెప్పారు.



## మా భూభాగంలోకి కిమ్‌జోంగ్ సైన్యం చొరబాటు: దక్షిణ కొరియా ఆరోపణ

**సియోల్, ఏప్రిల్ 8:** ఉత్తర కొరియా సైన్యంపై హెచ్చరికల కాల్పులు జరిపినట్లు దక్షిణ కొరియా వెల్లడించింది. సరిహద్దులోని తూర్పు భూభాగంలో కిమ్ సైన్యం ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించింది. ఈ క్రమంలో హెచ్చరికలు చేయడంతో పాటు వార్నింగ్ షాట్‌లు ఇచ్చామని దాంతో 10 మంది కిమ్ సైనికులు తిరిగి వారి భూభాగంలోకి వెళ్లిపోయారని తెలిపింది. ఉత్తరకొరియా కార్యకలాపాలను నిశితంగా గమనిస్తున్నామని వెల్లడించింది. ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఉన్న సైనికరహిత ప్రాంతంలో ఉల్లంఘనలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. గతజూన్‌లోనూ కిమ్ సైన్యం సరిహద్దుఉల్లంఘనకు పాల్పడింది. అయితే, శత్రుసైన్యం ఉద్దేశపూర్వకంగా చొరబడలేదని దక్షిణ కొరియా అధికారులు ధ్రువీకరించడంతో ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ఇక తాజా చొరబాటు వెనుక ఉద్దేశంపై మాత్రం స్పష్టత రాలేదు.

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సాయం చేస్తున్న ఉత్తర కొరియా అటు అణ్వాయుధ ప్రయోగాలను ముమ్మరంగా కొనసాగిస్తూనే ఉంది. అణు నిరాయుధీకరణ చర్చలను పునఃప్రారంభించాలని అమెరికా, దక్షిణ కొరియాలు పిలుపునిస్తున్నప్పటికీ కిమ్ మాత్రం వాటిని పెడచెవిన పెడుతున్నట్లు కనిపిస్తోంది. కిమ్ తనకు మిత్రుడని, దౌత్య సంబంధాలు మెరుగుపరిచేందుకు ఆయనతో భేటీ కావడానికి సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నప్పటికీ ఉత్తర కొరియా నుంచి ఎటువంటి స్పందన లేదు.

# టిఎంసిలో రచ్చకెక్కిన విభేదాలు: మమతకు తలపోటు తెస్తున్న నేతలు!




**కోల్‌కతా, ఏప్రిల్ 8:** తృణమూల్ కాంగ్రెస్‌లోని అంతర్గతపోరు రచ్చకెక్కింది. లీకైన విడియోలు వాట్సాప్‌చాట్‌లను బిజెపి షేర్‌చేయడంతో నేతలమధ్య ఘర్షణ బయటకు వచ్చింది. కమలం పార్టీ ఐటి సెల్ ఇన్‌ఛార్జి అమిత్‌మాలవీయ వాటిని షేర్‌చేసారు. ఎన్నికలసంఘం కేంద్ర కార్యాలయం వద్ద సీనియర్ ఎంపి కల్యాణ్ బెనర్జీ, మరో ఎంపిమధ్య ఈ గొడవ జరిగినట్లు తెలుస్తోంది. మాలవీయ పేర్కొన్న దాని ప్రకారం ఒక ప్రజంటేషన్‌ను ఇవ్వడానికి తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిదుల బృందం ఈసీ కార్యాలయానికి వెళ్లింది. ఈసీ ఆఫస్‌కు వెళ్లడానికిముందు వినతి పత్రంపై సంతకాలు చేసేందుకు ఒకసారి సమావేశం కావాలని పార్టీ ఆదేశాలు ఇచ్చింది. కానీ ఆ ఎంపి సమావేశానికి రాకుండానేరుగా ఈసీ వద్దకువెళ్లారు. ఇది ఇద్దరు ఎంపిలమధ్య గొడవకు దారితీసింది. ఆ ఘర్షణను ఆపేందుకు పోలీసులు జోక్యంచేసుకోవాలని పిలిచేవరకూ వెళ్లింది. బిజెపి షేర్ చేసిన విడియోలో కల్యాణ్‌బెనర్జీ మరో ఎంపిపై ఆగ్రహంతో ఊగిపోతున్నట్లుగా ఉంది. ఇదంతా పబ్లిక్‌ప్లేస్ కాసనత సంయమనం పాటించండి అని అక్కడున్న టిఎంసి నేత డెరెక్ ఓబ్రెయిన్ సర్దిచెప్పే ప్రయత్నంచేసినా ఫలితం లేకపోయింది. ఆతర్వాత ఎంపిలు బెనర్జీ, కీర్తి ఆజాద్ చాటింగ్ చేసారు. ఇక మాలవీయ షేర్‌చేసిన చాట్ ప్రకారం ఎఐటిసి ఎంపి 2024 పేరిట ఉన్న వాట్సప్‌గ్రూప్‌లో కల్యాణ్ బెనర్జీ కీర్తి ఆజాద్ మధ్య వాగ్వాదం నడిచింది. వారి చాటింగ్‌లో ఒక మహిల ప్రస్తావన కూడా వచ్చింది. సీనియర్ ఎంపి ప్రవర్తన కారణంగా పార్లమెంటు మహిళా సభ్యురాలు ఆగ్రూప్‌నుంచి ఎగ్జిట్ అయినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై టిఎంసినేత సౌగతారాయ్ స్పందించారు. ఇలాంటివి జరిగి ఉండాల్సింది కాదు.ప్రతిపార్టీ అంతర్గత గోప్యతను కాపాడుకోవాలి. ఈ గొడవ జరిగినపుడు నేను అక్కడ లేను. కానీ మహువా కన్నీళ్లపెట్టుకోవడంచూసాను. కల్యాణ్ ప్రవర్తనపై పార్టీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అని రాయ్ తెలిపారు. కల్యాణ్‌తో జరిగిన వాగ్వాదంలో ఉన్న మరో ఎంపి మహువా మెయిత్రా అని తేలింది. ఈ మొత్తం ఎపిసోడ్ ఈ లీక్స్‌పై టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా కలతచెందారని వ్యక్తిగతంగా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. దీనికి సంబంధించి మీడియాలో ఎలాంటి ప్రకటనలు చేయద్దని నేతలకు ఆదేశాలు అందాయి. ఇదిలా ఉంటే వాట్స్‌చాట్‌లలోపేర్కొన్న మహిళ ఎవరో తెలియాల్సి ఉందని మాలవీయ తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే వక్ఫ్‌బిల్లుపై గతంలో జరిగిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కూడా కల్యాణ్ నిగ్రహాన్ని కోల్పోయిన సంగతి తెలిసిందే.ఆయనకు బిజెపి ఎంపి అభిజిత్ గంగోపాధ్యాయకు మధ్య వాగ్వాదం జరగ్గా తీవ్రఆగ్రహానికి గురైన టిఎంసిఎంపి పక్కనే ఉన్న గాజు వాటర్ బాటిల్‌ను పగలగొట్టారు. దీనితో ఆయన చేతికి గాయం కూడా అయింది.

## మీరట్ హత్యకేసులో నిందితురాలు గర్భవతి

### నిర్ధారించిన మీరట్ ఆసుపత్రి వైద్యులు



**మీరట్, ఏప్రిల్ 8:** మర్చంట్‌నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్యకేసులో నిందితురాలు ఆతడి భార్య ముస్కాన్ రస్తోగి గర్భం దాల్చినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. దీనిపై బాధిత కుటుంబం స్పందించింది. ఒకవేళ ఆ బిడ్డ సౌరభ్‌కు చెం దినది అయితే దత్తత తీసుకుంటామని వెల్ల డించారు. ఆమె గర్భం దాల్చిన సంగతి మాకు తెలిసింది. ఒక వేళ బయోలాజికల్‌గా కడుపులోని బిడ్డ మా సోదరుడికి చెందిందే అయితే పుట్టినతర్వాత దత్తత తీసుకునేందుకు మా కుటుంబం సిద్ధంగా ఉందని అన్నారు. ఆ బిడ్డను పెంచుకునేందుకు మా అందరికీ ఇష్టమే అని సౌరభ్ సోదరుడు మీడియాకు తెలిపాడు. కాగా ప్రేమించి పెళ్లాడిన భర్తను ప్రియుడి సాయంతో కట్టుకున్న భార్యే దారుణంగా హత్యచేసి ముక్కలు చేసిన ఘటన సంచలనం కలిగించింది. ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్న నిందితురాలు ముస్కాన్‌కు ఇటీవల వైద్యపరీక్షలు నిర్వహిస్తే ఆమె గర్భం దాల్చినట్లు తేలింది. సిఎంఒ డాక్టర్ అశోక్ కటారియా స్వయంగా వెల్లడించారు. గర్భం దాల్చిన సంగతి నిందితురాలికి తెలిపారా అన్న ప్రశ్నపై ఫలితాలు వచ్చిన సమయంలో ఈ విషయాన్ని ఆమెకు తెలియజేసారని అనుకుంటున్నా. కానీ అల్ట్రాసౌండ్ రిపోర్టు వచ్చిన తర్వాతనే ఈ విషయాన్ని జైలు అధికారులు నిందితురాలికి అధికారికంగా తెలియజేస్తారని తెలిపారు. సౌరభ్ రాజ్‌పుత్ హత్యకేసులో నిందితులయిన ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాలు జైలులో ఉన్నారు. నిందితుడిని కలిసేందుకు ఆతడి బామ్మ వస్తున్నారని కానీ ముస్కాన్‌ను కలిసేందుకు ఎవరూ రావడంలేదని జైలు అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే ఆమె గర్భం దాల్చిన విషయం వెలుగులోకి వచ్చింది.



## హింగోలి జిల్లాలో 13వేల మందికి పైగా కేన్సర్

**ముంబయి, ఏప్రిల్ 8:** కేన్సర్ కేసులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించేందుకు మహారాష్ట్రలో నిర్వహించిన సర్వేలో ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. సంజీవని అభియాన్ పేరిట హింగోలి జిల్లాలో స్థానిక యంత్రాంగం నిర్వహించిన డ్రైవ్‌లో 13,500 మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు కనిపించాయి. 7000 మందిలో సర్వైకల్ కేన్సర్, 3500 మందికి రొమ్ముకేన్సర్, 2000 మందిలో నోటికేన్సర్ అనుమానిత లక్షణాలను గుర్తించినట్లు కలెక్టర్ అభినవ్‌గోయల్‌మీడియాతో వెల్లడించారు. మరికొందరిలో ఇతర కేన్సర్ లక్షణాలు కనిపించాయన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా జిల్లాలోని 3.5 లక్షలమంది మహిళలపై సర్వేజరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దీనిని ప్రారంభించామన్నారు. ప్రస్తుతంస్క్రీనింగ్ ముగిసిందని తర్వాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. నిపుణులు శిక్షణ పొందిన వైద్యబృందం పర్యవేక్షణలో ఈప్రక్రియను చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

## నేటి నుంచి సీమాంధ్ర మీదుగా హుబ్లీ-కతిహార్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా హుబ్లీ-కతిహార్-హుబ్లీ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి కతిహార్ వెళ్లే నెంబర్ 07325ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9(నేటి) నుంచి 30వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు హుబ్లీ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు కతిహార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కతిహార్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07326ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12నుంచి మే 3వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు కతిహార్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.50గంటలకు హుబ్లీ చేరుకుంటుంది.

## టీచర్ నియామకాల్లో సిబిఐ దర్యాప్తు అవసరంలేదు..

### మమతకు ఊరటనిచ్చిన సుప్రీం ఉత్తర్వులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపివేసిన ఉపాధ్యాయనియామక కుంభకోణం వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి సక్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో సిబిఐ దర్యాప్తునిమిత్తం హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో కొన్నింటిని సుప్రీంకోర్టు తాజాగా పక్కనపెట్టింది. అదనపు పోస్టుల సృష్టిపై రాష్ట్రకకేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సిబిఐ దర్యాప్తు అవసరం లేదని స్పష్టంచేసింది. నిపుణులతోచర్చలుజరిపిన తర్వాతే బెంగాల్ విద్యాశాఖ ఈ అదనపు పోస్టులను సృష్టించింది. దీనికి గవర్నర్‌నుంచి ఆమోదం లభించింది. అలాంటప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది.అయితే టీచర్ల నియామకాల్లో ఇతర అవకతవకలకు సంబంధించిన ఇతర అంశాలు ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు కొనసాగుతుందని కోర్టు వెల్లడించింది. ప్రభుత్వ ప్రయోజిత ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతలులకు ఉపాధ్యాయులతోపాటు గ్రూప్‌సి, గ్రూప్‌డి స్టాఫ్ సిబ్బంది నియామకాలకోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్రస్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహిం చింది. 24,650ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపికప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందచేసారు. అయితే ఖాళీలు ఉన్న సంఖ్యకంటే ఎక్కువమందిని ఎంపికచేయడంపై వివాదం రాజుకుంది. ఉద్దేశ్యపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమ నియామకాలు చేపట్టారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణజరిపిన కోల్‌కత్తా హైకోర్టు 2016 నాటికి ఆ నియామక ప్రక్రియ చెల్లదని తీర్పు వెలువరించింది. అంతేకాక ఈ కేసులో రాష్ట్రప్రభుత్వ అధికారుల పాత్రతోపాటు అవకతవకలపై దర్యాప్తుజరపాలని సిబిఐ ఆదేశించింది. దీన్ని సవాల్‌చేస్తూ బెంగాల్‌ప్రబుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతంలో విచారణజరిపిన సర్వోన్నత న్యాయస్థానం సిబిఐ దర్యాప్తుపై స్టే విధించింది. తాజాగా అదనపు ఉద్యోగాల సృష్టిపై దర్యాప్తు అవసరం లేదంటూ తీర్పు వెలువరించింది. ఇప్పటికే 25,753 మంది టీచర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు గత వారం తీర్పు వెలువరించింది.

# తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం సీరియస్

## వీటో అధికారం గవర్నర్‌కు లేదు.. సుప్రీంబెంచ్ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. రాష్ట్ర అసెంబ్లీ పంపించిన బిల్లులను తన వద్దనే పెట్టుకుని వీటో అధికారం గవర్నర్‌కు లేదని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టంచేసింది. జస్టిస్ జెబి పార్దీవాలా, ఆర్ మహాదవేన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చర్యలు అక్రమం అని పేర్కొన్న కోర్టు ఆయన వద్ద బిల్లులకు గవర్నర్ తప్పనిసరి అనుమతి ఇవ్వాలని,అయితే బిల్లుల్లో వైరుధ్యం ఉంటే దాన్ని తిరస్కరించాలని కోర్టు పేర్కొంది. తమిళనాడు శాసనసభ పంపించిన పది బిల్లులను గవర్నర్ రిజర్వులో పెట్టుకోవడం అక్రమం అని న్యాయవ్యతిరేకమైనదని అందుకే ఆచర్యలను పక్కన పెడుతున్నామని ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటినుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు కోర్టుప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడంలేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీచేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్లు చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొంది. ఓ స్నేహితుడిగా మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పని చేయకూడదని ధర్మాసనం హితవు పలికింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఒక దూతలా ఉండాలని ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టుచెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని కోర్టుతెలిపింది. 2020నుంచి 2023వరకూ సుమారు 12 బిల్లులను తమిళనాడు అసెంబ్లీ గవర్నర్ అనుమతికోసం పంపించింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదావేసారు. దీనితో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబరులో రెండుబిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించగా మరో 10బిల్లులు గవర్నర్‌వద్దనే ఉండిపోయాయి. అయితే కొన్నిరోజుల వ్యవధిలో మళ్లీ ఆ పదిబిల్లులను రాష్ట్రశాసనసభలో పాస్‌చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు తమిళనాడు సర్కారుతన పిటిషన్‌లో సుప్రీంకు వివరించింది.

## న్యూఢిల్లీ డిఆర్ఎం కార్యాలయంపై సిబిఐ పంజా

### సీనియర్ డిఇఇ సహా మరో ఇద్దరు ఎస్ఎస్ఇలు అరెస్టు

### సోదాల్లో రూ.63.85లక్షల నగదు, రూ.3.46కోట్ల బంగారం,కీలకపత్రాలు స్వాధీనం



సిబిఐ దాడుల్లో బయటపడిన నగదు, బంగారు ఆభరణాలు



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** నార్థన్ రైల్వే న్యూఢిల్లీ డిఆర్ఎం కార్యాలయంపై సిబిఐ పంజా విసిరింది. ఈ దాడుల్లో రైల్వేకి చెందిన ఒక సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్,మరో ఇద్దరు సీనియర్ సెక్షన్ ఇంజనియర్లు సిబిఐ వలలో చిక్కడంతో డిఆర్ఎం కార్యాలయంలో విషాద చాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే. నార్థన్ రైల్వే న్యూఢిల్లీ డివిజన్‌లో విద్యుత్ విభాగానికి చెందిన పనులను అప్పగించేందుకు గుత్తేదారును సంబంధిత విభాగం అధికార యంత్రాంగం రూ.7లక్షల లంచాన్ని డిమాండ్ చేశారని బాధిత గుత్తేదారుడు సిబిఐని ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి సదరు గుత్తేదారుడు ఇచ్చిన ముందస్తు పక్కా సమాచారంతో బాధిత కాంట్రాక్టర్ రూ.7 లక్షల లంచాన్ని ఇస్తుండగా సిబిఐ చాకచక్యంగా వలపన్ని రెడ్ హ్యాండెడ్‌గా సీనియర్ డిఇఇ సహా మరో ఇద్దరు ఎస్ఎస్ఇలను అరెస్టు చేసింది. ఇదే సమయంలో తొమ్మిది వేర్వేరు ప్రాంతాల్లో వీరికి చెందిన నివాసాలలో ఏకకాలంలో దాడులు చేసి సోదాలు నిర్వహించగా రూ.63.85లక్షల నగదు, సుమారు రూ.3.46కోట్ల విలువైన బంగారం(రూ.96.26లక్షల బంగారు ఆభరణాలు), ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాపులు, ఈకేసుకు సంబంధించిన కీలక పత్రాలు, హార్డ్ డిస్కులు సీనియర్ డిఇఇ భార్య నిర్వహించే(చెందిన) లాకర్‌లో రూ.2.5కోట్ల విలువైన బంగారు బిస్కెట్లు సోదాల్లో స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి.

ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.

## వెట్టిచాకిరి ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆగ్రహం నివేదిక కోరిన చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



ప్రసంగిస్తున్న కేసన శంకరరావు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** బాపట్ల జిల్లా రేపల్లె మండలం బొబ్బర్లంకకు చెందిన ఎస్టీ సామాజిక వర్గ దంపతుల వెట్టి చాకిరీ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర నివేదిక పంపాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు.తమను వెట్టిచాకిరి చేయిస్తున్నారంటూ నంబూరు పద్మ, అగ్ని దంపతులు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన బాపట్ల కలెక్టర్ ను చైర్మన్ అభినందించారు.వెట్టిచాకిరి చేయించడంతో పాటు, దంపతులను అమ్మకానికి పెట్టడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కాలంలో కూడా వెట్టిచాకిరి చేయించేందుకు యత్నించడం దారుణమన్నారు.ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను బాపట్ల జిల్లా అధికారులు వెంటనే కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు.

## జనగణనలో కులగణన చేపట్టాలి: కేసన శంకరరావు

**విజయవాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** జనాభా దామాషాలో ఆయావర్గాలందరికి రిజర్వేషన్లు, సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లల్లో అందించి, సామాజిక న్యాయం అందాలంటే తప్పనిసరిగా ఈ సారి జరిపే జనగణనతో పాటే సమగ్ర కులగణన చేయాల్సిందేనంటూ ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రాధ్యక్షులు కేసన శంకరరావు పునరుద్ఘాటించారు. విజయవాడలో ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షులు ఎంవిఎస్ఎస్ మూర్తి, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకా వేంకటేశ్వరరావు అధ్యక్షతన 45 బిసికుల సంఘ నాయకులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి, సంపద పంపిణీకి, పేదరిక నిర్మూలనకు కులగణన చేయాల్సిందేనని, ఈ విషయంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఓబిసిలు సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 27న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడి నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి మహాత్మా జోతిబా పూలే, డా బిఆర్ అంబేద్కర్‌ల విగ్రహాలకు జనగణనలో సమగ్ర కులగణనకు విజ్ఞాపన పత్రాలందిస్తామన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలికవరప కనకారావు, బి శ్రీనివాస్, అందే జగదీష్, మేకా వెంకటేశ్వరరావు, కుక్కల వీర వెంకట సత్యనారాయణ, గుంటుపల్లి ఉమా మహేశ్వరరావు, సిహెచ్ పుల్లారావు, కందిమళ్ల శేషగిరిరావు, దాసరి కేశవరావు తదితర బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎపి ఎస్పీఎఫ్ ఎపి సెక్రటేరియట్ యూనిట్ నందు రక్త పరీక్షలు

**సచివాలయం,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** ఏపిఎస్పీఎఫ్ డిజి డాక్టర్ త్రివిక్రమ్‌వర్మ ఐజి బి.వి.రామిరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బందిక అందరికీ రక్త పరీక్ష నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు కమాండెంట్ ఎం.శంకరరావు ఆధ్వర్యంలో ఏపిఎస్పీఎఫ్ అధికారులకు సిబ్బంది యొక్క ఆరోగ్య దృష్ట్యా ఏపిఎస్పీఎఫ్ హెడ్ క్వార్టర్ స రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారని చీఫ్‌సెక్యూరిటీ ఆఫీసర్ ఏపి సెక్రటేరియట్ వి.వి.ఎన్.ఎన్.మల్లికార్జునరావు తెలిపారు.సిబ్బందిని ఉద్దేశించి మాటా ్లడుతూ ఈ రక్త పరీక్షలు నిర్వహించడం వలన సిబ్బంది యొక్క ఆరోగ్యసమస్యలను ముందుగానే తెలుసుకొని తగిన వైద్యం చేయించుకోవడానికి వీలుగా ఉంటుందని మరియు పాటించాల్సిన ఆహార నియామాలను గురించి వివరించారు.కార్యక్రమంలో సుమారుగా 217మంది సిబ్బందితోపాటు ఇన్‌స్పెక్టర్లు ఎం.వెంకటేశ్వర్లు,ఎస్.రమణ,ఎస్సైలు,ఎఎస్సైల ు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుండాలి -తిరుమలలో టిడిపి ఏపి అధ్యక్షుడు శ్రీనివాస్

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు
పల్లా శ్రీనివాసయాదవ్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రప్రజలు బాగుండాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. మంగళవారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 11 న ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండో రోజున జగదభి రాముడు వటపత్ర సాయిగా ఉదయం భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి నవనీత నవనీత కృష్ణ అలంకారంలో సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనమిచ్చారు. ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామిని ఊరేగించారు. ఊరేగింపు కేరళ వాయిద్యాలు, మహిళల కోలాటాలు, చెక్కభజనతో గ్రామోత్సవం కన్నుల పండుగగా ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో సాగింది. ఇదిలా ఉండగా ఈనెల 11 లో జరిగే ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి సతి సమేతంగా కోదండరామస్వామికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు, కడప కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం సీతారాముల కల్యాణోత్సవం ఏర్పాట్లపై ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం పరిపాలన భవన సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రావు, తితిదే ఈఓ జె. శ్యామల రావు, తితిదే జెఈఓ వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు సమీక్షించారు. శ్రీ కోదండరామస్వామివారి కల్యాణోత్సవ ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. అశేష భక్తజన సందోహం మధ్య కన్నుల పండుగగా జరిగే ఈ మహోత్సవానికి.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా హాజరు కానున్నారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.



వటపత్రసాయిగా రాముడు

## పుంగనూరులో ఆర్పీ చేతివాటం - రూ.32 లక్షలు స్వాహా



**పుంగనూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** పట్టణంలో పొదుపు సంఘాల బాధ్యతలు వహిస్తున్న ఆర్పీలు లక్షలాది రూపాయలు డబ్బులు స్వాహా చేస్తున్నప్పటికీ వీరిపై దర్యాప్తు చేయకపోవడంతో వీరి ఆటలకు హద్దు లేకుండాపోతోంది. ఇప్పటికే పట్టణంలోని అన్ని డ్వాక్రా సంఘాల ఆర్పీలో వ్యవహారాలపై బుట్టెడు ఫిర్యాదులు ఉన్నప్పటికీ ఇంతవరకు ఎవరిపై కూడా చర్య తీసుకున్న సంఘటనలు లేవు. అయితే తాజాగా పట్టణంలోని 28 గ్రూపులకు చెందిన 280 మంది డ్వాక్రా మహిళలకు సంబంధించి రూ.32 లక్షల రూపాయలు స్వాహా చేసిన ఆర్పి పరారైన ఉదంతం వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని వైభవలక్ష్మి సంఘానికి చెందిన గ్రూప్ సభ్యుల పొదుపు లావాదేవీలకు సంబంధించి ఆర్పి రెడ్డి రాణీ బాధ్యత వహిస్తున్నారు. అయితే ఆమె కొన్ని నెలలుగా తన పరిధిలోని గ్రూపు సభ్యుల వద్ద నుంచి రుణాల కోసం పొదుపు డబ్బుల కోసం దరఖాస్తులు చేయించి చాలా రోజులైనప్పటికీ ఎటువంటి డబ్బులు మంజూరు అయినట్లు తెలుపకపోవడంతో గ్రూప్ సభ్యులు ఆమెను నిలదీశారు. దీంతోపాటు ఆమెకు ఇప్పటివరకు చెల్లించిన పొదుపు డబ్బులు డ్వాక్రా డబ్బులు గురించి ఇంతవరకు ఎవరికీ రసీదులు కూడా ఇవ్వకపోవడంతో అనుమానం వచ్చిన సభ్యులు ఆమెను నిలదీయగా ఆమె స్పందించక పోవడంతో సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం పట్టణానికి వచ్చిన డిఎస్పి ప్రభాకర్కు సంఘాలకు చెందిన మహిళలురాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు 32 లక్షల రూపాయల వరకు ఆమె నిధులు కాజేసినట్లు వారు ఫిర్యాదుల పేర్కొన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ సంఘాల మహిళలకు చెందిన డబ్బులు దుర్వినియోగం చేసిన రెడ్డి రాణి గురించి దర్యాప్తు నిర్వహిస్తామని దీనిపై పుంగునూరు పురపాలక సంఘ అధికారులతో పాటు దర్యాప్తు చేస్తామని బాధితులకు న్యాయం చేస్తామని ప్రకటించారు.

## బాలికను గర్భవతి చేసిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

**చౌడేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** పెళ్ళి చేసుకొంటానని మాయమాటలు చెప్పి మైనర్ బాలికను గర్భవతి చేసిన వ్యక్తిపై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు...మండలంలోని ఆమినిగుంట పంచాయతీకి చెందిన ఓ మైనర్ బాలిక(15)ను అదే గ్రామానికి చెందిన నాగేంద్ర ప్రేమించాననీ, పెళ్ళి చేసుకొంటానని నమ్మించి మాయమాటలు చెప్పి 6నెలల గర్భవతిని చేసాడు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదే విధంగా న్యాయం చేయమని నాగేంద్ర తల్లిదండులు లక్ష్మన్న, విజయలక్ష్మిలను అడిగితే కులం పేరుతో దూషించి, గ్రామం వదిలి వెళ్ళిపోవాలని బెదిరించిన ఇరువురిపైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినుట్లు ఆయన వివరించారు.

## దేవుని ఆశీస్సులతో మార్క్‌శంకర్ త్వరగా కోలుకోవాలి - జనసేన నేతలు ప్రత్యేక పూజలు



**తిరుపతి,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిది:** ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్‌బాబు సింగపూర్‌లో స్కూల్‌లో అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడని, బాలుడు త్వరగా కోలుకోవాలని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని జనసేనపార్టీ తిరుపతి జిల్లా నేతలు వేడుకున్నారు. మంగళవారం సాయంత్రం అలిపిరి పాదాలమండపం వద్ద జనసేననేతలు నియోజకవర్గ నాయకుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ప్రజలకోసం పరితపించే పవన్‌కల్యాణ్ కుమారుడికి ఇలా జరిగినా ఆయన ముందుగా ప్రజలకిచ్చిన మాటతో కార్యక్రమంలో పాల్గొని అనంతరం సింగపూర్ వెళ్ళడం ఆయన ప్రజలకోసమేనని తెలుస్తుందన్నారు. గోవిందా...శంకర్‌బాబు త్వరగా కోలుకోవాలని పూజలు చేశారు.

## పోలవరం ప్రాజెక్టు అథారిటీ భేటీ.. కీలక అంశాలపై చర్చ..

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఛైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో హైదరబాద్‌లో భేటీ అయింది. తెలంగాణ ఈఎన్సీ అనిల్, ఏపీకి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు భేటీలో పాల్గొన్నారు. పోలవరం పనుల పురోగతి, అంచనా వ్యయం, నిధులు, ఇతర అంశాలపై వారు చర్చిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ ప్రాంతంలో ముంపును గుర్తించే అంశం, పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం ఉండే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఉన్న అభ్యంతరాలను తెలంగాణ అధికారులు మరోమారు ఈ భేటీలో లేవనెత్తారు. పోలవరం పూర్తి నిల్వ సామర్థ్యం గురించి సమావేశంలో తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. కిన్నెరసాని, ముర్రేడువాగు, ఇతర ప్రవాహాల చర్యల గురించి ప్రస్తావించారు. ఖమ్మం పట్టణం, భద్రాచలం పట్టణాలపై పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం, రామాలయం వద్ద నీటిమట్టం మణుగూరు భారజాల ప్లాంట్ వద్ద వాటర్ లెవెల్స్ అంశంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని రాష్ట్ర అధికారులు మరోసారి అథారిటీని కోరారు. గత ఏడాది వరదల ప్రభావంతో ముంపునకు గురైన నేపథ్యంలో అధ్యయనం సమగ్రంగా జరగాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తే ఆ ప్రభావం తెలంగాణపై ఏ మేరకు ఉంటుందనే విషయాలపై స్పష్టత రావాలని అథారిటీని తెలంగాణ అధికారులు కోరారు.

## గంజాయి మాదకద్రవ్యాల కట్టడికి ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి నార్కోటిక్ పోలీస్‌స్టేషన్

**విజయవాడ ఏప్రిల్ 08 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి , మాదకద్రవ్యాల కట్టడి కోసం అమరావతి కేంద్రంగా నార్కోటిక్ పోలీసుస్టేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికి రాష్ట్రమంతటా పరిధి కల్పించింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎక్కడైనా గంజాయి మాదకద్రవ్యాలు పట్టుబడితే ఆయా ప్రాంతాల్లోని పోలీసుస్టేషన్‌ల్లో కేసులు నమోదు చేస్తున్నారు. ఇకపై అంతర్రాష్ట్ర ముఠాలు, ఇతర వ్యవహారాలకు సంబంధించిన కేసులుంటే నార్కోటిక్ పోలీసుస్టేషన్‌లోనే నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా గంజాయి మాదకద్రవ్యాలకు సంబంధించి కేసుల నమోదు, దర్యాప్తు అధికారిన్ని దాఖలు పరిచింది. డీఎస్పీ స్థాయి అధికారి ఈ పోలీసుస్టేషన్‌కు ఎస్‌హెచ్‌వోగా వ్యవహరించనున్నారు. ఈగల్ లో అంతర్భాగంగా ఈ పోలీసుస్టేషన్ పనిచేయనుంది. ఈగల్ విభాగాధిపతి ఆకే రవికృష్ణ నేతృత్వం, పర్యవేక్షణలో ఈ పీఎస్ కార్యకలాపాలు కొనసాగుతాయి.

# వైయస్ జగన్ పర్యటనలో భద్రతా లోపం

### హెలిప్యాడ్‌లోకి దూసుకొచ్చిన అభిమానులు - హెలికాప్టర్ నుంచి దిగేందుకే ఇబ్బంది పడ్డ జగన్ - హెలికాప్టర్ సమస్యతో రోడ్డు మార్గాన తిరుగు ప్రయాణం

**అనంతపురం, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త బ్యూరో)** ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె లో హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు మంగళవారం వైసీపీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భద్రత లోపం బయటపడింది. ఐదేళ్లపాటు సీఎంగా పని చేసి ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ జెడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉన్న జగన్ మోహన్ రెడ్డికి తగిన మొదట కల్పించకుండా పోలీసులు చేతులెత్తేస్తున్నారు అని అభిప్రాయ వ్యక్తమోతోంది.. ఇందుకు రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటిమద్ది,పాపిరెడ్డి పల్లి లలో జరిగిన సంఘటనలో అదే కనిపించింది. అత్యంత భద్రత ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి హెలికాప్టర్లో రామగిరి మండలం కుంటిమద్ది ప్రాంతానికి వస్తే... అక్కడ జనాన్ని నియంత్రించకుండా పోలీసులు చేతులెత్తేసారు. దీంతో ఒక్కసారిగా వైసిపి కార్యకర్తలు, జనం హెలికాప్టర్ వద్దకు వచ్చారు. ఈ సమయంలో హెలికాప్టర్ నుంచి కుంటి మధ్యలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ లో దిగేందుకే వైయస్ జగన్ ఇబ్బంది పడాల్సి వచ్చింది. వైసీపీ కార్యకర్తలు,అభిమానులు దూసుకు రావడంతో హెలిపాడ్ లో వేచి ఉన్న వైసిపి నాయకులు కూడా తమ నేత వైయస్ జగన్ ను సరిగా కలుసుకోలేకపోయారు.హెలిపాడ్ లో ఒకానొక సమయంలో హెలికాప్టర్ వైపు దూసుకెల్లడంతో హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతినింది అని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు అక్కడికి వచ్చిన జనం పై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి ముందుగా చెరగట్టినప్పటికీ వైఎస్ జగన్ అక్కడికి వచ్చే సమయంలో పట్టించుకోలేదని అభిప్రాయం ఉంది. చివరి నిమిషంలో పోలీసులు చేతులు తీయడం వల్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు భద్రత పరంగా ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. ముందే పరిస్థితిని చక్కదిద్దకుండా జగన్ భద్రతకు ప్రమాదం వాటిల్లేలా చేశారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. మరోవైపు కుంటిమద్ది నుంచి పాపిరెడ్డిపల్లి వరకు జగన్ ముందుకు వెళ్లడానికి వీలు లేకుండా భారీగా జన సందోహం వచ్చింది. పాపిరెడ్డి పల్లెలో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించే సమయంలో పాపిరెడ్డి పల్లెలో జనాన్ని అడుగు వేసే విషయంలో పోలీసులు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శలు ఉన్నాయి. వైఎస్ జగన్ జిల్లా పర్యటనలో జనాన్ని కంట్రోల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్న.



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఉన్న హెలికాప్టర్ వద్దకు దూసుకు వచ్చిన అభిమానుల దృశ్యాలు

## ఈతలో బంగారు పతకాల రాణి, వైద్య వృత్తిలో సేవామార్గదర్శిని

### స్విమ్మింగ్‌లో రాణిస్తున్న చెందిన యువవైద్యురాలు సాయి శ్రీ

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన ఓ యువ వైద్యురాలు ఈత పోటీల్లో అదర గొట్టెస్తోంది.బంగారు పతకాలతో సహా పలు క్రెడిట్స్‌ను ఆమె ప్రతిభతో సొంతం చేసుకుంది. విజయవాడకు చెందిన మధుసూధన్‌రావు, ధనలక్ష్మీ దంపతుల ద్వితీయ కుమార్తె సాయి శ్రీ. వృత్తి రీత్యా అల్లూరి జిల్లా పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా పని చేస్తోంది. చిన్నతనం నుంచి తల్లిదండ్రులు క్రీడల వైపు ప్రోత్సహించడంతో బరిలోకి దిగితే పతకం సాధించాల్సిందే అన్నట్లుగా రాటు తేలింది. రాష్ట్ర, జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో 100 పతకాలు సాధిస్తే అందులో 50 స్వర్ణాలే ఉండటం ఆమె క్రెడిట్స్‌ను నిదర్శనం. క్రీడల్లో రాణిస్తూ చదువును ఏ మాత్రం అలసత్వం చేయలేదు. కష్టపడి చదివి ఎంబీబీఎస్ పూర్తి చేసి క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఔరా అనిపించింది. అఖిల భారత ఉద్యోగుల క్రీడాపోటీల్లో అద్భుత ప్రతిభను చూపి ఫ్రీ స్టైల్‌ల్లో 50, 100 మీటర్ల విభాగంలో విజయం సాధించడంతో పాటు దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిందీ యంగ్ డాక్టర్ క్రీడలు, చదువులో రాణించాలంటే శ్రమ, పట్టుదల, కృషి, కార్యాచరణ ఉండాలి. ఎవరైనా సరే రెండింట్లో ఒక్కదానిపైనే దృష్టి పెడతారు. ఆ యువతి మాత్రం అటు క్రీడలు, ఇటు చదువులో రాణిస్తూ వందల పతకాలు, అవార్డులు, ప్రశంసా పత్రాలు సొంతం చేసుకుంది. అలాగే గిరిజన ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ అందరి మన్ననలను అందుకుంటుంది. బెజవాడకు అంటేనే అదరని,బెదరని యువతీ.యువకుల వేదిక ఆ నగరానికి చెందినచెందిన సాయిశ్రీ. చిన్నతనం నుంచి క్రీడలపై మక్కువతో స్విమ్మింగ్‌లో కఠోర సాధన చేసి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో 100 పతకాలు, అవార్డులు సాధించింది. అంతేకాదు గిరిజన ప్రాంతాల్లో నిరుపేదలకు నిరంతరం వైద్య సేవలందిస్తూ ఒలిపిక్స్ పోటీలకు సన్నద్ధమవుతోంది.ఆరేళ్ల వయసులో కృష్ణా నదిలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి అవార్డుతో పాటు ప్రముఖుల నుంచి అభినందనలు అందుకుంది. చిన్నతనం నుంచి ఒకవైపు క్రీడలు, మరోవైపు చదువులో రాణిస్తూనే ఎన్ సీసీ క్యాడెట్‌గా సైతం మంచి గుర్తింపు తెచ్చుకుంది. సీ సర్టిఫికేట్ సాధించి రాష్ట్ర, జాతీయస్థాయిలో జరిగిన ఎన్నో కార్యక్రమాల్లో అద్భుత ప్రదర్శనతో అందరి చేత శభాష్ అనిపించుకుంది. క్రీడలు, చదువును బ్యాలెన్స్ చేసుకుని ముందుకు వెళ్తే కచ్చితంగా విజయం సొంతమవుతుందని చెబుతున్నారు జిల్లా వైద్యాధికారి జమల్ బాషా. స్విమ్మింగ్‌లో రాష్ట్ర, జాతీయస్థాయిలో సాయి శ్రీ పతకాలు సాధించడం పట్ల తోటి వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ఆమెను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. క్రీడలపై ఆసక్తి ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తే దేశానికి మంచి పేరుతో పాటు పతకాలు సాధిస్తారు. తనకు ఆర్థికంగా తోడ్పాటునిస్తే ఒలిపింక్స్‌లో స్వర్ణం తీసుకొస్తానని సాయి శ్రీ చెబుతుంది.



## ఆడపిల్లల జోలికి వచ్చారో,ఇక జైలుకే..! మహిళలు, చిన్నారుల భద్రతకు శక్తి బృందాలు

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో క్రైమ్ ఎగినెస్ట్ విమెన్ నియంత్రించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం శక్తి బృందాలనుఅదుపులోకి తీసుకుని వచ్చింది.జయవాడ విశాఖపట్నం నగర కమిషనరేట్‌ల పరిధిలో నాలుగేసి, ప్రతి జిల్లా కేంద్రంలో రెండేసి ప్రతి పోలీసు సబ్ డివిజన్‌లో ఒక్కోటి చొప్పున మొత్తం 164 శక్తి బృందాల్ని సిద్ధం చేసింది. మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా వీటిని ఏర్పాటు చేశారు. ఆయా నగర కమిషనరేట్‌ల కమిషనర్ల జిల్లాల ఎస్పీలు, సబ్ డివిజన్‌ల డీఎస్పీల పర్యవేక్షణలో ఇవి పనిచేస్తున్నాయి. ప్రతి శక్తి బృందంలో ఒక ఎస్సై స్థాయి అధికార నేతృత్వంలో ఆరుగురు సిబ్బంది ఉన్నారు. శక్తి బృందాన్ని మహిళలు, అమ్మాయిలు నేరుగా సంప్రదించొచ్చు. శక్తియాప్ ద్వారా కూడా వారిని చేరుకోవొచ్చు. బాధితురాలి వివరాల్ని గోప్యంగా ఉంచి వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తారు. ఆత్మరక్షణ విధానాలపై శిక్షణ చట్టపరమైన హక్కులపై చైతన్యం సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండటంపై అవగాహన కల్పిస్తారు. మహిళలు, అమ్మాయిలపై ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా వేధింపులు చోటుచేసుకుంటున్నాయో ఆ హాట్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ నిరంతరం ఈ బృందాలు గమనిస్తుంటాయి. శక్తి బృందాల్లోని సభ్యులు సివిల్ డ్రెస్‌లో తిరుగుతూ మహిళలపై వేధింపులకు సంభందించి నిఘా పెడతారు.బహిరంగ ప్రదేశాల్లో మహిళల్ని అమ్మాయిల్ని వేధిస్తున్నా., ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నారా, బాలికలు,యువతులను వెంటపడుతూ ఇబ్బంది పెడుతున్నా ఫోన్ మెసేజ్, మెయిల్ సామాజిక మాధ్యమాల వంటి వాటి ద్వారా అభ్యంతకరమైన సందేశాలు పంపిస్తూ వారిని హింసిస్తున్నా ఇక ప్రభుత్వం వదిలిపెట్టదు.అటువంటి వారిపై చర్యలు తీసుకుంటుంది.

## ఆగమోక్తంగా ప్రారంభమైన దుర్గమ్మ చైత్రమాస బ్రహ్మోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఇంద్రకీలాద్రిపై చైత్రమాస బ్రహ్మోత్సవాలు సోమవారం ఆగమోక్తంగా ప్రారంభమయ్యియి. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు మంగళస్నానాలు గావించి, నూతన వధూవరులుగా ముస్తాబు చేశారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహరణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం నిర్వహించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను ప్రత్యేక పల్లకీలో వేంచేపు చేసి పల్లకీ సేవలను ప్రారంభించారు. అక్కడినుండి శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల పల్లకీ సేవకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో శ్రీ స్వామి అమ్మవార్ల విహారం కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట మెయిన్‌బజార్ ప్రాంతాల్లో కొనసాగింది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు.

## ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ రైలుకు తప్పిన ప్రమాదం

**పలాసమ్రుందస (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 8 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా మందస రైల్వేస్టేషన్‌లో సికింద్రాబాద్-హౌరా ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైంది. సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్తున్న ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మందస రైల్వేస్టేషన్ దగ్గర ఏ1 భోగికు ఉన్న లింకు తెగిపోవడంతో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ట్రైను రెండు భాగాలుగా విడిపోయింది. మందస రైల్వేస్టేషన్‌లో ఇంజన్‌తో సహా 15 బోగీలు నిలిచిపోగా కొర్రాయి గేటు-మకరజోల స్టేషన్ మధ్య 8 బోగీలతో వెనక్కి వెళ్లి ఆగింది. ఈ హఠాత్పరిణామానికి భయపడిన ప్రయాణీకులు ఆందోళనకు గురయ్యారు. ప్రయాణీకులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే ఇంజనీరింగ్ అధికారులు రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తెగిన బోగికి మరమ్మతులు చేసి వేరొక ఇంజన్‌తో సంటింగ్ చేసి మందస రైల్వేస్టేషన్‌కు తీసుకు వచ్చారు. సుమారు రెండున్నర గంటల పాటు మందస రైల్వేస్టేషన్ దగ్గర రైలు నిలిచిపోవడంతో ప్రయాణీకులు అవస్థలు పడ్డారు. రైల్వే ఇంజనీరింగ్ అధికారులు పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెగిపోయిన ఏ1 బోగీని మందసలో విడిచిపెట్టిన అధికారులు మిగతా బోగీలకు సంటింగ్ చేసి రైలును హౌరా వైపు తరలించారు.

## పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్... కుమారుడి ఆరోగ్యంపై ఆరా...

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. పవన్‌కు ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సింగపూర్‌లోని ఓ స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే. కాళ్లు, చేతులకు కాలిన గాయాలు కావడంతో ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్నారు. అయితే విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసినట్లు సమాచారం. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ప్రధాని పవన్‌కు ధైర్యం చెప్పినట్లు తెలిసింది. మరోవైపు విశాఖ పర్యటన ముగించుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ బయల్దేరి వెళ్ళారు.. చిరంజీవి దంపతులు సైతం సింగపూర్ బయల్దేరి వెళ్ళారు.. మార్క్ శంకర్‌కు గాయాలైన విషయం తెలియడంతో తెలుగు రాష్ట్రాల సీఎం చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు స్పందించారు. పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

## అత్యధిక సభ్యత్వాలు చేయించిన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హాసీం బేగ్‌కు సన్మానం

**విజయవాడ,ఏప్రిల్ 8,ప్రభాతవార్త** నియోజక వర్గంలో అత్యధికంగా 3400 సభ్యత్వాలు చేయించిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హాసీం బేగ్‌ని కృష్ణాజిల్లా ఇంఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్,మంత్రి కొల్లు రవీంద్ర,ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులు దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ హాసీం బేగ్ పార్టీ కేటాయించిన ప్రతి కార్యక్రమాన్ని డోర్ టు డోర్ సర్వే,ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి,బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ,ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు క్రమశిక్షణతో నూటికి నూరు శాతం చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

9-4PDg7exHMNWJQE.qxd:9-4PDg7exHMNWJQE.qxd 01/01/01 9:41 AM Page 1



# రాజ్యాంగ రక్షణ ప్రాధాన్యత అంశంగా సిడబ్ల్యుసి

## తెలంగాణ కుల గణన, బిసి 42 రిజర్వేషన్‌పైనా చర్చ

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాజ్యాంగ పరిరక్షణ ప్రాధాన్యత అంశం అహ్మదాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశాలు నిర్వహింస్తున్నామని ఇది దేశంలోని పౌర హక్కులు, లౌకికత్వం సమాఖ్య స్ఫూర్తి భంగం కలుగకుండా అన సరించాల్సిన రాజకీయ విధానం నిర్ణయిస్తుందని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో సమావేశానికి వెళ్లే ముందు విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన కులగణన, శాసనసభలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేయడం వంటి అంశాలను మిగితా రాష్ట్రాలలో అధికారం వచ్చిన వెంటనే చేసేందుకు అనుగుణంగా ఒక రాజకీయ విధానం తీసుకొనేందుకు వీలుగా చర్చ జపేందుకు ఎఐసిసి సమయం కూడా కేటాయిం చిందని తెలిపారు.

సామాజిక న్యాయం, దేశంలో ప్రజల మధ్య ఐక్యత పునాదిగా అభివృద్ధి దిశగా నడవడానికి అనువైన కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. దేశ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కూడా చర్చజరుగుతుందని వివరించారు. ఎఐసిసి మీటింగ్‌లో దేశంలోని పార్టీ పెద్దలు పార్టీ అను సరించాల్సిన మారుతున్న దేశ, ప్రపంచ రాజకీయాలకు అనుగుణంగా విదివిధానాలు సందేశం రూపంలో ఇస్తారని ఇది ఒక విధంగా ప్రజలకు ఇచ్చే సందేశమేని ఆయన అన్నారు. మతోన్మాదులు దేశం విచ్ఛిన్నం కోసం చూస్తున్న తరుణంలో జరుగుతున్న ఈ సమావేశం ఒక ముఖ్య మైన భరోసా దేశంలోని బలహీనవర్గాలక అందిస్తుందని అన్నారు.

అహ్మదాబాద్‌లో పరిస్థితులు మారయి ఇప్పుడు కాంగ్రెస్ గాలి వీస్తున్నదని మహేష్ ఆశాభావం వ్యక్తంచేవారు. 11ఏళ్ళుమోడి ప్రధానమంత్రిగా ఉండి అట్టడుగు వర్గాలకు ఏమీచేయేదని అందరికి సమాన అవకాశాలు కల్పించే పార్టీ అని ఆయన తెలిపారు. సర్దార్ వల్లభబాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా అహ్మదాబాద్‌లో మంగళ,బుధవారం సమావేశాలకు ఏఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షత వహిస్తారని సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక కాంగ్రెస్ ముఖ్య మంత్రులు, మంత్రి మండలి సభ్యులు ఇతర ప్రముఖులు ఎంపిలు, పిసిసి అధ్యక్షులు హాజరవుతారని ఆయన చెప్పారు. 64 ఏళ్ళ సుదీర్ఘ విరామం తరువాత మోడీ సొంతగడ్డపై కీలక సమావేశం నిర్వహిస్తున్నామని తెలంగాణ నుంచి 40 మందినేతలు పాల్గొంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వంశీచంద్‌రెడ్డి ఎపి చీఫ్ షర్మిల పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

ఈ యేడాది చివరలో జరగబోయే బిహార్, 2026లో జరగబోయే తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసోం, కేరళ అసెంబ్లీ ఎన్నికలలో అనుసరించే వ్యూహాలు చర్చిస్తాం. లోక్‌సభ ఎన్నికలలో ఇండియాకూటమి అనుసరించిన విధానాలు ఛత్తీస్‌గఢ్, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై సమీక్షలు ఉంటాయని అన్నారు.

# భూభారతి చట్టం.. రెవెన్యూకు కొత్త ఊపిరి

### రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభలో ఉద్యోగ జెఎసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూతనంగా అమలులోకి వస్తున్న భూ భారతి చట్టం రెవెన్యూ వ్యవస్థకు కొత్త ఊపిరి పోసిందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరగడంతో పాటు రెవెన్యూ సేవలు, పౌర సేవలు చేరువ అవుతాయన్నారు.గ్రామీణ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడం వలన రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు. మంగళవారం రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవో కె.రామకృష్ణ అధ్యక్షతన హైదరాబాద్ లోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లుగా వస్తున్న పూర్వపు వీఆర్వోలు, వీఆర్ఏలు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే జీపీవోలకు కూడా పదోన్నతులు వస్తాయన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కూడా ఇతర ప్రభుత్వ ఉద్యుగులందరికీ వచ్చిట్లుగానే కామన్ సర్వీస్ తో పాటు పదోన్నతులు వస్తాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలో నియామకం చేస్తుందన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులో భరోస లభిస్తుందన్నారు.

ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించామని, అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు.భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని చైర్మన్ వి. లచ్చిరెడ్డి అన్నారు.ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఇటీవల జేఏసీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసినట్లు చెప్పారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.

# సార్వత్రిక సమ్మెకు సమాయత్తం

### అన్ని ట్రేడ్ యూనియన్లతో రాష్ట్ర సదస్సు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 29 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కులను, ప్రాథమిక హక్కులను లేకుండా చేస్తున్నందుకు దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కేంద్ర కార్మిక, రాష్ట్ర కార్మిక సంఘాల, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్ల సదస్సు కార్మికవర్గానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆల్‌ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర సదస్సుకు ఐఎన్‌టియుసి వర్కింగ్ ప్రెసి డెంట్ విజయ్‌కుమార్ యాదవ్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూసుఫ్ తదితర నాయకులు అధ్యక్షత వహించగా సదస్సులో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ రాష్ట్ర సదస్సు ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను పెంచి పోషిస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు వచ్చే నెల 20న సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని ఆయన తెలిపారు. ఈ సమ్మెకు సంయుక్త కిసాన్‌మోర్చా సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ కార్మికవర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని ఆయన కోరారు.

ఈ తీర్మానంపై కేంద్ర కార్మిక సంఘాల నాయకులు ఐఎన్‌టియుసి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, హెచ్‌ఎంఎస్ నాయకులు అంజద్, సిఐటియు నాయకులు సాయిబాబ, టియుసిఐ నాయకులు కె.సూర్యం, టిఎన్‌టియుసి నాయకులు ఎం.కె.బోస్, బిఆర్‌టియు నాయకులు జి.రాంబాబు యాదవ్, ఎఐయుటియుసి నాయకులు కృష్ణ, తదితరులు మాట్లాడారు. మే 20న దేశవ్యాపిత సమ్మెలో రాష్ట్రంలోని అన్ని రంగాల సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# లిక్కర్ మరకల చెరిపివేతకు ఎమ్మెల్సీ కవిత పాట్లు

### అధికారం పోగానే ధర్నాలు

### విప్ ఆది శ్రీనివాస్




**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** లిక్కర్ మరకలను తుడిచి వేసుకోవడానికి కల్వకుంట్ల కవిత నానా పాట్లు పడుతున్నారని విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ జైలు నుంచి బయటకు వచ్చాక బిఆర్ఎస్‌లో తన స్థానం కోసం కల్వకుంట్ల కవిత అనేక విన్యాసాలు చేస్తున్నారని అన్నారు.రిజర్వేషన్లు, జ్యోతిరావుపూలే విగ్రహం పేరిట కవిత డ్రామా చేస్తోందని విమర్శించారు. జ్యోతిరావు పూలే పేరు ఎత్తే అర్హత అసలు కవితకు ఉందా?! అని నిలదీశారు. బాలికల కోసం దేశంలో మొదటి పాఠశాల ఏర్పాటు చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. మహిళా విద్యకు మార్గదర్శకుడు స్వయంగా తన భార్య సావిత్రి బాయి కి రాయడం, చదవడం నేర్పి మార్గదర్శిగా నిలిచారని అన్నారు. జ్యోతిరావు పూలే సావిత్రి బాయి దంపతులు ఆదర్శప్రాయులు ఇలాంటి వారి గురించి కవిత మాట్లాడటం అంటే అంతకు మించిన దౌర్భాగ్యం ఇంకోటి లేదు. కేసీఆర్ ఆయన బిడ్డ కవితకు ఏం నేర్పాడో అందరికీ తెలుసు దేశంలో లిక్కర్ స్కాం అరెస్ట్ అయిన మొదటి మహిళా నాయకురాలు కవిత అని విమర్శించారు. దాదాపు ఆరు నెలలు లిక్కర్ కేసులో తీహార్ జైలు ఉండి వచ్చిన నాయకురాలు సావిత్రి బాయి పులే గురించి మాట్లాడితే తెలంగాణ ప్రజలు వినాలా అని ఆయన ప్రశ్నించారు. పులే విగ్రహం పెట్టాలని కవిత చెపితే ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్ తెలుసు కోవాలా పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జ్యోతి రావు పూలే ఎందుకు కవితకు గుర్తుకు రాలేదు పులే విగ్రహం పెట్టాలని ఆయన వాళ్లకు అయ్యకు ఎందుకు చెప్పలేదు అని ఆయన కవితను ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రెండు గంటల్లోనే ప్రగతి భవన్ కంచెలను బద్దలు కొట్టించారు ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పులే పేరు పెట్టింది మా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మా ప్రజా ప్రభుత్వం అని అన్నారు. నీకు బిసిల పైన అంత ప్రేమ ఉంటే తెలంగాణ జాగృతి అధ్యక్ష పదవి నుంచి తప్పుకుని బిసి నేతకు ఇవ్వు అని సూచిం చారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం కోసం కులగణన చేసిన ప్రభుత్వం మాది అని ఆయన తెలిపారు. అసెం బ్లీలో బిల్లు పెట్టి అమో దించిన చరిత్ర మాది.కేంద్రం ఒప్పుకున్నా ఒప్పు కోకపోయినా బిసి లకు రాజకీయం గా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నామని ప్రకటించారు.

# ఎస్ఎస్‌సి మూల్యాంకన కేంద్రం ఆకస్మిక తనిఖీ

### వసతులను పరిశీలించిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ఈ నెల 4 వరకు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షల అనంతరం నిర్వహించే జవాబుపత్రాల మూల్యాం కనం రాష్ట్రంలో 19 కేంద్రాల్లో కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా సంగా రెడ్డిలో కొనసాగుతున్న మూల్యాంకన కేంద్రాన్ని పాఠశాల విద్య డైరెక్టర్ ఈవి నరసింహారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి పరీక్షలకి సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 7 నుంచి 15 వరకు 19 కేంద్రాల్లో నిర్వహించబడుతోంది. మంగళవారం ఉదయం పాఠశాల విద్యా సంచాలకులు ఇవి నరసింహ రెడ్డి సంగారెడ్డి జిల్లా నందలి 10వ తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించారు. మూల్యాంకన కేంద్రంనందు ఉపాధ్యాయుల హాజరుతోపాటు వసతుల ఏర్పాట్లు పరిశీలించారని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు తెలిపారు. మూల్యాంకన కేంద్రంలోని వసతులపట్ల పాఠశాల విద్య డైరెక్టర్ సంతృప్తి వ్యక్త పరచినట్టు తెలిపారు. ఉపాధ్యాయులు మూల్యాంకనము చేయు విధానమును పరిశీలించి జిల్లా విద్యాశాఖాధికారి(డిఈవో) వెంకటేశ్వర్లుతోపాటు అధికారులతో క్యాంపు నిర్వహణను సమీక్షించారు.

# చిత్తశుద్ధితో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కృషి చేయాలి

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పకడ్బందీగా నమోదు చేయాలి

### అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అధికారులు చిత్తశుద్ధితో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కృషి చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మంగళవారం అన్నారు. ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమాం దీపక్, పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, తదితరులతో కలిసి జిల్లా అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ సమీక్షి ంచారు. గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమావేశంలో జారీ చేసిన సూచనలు, పనుల పురోగతి వివరాలను, తమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ సంక్షేమ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పకడ్బందీగా నమోదు చేయాలని, నిందితులకు చట్టం ప్రకారం శిక్ష పడేందుకు వీలుగా అవసరమైన సాక్ష్యాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు. నిమ్న వర్గాల యువత పరిశ్రమల స్థాపించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు సబ్సిడీపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. రామగుండం, బెల్లంపల్లిలో ఉన్న ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎస్సి ఔత్సాహిక వేత్తలకు భూ కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఔత్సాహికవేత్తలకు గ్యారెంటీ లేకుండా రుణాలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను బ్యాంకులు తూచా తప్పకుండా పాటించేలా చూడాలని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం, కులాంతర వివాహాల సబ్సిడీ సకాలంలో అందేవిధంగా చూడాలని అన్నారు. బ్యాంకుల ద్వారా ఎస్సి లబ్దిదారులకు విద్యా రుణాల మంజూరు ఎలా జరుగుతుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా రుణాల పంపిణీపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. భూ వివాదాల సమయంలో సర్వే నిర్వహించాలని అన్నారు. దళితుల భూమిని ఆక్రమించాలని చూసే వారిపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు అరెస్ట్ చేయడం లేదనే మాట బయట బలంగా వినపడుతుందని, తప్పుడు కేసు కాని పక్షంలో తప్పనిసరిగా విచారించి నిందితులను అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని శాఖల వారిగా బ్యాక్ లాగ్ పోస్టులు, కారుణ్య నియామకాలు, పదోన్నతుల పెండిరగ్ వివరాలను అందించాలని అన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎన్టీపీసీ, సింగరేణి, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కింద జరిగే భూసేకరణలో దళితులకు కూడా న్యాయమైన పరిహారం తప్పనిసరిగా అందజేయాలని, పరిహారం అందించిన తర్వాత మాత్రమే భూ బదలాయింపులు జరగాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ క్రింద నమోదైన కేసుల్లో బాధితులకు చట్ట ప్రకారం పరిహారం అందించామని అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, పెద్దపల్లి, గోదావరిఖని ఎసిపిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




దీక్షనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ కవిత

# అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్సీ కవిత

### తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో విగ్రహ సాధన దీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** అసెంబ్లీలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన పూలే విగ్రహసాధన దీక్షకు ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ దీక్షనుద్దేశించి కవిత మాట్లాడుతూ ఈ నెల 11న జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆరోజు పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ వంటి మహనీయులు సైతం గురువుగా చెప్పుకునే జ్యోతిబాపూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటుచేస్తే ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. 1848లోనే మహిళల కోసం పాఠశాల ఏర్పాటుచేసిన గొప్పవ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అని, ఆయన కృషితోనే నేడు అనేక మంది మహిళలు ఉన్నతవిద్యను అభ్యసించి, అనేక రంగాలలో రాణిస్తున్నారని గుర్తు చేశారు. కుల వివక్ష కోసం పోరాడి, బడుగుబలహీన వర్గాలను జాగృతంచేసి, వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుని విగ్రహం చూస్తేనే మనకు ఒక ధైర్యం ఇస్తుందని అన్నారు. అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఎలా ఉందో అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం పక్కన జ్యోతిబా పూలే విగ్రహం కూడా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11న పూలే జన్మదినం రోజు విగ్రహంపై ప్రకటన ఇచ్చి, బీసీలకు స్ఫూర్తినివ్వాలని డిమాండ్ చేశారు. బిల్లు పాస్ కాగానే అఖిల పక్షాన్ని తీసుకుని ఢిల్లీకి పోతామన్న కంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు బీజేపీతో ఎటువంటి లాలూచీ లేకపోతే బీసీ బిల్లుపై కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

### మండిపడుతున్న సిపిఎం, సిపిఐ

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ధరల పెంపును తగ్గించడం కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలపై భారం వేసే వంటగ్యాస్ ధరల పెంపుపై రాష్ట్రవ్యాపిత నిరసనలకు చేపట్టనున్నట్టు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలెండర్ ధరలకు తగ్గించి ఆ ఫలితాలు అందించాల్సిందిపోయి... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలెండర్‌పై రు.50లు పెంచడం దారుణమన్నారు. నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం, అన్నిరకాల సరుకులు, వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని జాన్‌వెస్లీ మండిపడ్డారు. పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, నేడు, రేపు(ఏప్రిల్ 9, 10 తేదీల్లో) రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టా లని నిర్ణయించినట్టు జాన్‌వెస్లీ తెలిపారు.

**పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి: కూనంనేని**

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై రూ. 50 అదనంగా పెంచడం వలన మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు ఉన్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో ఖాళీ సిలిండర్లతో నేడు(బుధవారం) నిరసన ధర్నాలు చేపట్టాలని సిపిఐ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినట్టు తెలిపారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఘోరం..

### బాలికపై ఇద్దరు యువకుల అత్యాచారం

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో 12 ఏళ్ల బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారం జరిపిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ఓ మహిళతో పాటు ఆమె బంధువు ఒకరి పాత్ర కూడా వుండడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. ఆదిలాబాద్ పట్టణంలోని మావల పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ కాల నీకి చెందిన 12 ఏళ్ల బాలికను 35 ఏళ్ల మహిళ పథకం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకు వెళ్లింది. ఆమె వెంట మరో వ్యక్తి కూడా వున్నారు. మహిళకు బంధువులైన ఇద్దరు యువకులు అంతకు ముందే అక్కడ వుండగా వారిద్దరు ఆ బాలికపై అత్యాచారం చేశారు. దీనిని బాలిక పతిఘటించగా సదరు అత్యాచారానికి పాల్పడ్డ యువకుల బంధువైన మహిళతో పాటు మరో వ్యక్తి బాలికను చంపుతానని భయ పెట్టారు. కాగా రాత్రి వేళ ఆ బాలికను సదరు మహిళ ఇంటి వద్ద దించి ఇంట్లో వారికి ఏమీ చెప్పవద్దని హెచ్చరించింది. అయితే ఆలస్యంగా ఇంటికి వచ్చిన బాలికను తల్లి, ఇతర కుటుంబ సభ్యులు నిలదీయడంతో జరిగిన విషయం చెప్పింది. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే రంగంలో దిగిన పోలీసులు బాలికను రిమ్స్‌లో వైద్య పరీక్షలు చేయించా అత్యాచారం జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. అనంతరం బాలికపై అత్యాచారం చేసిన ఇద్దరు యువకులతోపాటు వారికి సహకరించిన మహిళపైనా, ఆమె బంధువుపై నా ఇమ్మోరబుల్ ట్రాఫిక్ యాక్ట్, అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# బార్ అండ్ రెస్టారెంట్లకు కూడా టెండర్లు పిలవాలి

### వాళ్లకూ రెండేళ్లకోసారి లైసెన్స్‌లు ఇవ్వాలి

### తెలంగాణ వైన్ డీలర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** తెలంగాణలోని బార్ అండ్ రెస్టారెంట్స్‌కు కూడా ప్రతి రెండేండ్లకు ఒకసారి టెండర్ పద్ధతిలోనే లైసెన్స్ ఇవ్వాలని అప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి మరింత ఆదాయం వస్తుందని తెలంగాణ వైన్ డీలర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. తాము రెండేండ్లకు ఒకసారి టెండర్ పద్ధతిలో లైసెన్స్ తీసుకోవడం వల్ల ప్రభుత్వానికి 87 శాతం ఆదాయం వస్తుంటే...బార్ అండ్ రెస్టారెంట్ల ద్వారా కేవలం 13 నుంచి 15 శాతం ఆదాయం మాత్రమే వస్తుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ వైన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మద్యం షాపుల యజమానులపై, పర్మిట్ రూం, సమయం కుదింపుపై బార్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. జిల్లాల్లో 10 గంటలకు మద్యం షాపులు మూసివేసినట్లే.. నగరాల్లో కూడా 10గంటలకే మద్యం దుకాణాలను మూసివేయాలనడం అవివేకమన్నారు. రాష్ట్రంలో బార్లు అర్ధరాత్రి 12 గంటల వరకు నడుస్తున్నా తామేమి అభ్యంతరం చెప్పడం లేదని ఎందుకు తమ దుకాణాల సమయాన్ని తగ్గించాలని రోడ్డెక్కుతున్నారో అర్థం కావడం లేదన్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల సమయాన్ని 11 గంటలకు పైగా పెంచడం వల్ల ఆ ప్రభావం తమపై పడుతుందని, దాని వల్ల 20శాతం నష్టాలు చవిచూస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ వైన్ డీలర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామచంద్రారెడ్డి, ట్రెజరర్ సుభాష్, వైస్ ప్రెసిడెంట్ ప్రభు, ఇతర కార్యవర్గం పాల్గొన్నారు.

# వచ్చే యేడాది నుంచి ఎస్సీ గురుకులాల్లోనకోడింగ్ కోర్సులు

### ఆర్‌పిఎఫ్-యుకె ఫౌండేషన్‌తో ఎంఒయు

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరం నుంచి పూర్తి స్థాయిలో కోడింగ్ కోర్సులను ప్రారంభించ నున్నారు. ఇందుకు సంబంధించి ఆర్‌పిఎఫ్-యుకె ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకున్నట్టు ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ అలగు వర్షిణి తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఐదేళ్లపాటు ఎంవోయూ చేసుకొని.. 6వ తరగతి నుండి ఇంటర్ వరకు కోడింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు నైపుణ్యం అనేది కీలకంగా మారింది. విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు, వీలైనంత త్వరగా జీవితంలో ఒక మంచి హోదా, ఉజ్వల భవిష్యత్తుతో పాటు మంచి వేతనం వున్న ఉద్యోగాలవైపు దృష్టి సారిస్తోంది. విద్యార్థుల అభిరుచులు, వారి ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎస్సీ గురుకుల విద్యాసంస్థలో విద్యార్థులకు కోడింగ్‌పై శిక్షణ ఇవ్వాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్టు సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి 238 గురుకుల పాఠశాలల్లో ఈ కోడింగ్ కోర్సుకి శిక్షణ ఇవ్వనున్నట్టు కార్యదర్శి వెల్లడించారు. గత ఏడాది కేవలం ఒక్క మొయినాబాద్ పాఠశాలలో మాత్రమే ఈ కోడింగ్ శిక్షణ ఉండేదని.. దానిని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వున్నా అన్ని పాఠశాలలో విస్తరింపజేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. శిక్షణకు లండన్‌కు చెందిన ఆర్‌పిఎఫ్‌తో ఐదేళ్లకు గాను గురుకుల సంస్థతో ఒప్పందం (ఎంఒయూ) కుదుర్చుకున్నట్టు చెప్పారు. అందులో భాగంగా ఫౌండేషన్ వారు విద్యార్థులకు కావాల్సిన నైపుణ్య శిక్షణ, కరిక్యులమ్(పాఠ్య ప్రణాళిక), అక్షన్ ప్లాన్(కార్యాచరణ ప్రణాళిక), మోనిటరింగ్ (పర్యవేక్షణ), పెడగోజీ(బోధన) వంటి అంశాలలో ఫౌండేషన్ వారి సారథ్యంలో ఈ పర్యవేక్షణ కొనసాగనుంది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థలో విద్యనభ్యసిస్తున్న 6 నుంచి 9వ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్ వరకు చదివే విద్యార్థులందరికీ సాంకేతికత అంశాల్లో రాటుదేలేలా ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు.

కృత్రిమ మేధ(ఏఐ), కోడింగ్, మెషీన్ లెర్నింగ్(ఎంఎల్), రోబోటిక్స్, ఆన్‌లైన్ టూల్స్‌కు సంబంధించిన పాఠ్యాంశాల్ని వారికి బోధించేందుకు రంగం సిద్ధం చేసినట్టు అలగు వర్షిణి తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రతి పాఠశాలలో ఐదుమంది విద్యార్థులను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా అమలు చేసి.. దానిలో ఫలితాలు మెరుగ్గా రావడంతో ఫౌండేషన్ ప్రతినిధులను ఒప్పించడం ద్వారా రానున్న విద్యా సంవత్సరం(2025-26) నుంచి ఈ పాఠ్యాంశాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అన్ని పాఠశాలల్లో కంప్యూటింగ్ పాఠ్యాంశాలను రెగ్యులర్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టనున్నారు. విద్యార్థులకు రెండు గంటలపాటు తరగతులు మరో రెండు గంటల ప్రాజెక్ట్ వర్క్‌తో విద్యార్థులకు నేర్పిస్తారు. పాఠశాలలోని దాదాపు 1,52,000 మంది విద్యార్థులందరికీ కంప్యూటింగ్ పాఠ్యాంశాలను ఒక సబ్జెక్టుగా నేర్పడంతో పాటు మూల్యాంకనం చేస్తారని.. కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేస్తారని తెలిపారు. విద్యార్థులకు సాంకేతిక కోర్సులను అందుబాటులోకి తెచ్చేందుకు పలు అంకురా సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు.

# లక్నో సూపర్ జెయింట్స్ హ్యాట్రిక్ విక్టరీ



## 4 రన్స్ తేడాతో పోరాడి ఓడిన కోల్‌కత్తా నైట్ రైడర్స్

**న్యూఢిల్లీ:న** ఐపిఎల్ 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. కోల్‌కతా తన సొంత మైదానంలో వరుసగా రెండో విజయం ఇది. తొలి మ్యాచ్‌లో ఆ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 4 పరుగుల తేడాతో లక్నో గెలుపొందింది. మంగళవారం ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కోల్‌కతా 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులు మాత్రమే చేయగలిగింది. రింకు సింగ్ 15 బంతుల్లో 38 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ అజింక్య రహానే 61, వెంకటేష్ అయ్యర్ 45 పరుగులు చేశారు. వారిద్దరూ 40 బంతుల్లో 71 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం తెగిపోవడంతో, కోల్‌కతా జట్టు విడిపోయింది. ఆకాశ్ దీప్, శార్దూల్ ఠాకూర్‌లకు చెరో రెండు వికెట్లు దక్కాయి. అంతకు ముందు బ్యాటింగ్ ప్రారంభించిన లక్నో ప్లేయర్ నికోలస్ పూరన్ (86 నాటౌట్) పట్టపగలే కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. క్రీజులోకి రావడమే ఆలస్యం బౌండరీలతో విరుచుకుపడిన ఈ చిచ్చరపిడుగు అర్ధ శతకంతో గర్జించాడు. ఓపెనర్ షాన్ మార్ష్ (81) సైతం తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాడు. పూరన్ మెరుపులతో ఆఖరి ఐదు ఓవర్లలో 86 పరుగులు రాబట్టింది. వీళ్లిద్దరి విధ్వంసక బ్యాటింగ్ ఫలితంగా కోల్‌కతా కంచుకోటలో లక్నో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. టాస్ ఓడిన లక్నోకు ఓపెనర్లు షాన్ మార్ష్ (81 48 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు), ఎడెన్ మర్క్‌రమ్ (47)లు శుభారంభం ఇచ్చారు. కోల్‌కతా బౌలింగ్ దళాన్ని చీల్చిచెండాడిన వీళ్లు పవర్ ప్లేలోనే 59 రన్స్ పిండుకున్నారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విడదీసేందుకు అజింక్య రహానే ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయింది.

అయితే 11వ ఓవర్లో హర్షిత్ రానా సూపర్ డెలివరీతో మర్క్‌రమ్‌ను బోల్డ్‌చేసి కోల్‌కతాకు బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత సెంచరీ దిశగా దూసుకెళ్తున్న మార్ష్‌ను రస్సెల్ బోల్తాకొట్టించాడు. దాంతో, 170 వద్ద లక్నో రెండో వికెట్ కోల్పోయింది. షాన్ మార్ష్ ఔటయ్యాక నికోలస్ పూరన్ (86: 35 బంతుల్లో 7ఫోర్లు, 8సిక్సర్లు) విధ్వంసం తారాస్థాయికి చేరింది. ఈ పవర్ హిట్టర్ హర్షిత్, రస్సెల్‌కు చుక్కలు చూపించాడు. 21బంతుల్లోనే హాఫ్ సెంచరీబాదిన పూరన్.. ఆ తర్వాత మరింత రెచ్చిపోయాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్లో 4, 4, 6, 4,6 బాది 24 పరుగులు పిండుకున్నాడు. దాంతో, లక్నో స్కోర్ 200 దాటింది. వైభవ్ వేసిన 20వ ఓవర్ తొలి బంతినే బౌండరీకి పంపాడు పూరన్. ఆ తర్వాతి ఐదు బంతుల్లో 6 రన్స్ మాత్రమే వచ్చాయి. దాంతో, లక్నో జట్టు నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది.



## శ్రీలంక, దక్షిణాఫ్రికాతో త్రైపాక్షిక వన్డే సిరీస్..
# భారత్ మహిళల జట్టు ఖరారు
### టిజి నుండి అరుంధతి, ఎపి నుండి చరవాణిలకు చోటు

**న్యూఢిల్లీ:** శ్రీలంక, దక్షిణాఫ్రికాలతో మహిళల త్రైపాక్షిక వన్డే సిరీస్ నిమిత్తం భారత్ జట్టు ఖరారైంది. ఈ మేరకు శ్రీలంకలో పర్యటించనున్న మహిళా క్రికెట్ జట్టుకు భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ప్రకటించింది. ఈ నెల 27 నుండి శ్రీలంక-భారత్-దక్షిణాఫ్రికా మధ్య ట్రై సిరీస్ మొదలు కానుంది. శ్రీలంక, దక్షిణాఫ్రికాలతో జరగనున్న త్రైపాక్షిక వన్డే సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఉమెన్స్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసినట్లు మంగళవారం ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ భారత జట్టును ముందుకు నడిపించనుండగా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా కొనసాగనుంది. ఇక ఈ జట్టులో హైదరాబాదీ అమ్మాయి అరుంధతి, ఆంధ్ర క్రికెటర్, అన్ క్యాప్ట్ ప్లేయర్ నల్లపురెడ్డి శ్రీచరణి కూడా చోటు దక్కించుకున్నారు.

అంతేకాకుండా శ్రీచరణితో పాటు, మరో ఇద్దరు అన్ క్యాప్ట్ ప్లేయర్లు కశ్వీ గౌతమ్, శుచి ఉపాధ్యాయ్‌కు కూడా సెలక్టర్లు చోటివ్వడం విశేషం. మరోవైపు గాయాల కారణంగా రేణుకా సింగ్ ఠాకూర్, టైటస్ సాధు ఈ వన్డే సిరీస్‌కు దూరమైనట్లు బిసిసిఐ వెల్లడించింది. కాగా జనవరిలో ఐర్లాండ్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ దూరంగా ఉంది. హర్మన్ ప్రీత్‌కు విశ్రాంతినిచ్చిన సెలక్టర్లు ఆమె స్థానంలో స్మృతికి సారధ్య బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో జనవరి 10 నుండి 15 వరకూ జరిగిన ఈ సిరీస్‌లో స్మృతి సేన ఐర్లాండ్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ సిరీస్‌లో స్మృతికి దీప్తి శర్మ డిప్యూటీగా వ్యవహరించింది. కాగా ఈ నెల 27 నుండి ప్రారంభమవుతున్న ఈ ట్రై సిరీస్‌లో భాగంగా నాలుగు మ్యాచ్‌లకూ శ్రీలంకలోని కొలంబో మైదానం ఆతిథ్యం ఇవ్వనుండగా, రౌండ్ రాబిన్ పద్దతిన జరగడంతో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడుతుంది.

ఇందులో టాప్-2లో నిలిచి జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ నెల 27న ఇండియా-శ్రీలంక, 29న ఇండియా-దక్షిణాఫ్రికా, మే 4న ఇండియా శ్రీలంక, 7న ఇండియా-దక్షిణాఫ్రికాల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఈ సిరీస్‌కు భారత్ జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రీచా హోష్ (వికెట్ కీపర్, యస్తికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్ జోత్ కౌర్, కశ్వీ గౌతమ్, స్నేహ్ రాణా, అరుంధతి, తేజల్ హసాబ్నిస్, శ్రీచరణి, శుచి ఉపాధ్యాయ్ ఉన్నారు.

## టెన్నిస్ టోర్నీలో..బోపన్న జోడీ డబుల్స్ విజయం

**న్యూఢిల్లీ:** మాంటె-కార్లో మాస్టర్స్‌లో భారత్ టెన్నిస్ దిగ్గజం రోహన్ బోపన్న, అమెరికాకు చెందిన బెన్ షెల్టన్ ద్వయం డబుల్స్ విజయం సాధించాడు. పారిస్‌లోని కంట్రీ క్లబ్ వేదికగా జరుగుతున్న మాంటె-కార్లో మాస్టర్స్‌లో భాగంగా జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో బోపన్న-బెన్ షెల్టన్ జోడీ 6-3, 7-5తో అర్జెంటీనాకు చెందిన ఫ్రాన్సిస్కో-చీలికి చెందిన అలెజండ్రో జంటపై గెలిచి రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. తద్వారా బోపన్న ఎటిపి మాస్టర్స్ 1000 ఈవెంట్ చరిత్రలో సింగిల్స్ లేదా, డబుల్స్ మ్యాచ్ గెలిచిన 45 ఏళ్ల పెద్ద వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. కాగా మాంటె-కార్లో మాస్టర్స్ డబుల్స్‌లో మరో భారత్ అటగాడు యూకీ బాంబ్రీ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది.

## ఓపెన్ టేబుల్ టెన్నిస్‌లో..
# ఛాంపియన్‌గా పెగూలా
### మరో మ్యాచ్‌లో మెయిన్ డ్రాకు నగాల్ అర్హత



**న్యూఢిల్లీ:** అమెరికా టెన్నిస్ స్టార్ జెస్సికా పెగులా తన కెరీర్‌లో ఎనిమిదో సింగిల్స్ టైటిల్‌ను సాధించింది. చార్ల్స్‌టన్ ఓపెన్ డబ్ల్యూటిఎ-500 టోర్న మెంట్‌లో పెగులా ఛాంపియన్‌గా అవతరించింది. అమెరికాకే చెందిన సోఫియా కెనిన్‌తో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో పెగూలా 6-3, 7-5తో గెలుపొందింది. ఈ సీజన్‌లోకి పెగూలాకు ఇది రెండో టైటిల్ కావడం విశేషం. ఈ విజయంతో జెస్సికా తన కెరీర్ బెస్ట్ మూడో ర్యాంక్‌నుఅందుకుంది. విజేతగా నిలిచిన పెగూలాకు 1,64,000 డాలర్ల ప్రైజ్ మనీతో పాటు, 500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కాగా భారత పురుషుల టెన్నిస్ సింగిల్స్ నంబర్ వన్ సుమిత్ నగాల్ మోంజా ఓపెన్ ఏటీపీ ఛాలెంజర్-100 టోర్నమెంట్‌లో మెయిన్ డ్రా కు అర్హత సాధించాడు. ఇటలీకి చెందిన ఫెడరికో ఇనాకోన్‌తో జరిగిన క్వాలిఫయింగ్ చివరి రౌండ్ మ్యాచ్‌లో సుమిత్ నగాల్ 6-4, 6-2తో గెలుపొంది మెయిన్ డ్రాలో చోటు దక్కించుకున్నాడు. 93 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ తన ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేశాడు.

# లీగ్‌తోనే బ్రేకప్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025, 18వ సీజను ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ టోర్నీ ప్రారంభమై ఇప్పటివరకు రెండు వారాలు గడిచాయి. ఈ రెండు వారాల్లో చాలా మ్యాచ్‌లు హోరా హోరీగా పోరాడాయి. కొన్ని జట్లు బాగా ఆడగా, కొన్ని జట్లు మాత్రం తీవ్ర నిరాశపరిచాయి. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ వంటి జట్లు ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాయి. ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని ఏకైక జట్టు ఢిల్లీ క్యాపిటల్స్. ఈ కారణంగా ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, కొన్ని జట్ల మార్గం ఇప్పుడు కష్టంగా అనిపిస్తోంది. ఇందులో లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టు కూడాఉంది. ఈ ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు దూరమయ్యే ప్రమాదంలో మూడు జట్లు ఉన్నాయి. వాటీలో సన్ రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ఉన్నాయి. అయితే ఇంకా వీటికి ప్లే ఆఫ్స్‌కు వెళ్లేందుకు పూర్తిగా దారులు మాత్రం మూసుకుపోలేదు. ఏదైనా అద్భుతాలు జరిగితేనే తప్ప లేకుంటే ఈ జట్లు లీగ్ దశతోను ముగించాల్సి ఉంటుంది. ప్రధానంగా గత సీజన్‌లో ఫైనలిస్ట్ జట్టు అయిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఈ ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్ నుంచి నిష్క్రమించే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. సన్ రైజర్స్ తొలి మ్యాచ్‌లోనే 286 పరుగులు చేసి సీజన్‌ను ఘనంగా ప్రారంభించింది. అయితే, అప్పటి నుంచి జట్టు బ్యాటింగ్ నిరంతరం విఫలమవుతూనే ఉంది. హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగునఉంది. అలాగేఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకు ప్లేఆఫ్స్‌కు వెళ్లే మార్గం చాలా కష్టంగా మారింది. ముంబై ఇండియన్స్ లాగే ఇప్పటివరకు ఒకే ఒక మ్యాచ్‌లో గెలిచింది. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం కేవలం 2పాయింట్లతో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు లేదా బ్యాట్స్‌మెన్స్ అంతగా రాణించడం లేదు. ఇక టోర్నమెంట్‌లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన ఇప్పటివరకు చెప్పుకోదగిన విధంగాలేదు. 5 మ్యాచ్‌లుఆడగా, వీటిలో ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. ముంబై ఇండియన్స్ 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 8:** ట్రంప్ టారిఫ్ దెబ్బతో గత సెషన్‌లో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. సుంకాల విషయంలో ప్రపంచ దేశాలతో అమెరికా చర్చలకు సిద్ధమన్న సంకేతాలతో ఆసియాతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. ఈ సారి ఆర్‌బిఐ నుంచి మరో 25 బేసిస్ పాయింట్ల వడ్డీరేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు కూడా కలిసొచ్చాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ దశలో 1600 పాయింట్లకుపైగా రాణించగా, నిఫ్టీ కూడా 22,600 పాయింట్ల ఎగువకు చేరింది. చివరికి అమ్మకాల కారణంగా లాభాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఉదయం సెన్సెక్స్ 74,013.73 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. చివరికి సెన్సెక్స్ 1089.18 పాయింట్లు పెరిగి 74,227.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 374.25 పాయింట్లు పెరిగి 22,535.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.27గా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 100, బిఎస్ఇ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్సులు కూడా 2శాతం మేర లాభాల్లో ముగిసాయి. ఇక ఆసియా-పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడయ్యాయి. జపాన్ నిక్కీ 5.68శాతానికిపైగా లాభపడగా, హాంగ్‌కాంగ్, షాంఘై మార్కెట్లు ఒకటిన్నర శాతం లాభపడ్డాయి. సింగపూర్, తైవాన్, జకర్తా మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి.



డోజోన్స్ ఫ్యూచర్స్ రెండు శాతం మేర లాభాల్లో ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 64డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3020 డాలర్ల వద్ద కొనసాగింది. సుంకాలపై చర్చకు కొన్ని దేశాలు ముందుకొచ్చాయని ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్లో ఉత్సాహాన్ని నింపింది. ట్రంప్ కూడా కాస్త వెనక్కి తగ్గుతారనే అంచనాలున్నాయి. దీనివల్ల వాణిజ్య యుద్ధ ఆందోళనలు తగ్గుతాయనే సంకేతాలు సూచీల సెంటిమెంట్‌ను బలపర్చాయి. చైనా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే ట్రంప్ సుంకాల వల్ల కలిగే నష్టం మనదేశానికి తక్కువనే అంచనాలు ఇన్వెస్టర్ల ఆందోళనలకు కాస్త ఊరటనిచ్చాయి. అటు ముడిచమురు ధర తగ్గుముఖం పట్టడం కూడా మార్కెట్ల ర్యాలీకి ఓ కారణంగా మారింది. కనిష్టాల వద్ద కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి.

## ఇది ఆర్థిక అణు యుద్ధం: ట్రంప్‌నకు నిపుణుల హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు, ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని జెపి మోర్గాన్ సిఇఒ జెమి డిమోన్ అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదలచేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనే కంటే, వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవడమే మంచిదని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అందువల్ల ఆర్థిక మాంద్యానికి దారి తీసే అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపునకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం వంటివి సానుకూల అంశాలైతే, పన్ను, వాణిజ్య యుద్ధం, ఏ మాత్రం తగ్గుముఖం పట్టని ద్రవ్యోల్బణం, ఆర్థిక లోటు, ఆస్తుల విలువలు గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు, దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయి. ఇవి స్వల్పకాలంలో కనబడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయి అని



వెల్లడించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన సంబంధాలు కలిగిఉండడం ఆర్థిక, భౌగోళిక రాజకీయపరంగా మంచిది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలి అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు.

# వాణిజ్యం

## 'మైక్రోసాఫ్ట్‌లో డిజిటల్ ఆయుధాల తయారీ'

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** వాషింగ్టన్‌లో ఇటీవల జరిగిన మైక్రోసాఫ్ట్ 50వ వార్షికోత్సవ వేడుకలకు పాలస్తీనా అనుకూల ఉద్యోగులు అంతరాయం కలిగించారు. ఇజ్రాయెల్ సైనిక చర్యల్లో మైక్రోసాఫ్ట్ ప్రమేయం ఉందని ఆరో పిస్తూ ఇందులో కొందరు రాజీనామా చేశారు. వీరిలో మైక్రోసాఫ్ట్ ఎఐ విభాగానికి చెందిన ఇండో అమెరికన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వానియా అగర్వాల్ కూడా ఉన్నారు. గాజాలో హింసాకాండకు ఈ సంస్థ సహకరిస్తోందని ఆరోపిస్తూ మైక్రోసాఫ్ట్‌ను డిజిటల్ ఆయుధాల తయారీదారుగా అభివర్ణించారు. బహిరంగంగానే రాజీనామా సమర్పిస్తున్నట్లు ప్రకటిస్తూ నినాదాలతో సమావేశం నుంచి బయటకు వచ్చారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖతో మైక్రోసాఫ్ట్ కుదుర్చుకున్న 133 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని అగర్వాల్ ఖండించారు. కంపెనీ ఎఐ, అజూర్ క్లౌడ్ సేవలు పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ సైనిక చర్యలకు మద్దతుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ క్లౌడ్, కృత్రిమ మేధ గాజాలో ఇజ్రాయెల్ సైన్యాన్ని మరింత ప్రాణాంతకంగా, విధ్వంసకరంగా మార్చేందుకు వీలు కల్పిస్తున్నాయి అని అగర్వాల్ కంపెనీకి సమర్పించిన ఇ-మెయిల్‌లో రాశారు. మైక్రోసాఫ్ట్ టెక్నాలజీని ఇజ్రాయెల్ నిఘా వ్యవస్థలు, యుద్ధ మౌలిక సదుపాయాలతో ముడిపెట్టిన నివేదికలను ఆమె ఉదహరించారు. అమెజాన్‌లో మూడేళ్లకుపైగా పని చేసిన తర్వాత 2023 సెప్టెంబరులో మైక్రోసాఫ్ట్‌లో చేరిన అగర్వాల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్నారు. పాలస్తీనాకు అనుకూలంగా ఉన్న ఉద్యోగుల్లో అసమ్మతి పెల్లుబుకుతున్న నేపథ్యంలో ఆమె నిరసన



తెలపడం తాజాగా చర్చనీయాంశం అయింది. ఫిబ్రవరిలో సిఇఒ సత్య నాదెళ్లతో జరిగిన ఒక సమావేశంలో ఇలాంటి ఆందోళన కారణంగా అంతరాయం కలగడంతో ఐదుగురు సిబ్బందిని తొలగించారు. ఈ ఆరోపణలపై గానీ, అగర్వాల్ రాజీనామాపై గానీ మైక్రోసాఫ్ట్ ఇంకా బహిరంగంగా స్పందించలేదు.

## ప్రైమ్ మెంబర్‌షిప్ రద్దుపై అమెజాన్ పూర్తి రీఫండ్

**ముంబై, ఏప్రిల్ 8:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ప్రైమ్ మెంబర్‌షిప్ క్యాన్సిలేషన్ పాలసీలో కీలక మార్పును ప్రకటించింది. సబ్‌స్క్రైబర్లు ఎప్పుడైనా సరే మెంబర్‌షిప్ క్యాన్సిల్ చేసుకుంటే పూర్తిగా రీఫండ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ విధానాన్ని ఏప్రిల్ 9 నుంచి ప్రారంభించనుంది. సాధారణంగా అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్న కస్టమర్లకు అదే రోజు లేదా మరుసటి డెలివరీ అందించడం, ప్రత్యేక డీల్స్, ప్రైమ్ వీడియో, ప్రైమ్ మ్యూజిక్‌తో సహా అమెజాన్ ప్లాట్‌ఫామ్‌లలో డిజిటల్ కంటెంట్‌కు యాక్సెస్ లభిస్తాయి. అయితే మెంబర్‌షిప్ రద్దు ప్రక్రియను కంపెనీ మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో తాజా మార్పును తీసుకొచ్చింది. అయితే ఇందులోనూ ఓ మెలిక ఉంది. కొత్త పాలసీ ప్రకారం, సబ్‌స్క్రైబర్లు తమ ప్రైమ్ మెంబర్‌షిప్ రద్దు కోసం ఎలాంటి కొనుగోళ్లు చేయనంత వరకు కొత్త ప్రయోజనాలను ఉపయోగించనంత వరకు ఎప్పుడైనా సరే పూర్తి రీఫండ్‌ను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఏవైనా ప్రయోజనాలు పొందితే, వాపసు ఉండదు. ఇప్పటివరకు ఉన్న దాని ప్రకారం, అమెజాన్ మెంబర్‌షిప్ తీసుకున్న మూడు రోజుల్లోపై మాత్రమే దాన్ని రద్దు చేసుకునే వీలుంది. ఇతర సందర్భాల్లో ఉపయోగించిన ప్రయోజనాల ఆధారంగా ఛార్జీలను వసూలు చేసి రీఫండ్ చేయడం జరుగుతుంది.



# ముద్రా యోజనకు పదేళ్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ప్రధాన మంత్రి ముద్రా యోజన (పిఎంఎంవై) పథకం ఏప్రిల్ 8కి పదేళ్లను పూర్తి చేసుకుంది. 2025 ఏప్రిల్ 8న ఈ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి భారతదేశం అంతటా 52 కోట్లకుపైగా లబ్ధిదారులకు రూ.33 లక్షల కోట్లకు పైగా పూచీకత్తు లేని రుణాలను పంపిణీ చేసింది. పిఎంఎంవై స్కీమ్ పదేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ముద్రా యోజన పథకం ఎంతో మందికి, వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను కల్పించింది. ఈ పథకం ద్వారా మేలు పొందిన కొంతమందితో



మాట్లాడాను. వారి ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. వ్యాపారాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రారంభమైన ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం, ఎంతో మంది ఎదగడానికి ఆర్థికంగా ఉపయోపడింది. గతంలో ఈ స్కీమ్ ద్వారా రూ.10 లక్షలు లోన్ ఇచ్చేవారు. అయితే 2024-25 కేంద్ర బడ్జెట్‌లో పరిమితిని రూ.20 లక్షలకు పెంచారు. ఈ పథకం నాలుగు రకాలుగా ఉంటుంది. అవి శిశు, కిషోర్, తరుణ్, తరుణ్ ప్లస్.

## అదానీ కొలంబో టెర్మినల్ షురూ

**ముంబై, ఏప్రిల్ 8:** డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ తాజాగా శ్రీలంకలోని కొలంబో పశ్చిమ అంతర్జాతీయ టెర్మినల్ (సిడబ్ల్యూఐటి)ను ప్రారంభించినట్లు వెల్లడించింది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో అభివృద్ధి చేసిన సిడబ్ల్యూఐటిని కన్సార్షియం నిర్వహించనున్నట్లు తెలియచేసింది. కంపెనీ అధ్యక్షతన శ్రీలంక దిగ్గజం జాన్ కీల్స్ హోల్డింగ్స్ పిఎల్‌సి, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కన్సార్షియంలో భాగమైనట్లు పేర్కొంది. 35యేళ్ల కాలానికి నిర్మించు,నిర్వహించు, బదిలీ చేయి పద్ధతిలో ఒప్పందం అమలుకానున్నట్లు వివరించింది. 80 కోట్ల డాలర్ల పెట్టుబడులతో 1,400 మీటర్ల పొడవు, 20 మీటర్ల లోతుతో అభివృద్ధి చేసిన కొలంబో టెర్మినల్ వార్షికంగా 3.2 మిలియన్ టిఇయును హ్యాండిల్ చేయగలదని తెలియచేసింది. కొలంబోలో ఇది తొలి డీప్ వాటర్ టెర్మినల్‌కాగా, పూర్తి ఆటోమేటెడ్‌గా ఏర్పాటైనట్లు పేర్కొంది. తద్వారా కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాలు మెరుగుపడడం, వెస్సల్ టర్న్‌అరౌండ్ సమయం తగ్గడంవంటి సౌకర్యాలకు వీలు కలగనున్నట్లు తెలియచేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps